# చెరగని జ్ఞాపకాలు తరగని తృప్తి



వడ్డే శోభనాద్రీశ్వరరావు



కుటుంబ సభ్యులతో వడ్డే శోభనాద్రీశ్వరరావు....

# చెరగని జ్ఞాపకాలు – తరగని తృప్తి

వడ్డే శోభనాద్రీశ్వరరావు

# చెరగని జ్ఞాపకాలు - తరగని తృప్తి

## వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రజాసేవలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు

ముద్రణ : 21-10-2018

ప్రచురణకర్త :

**వి.వి.ఏ. ప్రసాద్**

2-48, శివాలయం స్ట్రీట్, ఉయ్యూరు - 521 165.

కృష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్)

సెల్ : 9959391111, 9392275777


ముద్రణ :

**సాయిలిఖిత ప్రింటర్స్**

ఖైరతాబాద్, హైదరాబాద్.

ఫోన్ : 7207045979

# అంకితం






తల్లిదండ్రులు వడ్డే అంకయ్య, అన్నపూర్ణమ్మ గార్లు



ఆచార్య ఎన్.జి. రంగా గారు



చౌదరి చరణ్‌సింగ్ గారు



ఎన్.టి. రామారావు గారు



గౌతు లచ్చన్న గారు



కొడాలి వెంకటలక్ష్మి అన్నపూర్ణ



వడ్డే బసవ రాజ్యం గారు



వడ్డే వెంకట అంకినీడు ప్రసాద్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | తొలిపలుకులు | 7 |
| 2. | ఉయ్యూరు శాసన సభ్యునిగా సల్పిన కృషి | 17 |
| 3. | ఎనిమిదవ లోక్‌సభ సభ్యునిగా కృషి | 22 |
| 4. | 1989–91 కాలంలో చేపట్టిన కార్యక్రమాలు | 32 |
| 5. | పదవ లోక్‌సభలో సభ్యునిగా సల్పిన కృషి | 35 |
| 6. | రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఢిల్లీలో సల్పిన కృషి | 47 |
| 7. | వ్యవసాయమంత్రిగా చేపట్టిన కార్యక్రమాలు | 55 |
| 8. | సామాజిక సేవా కార్యక్రమాలు | 71 |
| 9. | విదేశీ పర్యటనలు | 74 |
| 10. | సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు | 79 |
| 11. | చట్ట సభలలో చేసిన ప్రసంగాలు | 84 |
| 12. | మలిపలుకులు | 91 |
| 13. | ప్రచురించిన పుస్తకములు | 95 |



జననం : 21-10-1943

# తొలిపలుకులు




పితామహులు వడ్డే శోభనాద్రిగారు ఎలమర్రు గ్రామస్తులు. అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, కోగంటి వెంకట్రామయ్య, వెలగపూడి రామకృష్ణ, చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామకృష్ణ ప్రసాద్ గార్లతో ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ స్థాపకుల్లో ఒకరు. గుడివాడ కాలేజీ ఏర్పాటుకు క్లిష్ట పరిస్థితులలో ఆర్థిక సహకారము అందించినవారు. రైవస్ కాలువ పైన బల్లిపర్రు వద్ద ఇరిగేషన్ శాఖ వారిచే లాకు నిర్మింపజేసి పామర్రు పరిసర ప్రాంతాలలో వేలాది ఎకరాలకు సాగునీటి వసతి కల్పించిన కృషీవలుడు. వందలాది కుటుంబాలలో భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలు ఏర్పడినప్పుడు సామరస్యంగా చాకచక్యంతో వారిలో చాలామందికి సఖ్యత చేకూర్చేందుకు, కొన్ని గ్రామాలలో తగాదాలు, కొట్లాటలు జరిగినప్పుడు తగదని చెప్పి వారిమధ్య ప్రశాంతతను చేకూర్చేందుకు జీవితాంతం కృషిచేసిన మానవతావాది. 100 ఎకరాల భూస్వామి. మా తండ్రిగారు అంకయ్య, పెదనాన్న శ్రీరాములు, మేనత్త కొడాలి అనసూయమ్మ గారు. మాతామహులు వెల్లంకి కుటుంబయ్య, వీరిది కలవపాముల గ్రామంలో 35 ఎకరాల భూస్థితి. మా తల్లి అన్నపూర్ణమ్మ గారు ఒక్కతే సంతానం. మా సోదరుడు వెల్లంకి కుటుంబ భాస్కరరావు.

కలువపాముల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఉయ్యూరు జిల్లా పరిషత్ హైస్కూల్, ఆంధ్రా లయోలా కాలేజ్ విజయవాడ, ఎ.ఎన్.ఆర్. కళాశాల, గుడివాడ, ఎమ్.ఎస్.రామయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, బెంగుళూరులలో విద్యాభ్యాసం. 1967లో బి.ఇ. (మెకానికల్) ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత.

1962లో మానికొండ వాస్తవ్యులు గోగినేని రామమోహనరాయులు గారి కుమార్తె బసవరాజ్యంతో వివాహం. కుమార్తె వెంకట లక్ష్మీ అన్నపూర్ణ, అల్లుడు కొడాలి మల్లిఖార్జునరావు, మనుమరాలు కరణం గీత, మనుమడు కరణం వెంకటేష్. మునిమనుమరాళ్ళు కరణం క్రితి, ఆయితిలు. కుమారుడు వెంకట అంకినీడు ప్రసాద్, కోడలు శ్రీవిద్య, మనుమరాలు రమ్య, మనుమడు వడ్డే సాయిశోభన్.

*విద్యార్థి దశ నుండి ఆచార్య ఎన్.జి. రంగాగారి పట్ల, వారి ఆలోచనా విధానం పట్ల అభిమానం. విద్యాభ్యాసానంతరం స్వతంత్ర పార్టీ, భారతీయ లోక్‌దళ్, జనతాపార్టీ, లోక్‌దళ్‌పార్టీ, తెలుగుదేశం పార్టీలలో క్రియాశీలకంగా వ్యవహరించడం. 1967 సార్వత్రిక ఎన్నికల్లో ఉయ్యూరు నియోజకవర్గ ఇండిపెండింట్ అభ్యర్థి కడియాల వెంకటేశ్వరరావు గారికి మద్దతు. 1971 మధ్యంతర ఎన్నికలలో స్వతంత్ర పార్టీ పార్లమెంటు అభ్యర్థి హెచ్.ఆర్. శాయోజీరావు గారి తరపున ఉయ్యూరు నుండి ఇందుపల్లి వరకు ప్రచార కార్యక్రమాన్ని సమన్వయపర్చడం, 1972 ఎన్నికల్లో అనుకోనివిధంగా ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా కాకాని వెంకటరత్నం గారిపైన పోటీ చేయడం, 1974 ఉయ్యూరు శాసనసభ ఉప ఎన్నికలలో డా. కనకమేడల రంగారావు గారికి మద్దతు, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న గార్ల ఆదేశంతో 1977 పార్లమెంటు ఎన్నికలలో బందరు నియోజక వర్గం నుండి పోటీ చేసి ఓటమి చెందాను. 1978 ఎన్నికలలో ఉయ్యూరు నియోజకవర్గం నుండి జనతా అభ్యర్థిగా విజయం. 1983 ఎన్నికలలో టి.డి.పి. అభ్యర్థి పోటీలో ఉండుట వలన లోక్‌దళ్ అభ్యర్థిగా ఓటమి చెందాను.*

*ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు గౌతు లచ్చన్న గారి సారథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిక. 1984 పార్లమెంటు ఎన్నికలలో విజయవాడ లోక్‌సభ స్థానానికి ఎన్నిక. వి.ఎమ్.రంగా హత్యానంతర పరిణామాలతో 1989 ఎన్నికలలో ఓటమి. 1991 పార్లమెంటు ఎన్నికలలో తిరిగి విజయం. తెలుగుదేశం పార్టీలో చీలిక. పర్వతనేని ఉపేంద్ర వ్యూహంలో భాగంగా దేవినేని నెహ్రూ కూడా పోటీలో ఉండటంతో తెలుగుదేశం ఓట్లలో చీలిక వలన 1996లో ఓటమి. 1997 నుండి 99 వరకు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పనిచేయడం. 1999 శాసన సభ ఎన్నికలలో మైలవరం అసెంబ్లీ స్థానం నుండి ఎన్నిక. 2004 వరకు వ్యవసాయ శాఖామంత్రిగా కృషి. విద్యుత్ ఛార్జీలు, పేదల సబ్సిడీ బియ్యం ధర పెంపు, సామాజిక సమీకరణల ప్రభావంతో 2004లో ఓటమి. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మైలవరం నియోజకవర్గంలో అమలు చేయించినప్పటికి ఓటమి చెందటం చాలా ఆవేదన కలిగించిందని, మూడు దశాబ్దాలపైగా అంకిత భావంతో నీతి, నిజాయితీలతో ప్రజా సేవ చేస్తూ వచ్చినా నా పేరును ఐదవ లిస్టులో ప్రకటించడం మరింత ఎక్కువ బాధను కలిగించినదని, అయినప్పటికీ కొంతకాలం నాకు ప్రియమైన వ్యవసాయ రంగానికి మంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించినందుకు పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదములు చెప్పి క్రియాశీలక రాజకీయాలనుండి విరమించాను.*




*నాకు 4 సం., నా సోదరునికి 2 సం. వయస్సులోనే మా తండ్రిగారు కాలం చేసినా, 23 వసంతాలు నిండక ముందే వైధవ్యము సంభవించినా ధైర్యంగా మా కొరకే*

తన జీవితాన్ని అంకితం చేసిన మా మాతృమూర్తి రూపం నిరంతరం కళ్ళముందు కదలాడుతూ వుంటుంది.  మాతామహులు వెల్లంకి కుటుంబయ్య, నాగేశ్వరమ్మగార్లు నన్ను, నా సోదరుడిని పువ్వులో పెట్టి పెంచారు.  పితామహులు వడ్డే శోభనాద్రిగారు కుటుంబ విషయాలు పెద్దగా పట్టించుకునేవారు కాదు. సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం పాటుపడుతుండేవారు.


లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్, మథియస్ ఆరు అడుగుల అందమైన విగ్రహం. చక్కని, పచ్చని పరిసరాలతో, క్రమశిక్షణతో, ఆంధ్రా లయోలా కాలేజీలో ఉన్నత విద్యా వ్యాసంగం కొనసాగడానికి పునాదులు వేశారు. మద్రాసు జయంతి ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ జయంతి లక్ష్మీనారాయణగారు నేను బి.ఎస్సీ. పాస్ అయి ఇంజనీరింగ్ చదవాలనే భావన కలగటానికి కారకుడు. గుడివాడ ఎ.ఎన్.ఆర్. కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.ఎఫ్. త్యాగరాజుగారు మిల్టన్స్ 'ప్యారడైజ్ లాస్ట్'లోని పద్యాలను చాలా చక్కగా వినిపించేవారు. అందులోని "Awake, Arise or Befallen for ever" అనే మాటలు నాకు ఎప్పుడూ గుర్తువస్తుంటాయి. తెలుగు లెక్చరర్ పి.వి.సత్యనారాయణ, శ్రవణానందకరంగా, పద్యాలను పాడుతుండేవారు. ఎమ్.ఎస్.రామయ్య, ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఎన్.వి. కృష్ణయ్య గారు కె.ఎల్.రావు గారు రచించిన 'స్ట్రెంక్త్ ఆఫ్ మెటీరియల్స్ ఆర్.సి.సి.' పుస్తకంలోని విషయాలను అరటిపండు వలిచి పెట్టినట్లుగా బోధించడమే గాక మేము హార్డ్‌వర్క్ చేసేదానికి దోహదం చేశారు. ఇది నా జీవితంలో అనంతర కాలంలో కష్టపడి పనిచేసే అలవాటుకు దారితీసింది.

## మరపురాని వ్యక్తులు




మనదేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా రైతునేతగా పేరొందిన **"ఆచార్య ఎన్.జి.రంగా"** గారి పట్ల పిన్న వయస్సులోనే అభిమానం ఏర్పడింది. రైతు, కూలీ, ప్రజారాజ్య సిద్ధాంతాన్ని పూజ్య బాపూజీకి వివరించి, ఆశీస్సులు పొందిన నాయకుడు. ఏడు దశాబ్దాల క్రిందటే నెలకు వందలాది రూపాయల పారితోషికం లభించే ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్ ఉద్యోగాన్ని  దేశస్వాతంత్ర్య సమరంలో పాల్గొనేందుకు వదలిన త్యాగశీలి. సంతానం ఉంటే ఎంతో కొంత స్వార్థము ఏర్పడటానికి అవకాశము వుంటుందనే భావనతో అర్ధాంగి భారతిదేవిగారిని ఒప్పించి, సంతానము కలగకుండా ఆపరేషన్ చేయించుకున్న కర్మయోగి. కేంద్రంలో వ్యవసాయ, ఆహార శాఖ మంత్రిగా, మద్రాసు రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పదవి చేపట్టే అవకాశం వచ్చినా తృణీకరించిన నిస్వార్థ ప్రజానాయకుడు.

రంగాగారి వలెనే సహకార వ్యవసాయాన్ని, ఆహారకంట్రోళ్ళను వ్యతిరేకించి రైతులు, సాగుదారులకు భూమిపై హక్కు కల్పించడంలో అద్వితీయమైన ప్రతిభ కనపరిచిన వ్యక్తి.




**చౌదరి చరణ్‌సింగ్.** భారతదేశంలో అత్యంత పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌లో పకడ్బందీగా జమీందారీ రద్దు చట్టాన్ని, భూ సంస్కరణ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసి లక్షలాది మంది సాగుదారులు, కౌలుదారులకు భూమిపైన హక్కును కలిగించటమే కాక దీర్ఘకాలం రాష్ట్రంలో పలు కీలక శాఖల మంత్రిగా పనిచేసినా, కేంద్రంలో ఆర్థిక మంత్రిగా. ఉపప్రధానిగా, ప్రధానమంత్రిగా పనిచేసినా నీతి, నిజాయితీలతో రాజకీయాలలో తుదిశ్వాస వరకూ కొనసాగిన మహోన్నత వ్యక్తి చరణ్‌సింగ్, మహాత్మాగాంధీగారు చూపిన బాట నుండి వైదొలగి జవహర్‌లాల్ నెహ్రూ చేపట్టిన ఆర్థిక విధానాల వలననే సువిశాల భారతదేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు కొనసాగుతూ వున్నాయని సోదాహరణంగా "ఎకనామిక్ నైట్ మేర్ ఆఫ్ ఇండియా" అను ఉద్గ్రంథాన్ని రచించిన వ్యక్తి చరణ్‌సింగ్.




నా జీవితంలో మరపురాని వ్యక్తి, తుదిశ్వాస వరకు గుర్తుంచుకొనే మహామనీషి **ఎన్.టి.రామారావుగారు.** పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్కా గృహాలు, రైతులకు 50 రూపాయలకే ఒక హార్స్‌పవర్ విద్యుత్తు వంటి వినూత్న పథకాలను ప్రారంభించి అమలు చెయ్యడమే కాక తరువాత దేశమంతా అన్ని పార్టీలవారు వాటిని అనుసరించేలా చేసిన దార్శనికుడు. రాజకీయాలలో నీతి, నిజాయితీలకు పెద్దపీట వేసిన నిష్కళంక చరిత్రుడు. తాను నిరాడంబరంగా ఉండటమే కాక, ప్రభుత్వ ధనాన్ని ఖర్చుపెట్టే విషయంలోనూ ఎంతో పొదుపును పాటిస్తూ విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపిన నిస్వార్థ, ఆదర్శనాయకుడు నందమూరి తారకరామారావుగారు.

1983 ఎన్నికలకు ముందు ఎన్.టి.ఆర్. స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరితే బాగుంటుందని, మిత్రులు శ్రేయోభిలాషులు వత్తిడి చేసినా చరణ్‌సింగ్‌గారిపట్ల వున్న అభిమానం వల్లనే లోక్‌దళ్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయాను.


నాలాగానే నాతో సన్నిహిత స్నేహం కారణాన బలహీన వర్గాలకు చెందిన నాయకుడు సైకం అర్జునరావుగారు అవనిగడ్డ నుంచి లోక్‌దళ్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడం, తెలుగుదేశంపార్టీ అభ్యర్థి కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను చీల్చుకోవడం వల్ల ఓటమి పాలయ్యారు. ఇది నాకెంతో ఆవేదనను మిగిల్చింది.



చిత్తూరు గాంధీగా పేరుపొందిన పి.రాజగోపాల నాయుడు పక్కా గాంధేయవాది. నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీతో, నిబద్ధతతో జీవితమంతా ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడిన మానవతా వాది. ఆచార్య ఎన్.జి.రంగా గారిని ఆదర్శంగా తీసుకుని జీవితాంతం అనుసరించిన రాజగోపాలనాయుడు గారు నేను మరిచిపోలేని గొప్ప వ్యక్తి.



కరువు కాటాకాలతో దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న రాయలసీమను సస్యశ్యామలం చేసి ప్రజల జీవితాలలో వెలుగులు నిలిపేందుకు అన్న నందమూరి తారక రామారావు గారిని ఒప్పించి తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా సుజల స్రవంతి సాగు నీటి పథకాలను రూపొందించి, పులిచింతల ప్రాజెక్టునకు రామారావు గారి చేత శంకుస్థాపన చేయించిన అపర భగీరథుడు **కె. శ్రీరామ కృష్ణయ్య గారు.** కృష్ణా డెల్టాలో క్రింది నుండి సాగు విధానము సరికాదని, పై నుంచి దిగువ వరకు సాగు నీరు అందించేలా డెల్టా వ్యవస్థ రూపొందించబడింది అని తెలిపిన గొప్ప ఇంజనీరు కె. శ్రీరామకృష్ణయ్య గారు.




సర్దార్ గౌతు లచ్చన్న, సుంకర సత్యనారాయణ గార్లు నాపట్ల ఎంతో గౌరవాభిమానాలను చూపుతూ రాజకీయాలలో నా ఎదుగుదలకు ఎంతో దోహదం చేసారు. గౌతు లచ్చన్న గారు నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరింపచేసేందుకు కృషి సల్పుతూ అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ ఉండేవారు. రైతుల శ్రేయస్సు కోసం, అనేక ఉద్యమాలు చేసి, ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, ఆందోళనలను నిర్వహించి నాకు మార్గదర్శకంగా నిలిచారు. సుంకర సత్యనారాయణ గారు ప్రజల సమస్యపట్ల అవగాహన కలిగి రైతుల కోసం ముఖ్యంగా మెట్ట ప్రాంత ప్రజల అభివృద్ధికి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలు అమలు చేసారు.

మిత్రుడు కిలారు విద్యాసాగర్ వర్మ నా ఎన్నికల సందర్భములలో చాలా ఓర్పుతో పలువురు శ్రేయోభిలాషుల నుండి నాకు సహకారమును అందించేందుకు తోడ్పడటమే కాక ఎన్నికల మెటీరియల్ పంపిణీలో కూడా ఎంతో సహనంతో నేర్పుతో చేయూతనిస్తూ వుండేవారు.

## మరపురాని సంఘటనలు

పియుసి పాస్ అయిన తరువాత విజయవాడలో రాఘవయ్యపార్కు సమీపంలో కరిపినేని డాబా (అనంతర కాలంలో సి.పి.యం. కార్యాలయం) పైన గాలిపటం ఎగరవేస్తూ 18 అడుగుల పైనుండి గచ్చుమీద తలకిందులుగా పడినా పెద్దగా దెబ్బ తగలకుండా బ్రతకటం కేవలం భగవంతుని దయ. ఎ.ఎన్.ఆర్. కళాశాలలో 2 సార్లు జయప్రదంగా సమ్మెను నిర్వహించటము జరిగింది. నిస్వార్థ ప్రజానాయకుడు కాకాని వెంకటరత్నం గారు సంగ్రామ చౌక్‌లో జరిగిన పోలీస్ కాల్పులలో 4 గురు విద్యార్థులు అమరులు అయ్యారని విని గుండెపోటుతో మరణించిన అనంతరం కృష్ణలంక ఇసుక తిన్నెలపైన లక్షలాదిమంది ప్రజలు కన్నీటితో వీడ్కోలు ఇచ్చిన దృశ్యం మరువలేనిది.





జీవితాంతం దీనజనోద్ధరణకై కృషి సల్పిన మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి అంత్యక్రియలు 20-5-1985న విజయవాడ కృష్ణలంక పక్కన కృష్ణాతీరంలో జరుగగా లక్షలాది మంది ప్రజలు నివాళులు అర్పించారు.

జై ఆంధ్ర ఉద్యమం సాగుతున్న దశలో కాకినాడ జిల్లాపరిషత్ మీటింగ్ హాలులో కాంగ్రెస్ నాయకులు సమావేశమై ప్రత్యేక ఆంధ్ర సాధనకోసం సరైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహంతో ఉయ్యూరు నుండి మేము వెళ్ళిన బస్సు పైన కూర్చుని అవేశపూరితంగా నేను ప్రసంగించటం, నాతోపాటు బస్సుపైన మా ఉయ్యూరు మునసబు వల్లూరుపల్లి గోవర్ధనరావు తుపాకితో ఉండడము, అక్కడ గుమికూడి ఉన్న వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు జిల్లాపరిషత్ మీటింగ్ హాలు తలుపులను నెట్టివేసి లోపలకి వెళ్ళడం, లోపల ఉన్న కాంగ్రెస్ నాయకులు పరుగులు తియ్యడం నాకు ఇప్పటికీ గుర్తు వస్తూంటుంది.

నేను 8వ లోక్‌సభ ఎన్నికలలో అన్న ఎన్.టి.రామారావుగారి ఆశీస్సులతో విజయవాడ ఎమ్.పి.గా పోటి చేసినప్పుడు పోలింగ్ తేదీకి 2 రోజుల ముందు విజయవాడలో బయలుదేరి 7 అసెంబ్లీ నియోజక వర్గాలను సందర్శిస్తూ సాగిన ర్యాలీని నా జీవితంలో మర్చిపోలేను. వేలాదిమంది బైక్‌లు, కార్లు, బస్సులు, లారీలపైన స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో జరిపిన ఆ ర్యాలి లాంటిది మళ్ళీ ఏనాడూ జరగలేదు. దారి పొడుగున అనేక చోట్ల మంచినీరు, అరటిపండ్లు, టీ వగైరాలను ప్రజలు అందించిన దృశ్యాలు మరచిపోలేనివి.



అవినీతికి, అక్రమపాలనలకు వ్యతిరేకంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు సమర్పించిన పిటిషన్‌లను రాష్ట్రపతికి సమర్పించటానికి 6-3-1975న న్యూఢిల్లీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నాను. "ఇందిర తేరా షహి నహి చలేగి - జనతా ఆతిహై, సింహాసన్ ఖాళీకరో" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా చేసిన నినాదాలు చెవులలో గింగురుమన్నాయి.

జనతా ప్రభుత్వంలో ప్రధాని మురార్జీదేశాయ్ ఆర్థిక మంత్రి చౌదరి చరణ్ సింగ్ గారిని మంత్రివర్గం నుంచి తప్పించిన తదుపరి 23-12-1979న న్యూఢిల్లీ బోట్స్ క్లబ్ లాన్స్ - రాజ్‌పథ్‌లో దాదాపు 10 లక్షల మంది రైతులతో జరిగిన చారిత్రాత్మక కిసాన్ ర్యాలీలో గౌతులచ్చన్న, సుంకర సత్యనారాయణ, నేను, డా. శివాజి ఇతర నాయకులం అందరం పాల్గొన్నాము. ఆ సందర్భంగా ఢిల్లీకి స్పెషల్ రైలు నిర్వహించాము.

22-2-2004 న సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన 'విజయభేరి' మహాసభ సందర్భంగా రూపొందించబడిన పాటలు ఇప్పటికీ నా కారులో ప్రయాణించేటప్పుడు నాకు ఎంతో ఆనందాన్ని యిస్తూ

వుంటాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రాష్ట్ర విభజన తగదని ఆ పాటలో ఇచ్చిన సందేశానికి భిన్నంగా చంద్రబాబునాయుడు 2008 లో విభజనకు అనుకూలంగా రెండు పర్యాయాలు పొలిట్‌బ్యూరోలో తీర్మానాలు చేయించటమే కాక 2009 ఎన్నికలలో టి.ఆర్.ఎస్. తో జతకట్టడం దురదృష్టకరం.



3 మార్చి 2002న లోక్‌సభ స్పీకర్, మృదుభాషి, స్నేహశీలి, మానవతావాది జి.యం.సి. బాలయోగి కైకలూరు వద్ద 3-3-2002న హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఎదుర్లంక గ్రామంలో ప్రధాన మంత్రి నుండి దేశంలో వివిధ పక్షాల అగ్ర నాయకులు అనేక మంది పాల్గొన్న అంత్యక్రియలలో నేను కూడా పాల్గొన్నపుడు దు:ఖాన్ని ఆపుకోలేకపోయాను.



21-10-2003న విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో జరిగిన నా షష్టి పూర్తి మహోత్సవం నా జీవితంలో మరుపురాని మధుర సంఘటన. విజయవాడ నగర ప్రముఖులే కాక వందలాది మంది కార్యకర్తలు పాల్గొని నా పట్ల వారి ప్రేమాభిమానాలను చూపటం నాకు ఇప్పటికి కళ్ళ ముందు మెదులాడుతూ ఉంటుంది. 15 ఆగస్టు 2013న నాకు అత్యంత సన్నిహిత మిత్రుడు, సహచరుడు మాజీ పార్లమెంట్ సభ్యులు ఎస్.ఎం. లాల్‌జాన్‌బాషా నార్కెట్‌పల్లి వద్ద అకస్మాత్తుగా ఆక్సిడెంట్‌లో దుర్మరణం పాలయ్యారు. గుంటూరులో కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో కడసారి నివాళులు అర్పించాను.




21-22 నవంబర్ 2017 న న్యూఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో 170 రైతుసంఘాల ప్రతినిధులతో ఎం.ఎస్. స్వామినాథన్ కమీషన్ సిఫారసు చేసినట్లు పంటల సమగ్ర

ఉత్పత్తి వ్యయాని (సి2) 50% అదనంగా కలిపి మద్దతు ధరను నిర్ణయించడం రైతుల హక్కుగా చట్టంగా తీసుకొని రావలసినదని మరియు దేశవ్యాప్తంగా పంటలు కోల్పోయి, బ్యాంక్ రుణాలు చెల్లించలేని పరిస్థితులలో ఒక్క పర్యాయం ఋణమాఫీ చేసి కేరళలో మాదిరి ఋణ ఉపసంహరణ చట్టాన్ని అన్ని రాష్ట్రాలలోను తీసుకురావాలన్న ప్రధాన డిమాండులతో నిర్వహించబడిన "కిసాన్ సంసద్'లో పాల్గొని ప్రసంగించే అవకాశం కలిగింది.

8వ లోక్‌సభకు 30 మంది టి.డి.పి. పార్టీ తరపున ఎన్నికై ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించే భాగ్యం కలిగింది. అన్న ఎన్.టి. రామారావు గారు కేంద్రప్రభుత్వం వద్ద పరిష్కరించ బడవలసిన అంశాలతో వున్నపుస్తకాన్ని స్వయంగా సంతకం చేసి నాకు యిచ్చిన సంఘటన నా జీవితంలో మరిచిపోలేనిది. అందులో ఉన్న సమస్యల సాధన కొరకు ఎం.పి. గా వివిధ రూపాలలో, నిబంధనల క్రింద కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళడానికి శాయశక్తులా కృషి చేశాను.



29-9-2010న న్యూఢిల్లీలో అగ్రికల్చర్ టుడే ఆధ్వర్యంలో గవర్నర్ శివరాజ్ పాటిల్ గారి చేతుల మీదుగా ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త డా॥ ఎం.ఎస్. స్వామినాథన్, హిమాచల్ ప్రదేశ్ సి.ఎం. ప్రేమ్‌కుమార్‌ధుమాల్ మరియు ఎం.జె. ఖాన్ గార్ల సమక్షంలో 'అగ్రికల్చర్ లీడర్ షిప్ అవార్డు 2010'ను నాకు అందజేయడం మరువలేని సందర్భం.



రైతునేస్తం పురస్కారాలు 2015 సందర్భంగా గౌ. ఎం. వెంకయ్యనాయుడు గారి చేతుల మీదుగా 'జీవన సాఫల్య పురస్కారం' అందజేయబడింది. ఇందులో వై. లక్ష్మీప్రసాద్, ఎం. బుద్ధప్రసాద్, ఈటెల రాజేందర్ మరియు వై. వేంకటేశ్వరరావు గార్లు పాల్గొన్నారు.

## అందరికీ ధన్యవాదాలు

నేను ఎన్నికలలో పోటీ చేసినప్పుడల్లా ఎంతోమంది సామాన్య, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు ఆర్థిక, హార్దిక సహకారాన్ని అందించారు. నానుండి వారు, వారి వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగపడతాను అన్న దృక్పథంతో కాక శోభనాద్రీశ్వరరావు మన రైతు బిడ్డ, మన వ్యవసాయ సమస్యలు, మన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి

దోహదపడతాడు, ప్రభుత్వాల వద్ద మన తరపున చట్ట సభలలో గాని, వెలుపలగానీ గట్టిగా పోరాటం చేస్తాడు. మన అందరి సహకారం లేకపోతే అతను ఎన్నికల వ్యయాన్ని తట్టుకోలేడు కావున ఉడతాభక్తిగా మనం ఎంతోకొంత సహకారాన్ని అందించాలనే విశాల హృదయంతో తోడ్పాటునివ్వడం వల్ల, ఈనాటికీ తాతగారు యిచ్చిన ఆస్తిలో సగం హరించుకుపోయినా సగం మిగిలి, నేను, మా కుటుంబ సభ్యులు గౌరవ ప్రదంగా జీవించగల పరిస్థితి ఉంది. అందువల్లనే నాకు ఎన్నికల సమయంలో నేరుగా సహకారం యిచ్చిన వారికి, మరియు గ్రామాలలో, పట్టణాలలో వారి స్వంత ధనాన్ని నా గురించి ఖర్చుచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

గ్రామాలలో, పట్టణాలలో నా దృష్టిలోకి ప్రజలు తీసుకువచ్చిన ప్రజాసమస్యల పరిష్కారంలో ఎంతో చక్కని సహకారం అందించిన అధికారులు ఉన్నారు. మొట్టమొదటి పర్యాయం శాసనసభ్యునిగా ఉండగా కలెక్టర్ ఎ.వి.ఎస్. రెడ్డి, ఇరిగేషన్ ఎస్.ఇ. వై.పి.సి. చౌదరి, ఎ.పి. టెలికాం సి.జె.యమ్. త్రిపురనేని హనుమాన్ చౌదరి, విజయవాడ తహసీల్దార్ ఎస్. వెంకటేశ్వరరావు మున్నగు అధికారులతోపాటు జిల్లా పరిషత్ ఛైర్మన్ పిన్నమనేని కోటేశ్వరరావు గారు, రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా ఎంతో సహకారాన్ని అందించబట్టే ఎన్నో కార్యక్రమాలను అమలు చేయగలిగాం.

8వ లోక్‌సభ కాలంలో సి.ఎమ్. ఎన్.టి.రామారావు గారు, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుంకర సత్యనారాయణ, కలెక్టర్లు ఆర్.పి. అగర్‌వాల్, రాజర్షి భట్టాచార్య, జాయింట్ కలెక్టర్ శైలేంద్ర కుమార్ జోషి, సబ్ కలెక్టర్లు కె.ఆర్.కిషోర్, రణ్‌దీప్ సూడాన్, పి.డి., డి.ఆర్.డి.ఎ. బాలసుబ్రహ్మణ్యం, పి.ఆర్. ఇ.ఇ., జి. కృష్ణమూర్తి, ఐ.డి.సి. ఇ.ఇ., కొడాలి వెంకటరత్నం, ఆర్.&బి. ఇ.ఇ. వై.వి. సూర్యానారాయణ మున్నగు అధికారులు ఎంతో సహకారాన్ని అందించారు.

10వ లోక్‌సభ కాలంలో కలెక్టర్లు రాజీవ్ శర్మ, శ్రీమతి లక్ష్మీపార్థసారథి భాస్కర్, సబ్‌కలెక్టర్లు రజత్ భార్గవ్, ఆదిత్యనాథ్ దాస్, డి.ఎమ్. టెలికాం గోవర్ధన్, పి.ఆర్., ఇ.ఇ. గొట్టేటి కృష్ణమూర్తి ఎలక్ట్రికల్ డి.ఇ. వై. శేషగిరిరావు మున్నగు అధికారులతోపాటు జిల్లా పరిషత్ ఛైర్మన్ కడియాల రాఘవరావు గారు, విజయ డైరీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య మొదలైన వారు చక్కని సహకారాన్ని అందించడం వల్లనే చాలా అధిక సంఖ్యలో అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేయించగలిగాను.

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వున్నప్పుడు జాయింట్ కమీషనర్ ఎస్.కె. జోషి, ఎ.ఎ. రావు, కె.ఎస్.బోస్, కె.వి. సురేష్‌ల కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం వద్ద మన రాష్ట్రానికి సంబంధించి అపరిష్కృతంగా వున్న పలు సమస్యలను పరిష్కరించగలిగాము. నాడు ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడు, లోక్‌సభలో టి.డి.పి. పక్షనేత ఎర్రన్నాయుడు, స్పీకర్ జి.ఎమ్.సి. బాలయోగి గార్ల సహకారం మరువలేనిది.

రాష్ట్ర వ్యవసాయ మంత్రిగా ఉన్న కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎం.పి. గద్దె రామ్మోహన్, వ్యవసాయ కమీషనర్‌గా పనిచేసిన అజయ్ కల్లాం, సి.యం. సెక్రటరీ డా. ఎమ్. సాంబశివరావు, జిల్లా కలెక్టర్ బి.ఆర్. మీనా, పంచాయతీరాజ్ ఇ.ఇ. కొమ్మన ప్రసాదరావు, ఇరిగేషన్ ఎస్.ఇ. ఐ.ఎస్.ఎన్. రాజు, ఎ.పి. ఎస్.ఇ.బి.ఎస్.ఇ. గోపాలకృష్ణమూర్తి, ఎలక్ట్రికల్ డి.ఇ., టి. శేషగిరిరావు, తారకరామ ఎత్తిపోతల పథకం ఇ.ఇ. అద్దాల శర్మగారు మున్నగు అధికారులు చక్కని సహకారాన్ని అందించారు.

ఈ విధంగా వివిధ సమయాలలో పైన పేర్కొన్న ఉన్నతాధికారులతోపాటు అనేకమంది వివిధ స్థాయిలలోని ఉద్యోగులు నాపట్ల గౌరవభావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసే దానికి తోడ్పాటునందించారు. వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

పత్రికా రంగంలోనూ, ఇటీవలకాలంలో ప్రాముఖ్యత వహించిన ఎలక్ట్రానిక్ మీడియా రంగంలోనూ పలువురు నాకు సహకారాన్నందించారు. ప్రత్యేకంగా ఈనాడు అధిపతి చెరుకూరు రామోజీరావు గారు నాపట్ల కనబరచిన అభిమానం మరువలేనిది. 1996 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆయనకు సన్నిహితుడుగా భావించబడిన పర్వతనేని ఉ పేంద్ర విజయవాడ లోక్‌సభ స్థానం నుండి నాపైన పోటీచేస్తున్న సందర్భంలో ఈనాడు ఎడిట్ పేజీలో "సైద్ధాంతిక నిబద్ధత కల రాజకీయవేత్త" అనే శీర్షికతో చక్కని వ్యాసాన్ని ప్రచురించి, నిబద్ధత, నీతి, నిజాయితీలతో నేను సల్పుతున్న నిస్వార్థ ప్రజాసేవను రామోజీరావు గారు ఆశీర్వదించడం ఎన్నటికీ మరువలేనిది. అలాగే ప్రముఖ పాత్రికేయుడు ఐ. వెంకట్రావు, కె.రామచంద్రమూర్తి గార్లతోపాటు ఇంకా అనేకమంది కూడా అభిమానంతో సహకరిస్తూ ఉండేవారు. వారందరికి పేరు పేరున ధన్యవాదాలు.


"చెరగని జ్ఞాపకాలు – తరగని తృప్తి" అనే ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడానికి అంగీకరించిన **సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావుగారికి** హృదయపూర్వక ధన్యవాదాలు. ఎన్నో పని ఒత్తిళ్లు ఉన్నప్పటికి నా మీద, రైతాంగం మీద ఉన్న ప్రత్యేక అభిమానంతో ఈ కార్యక్రమాన్ని విచ్చేసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ గారు, ఢిల్లీ నుండి విచ్చేసిన శ్రీ రాజర్షి భట్టాచార్య గారు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎస్.కె. జోషి గారు, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ బి.ఆర్. మీనా మున్నగు విశిష్ట అతిథులు మరియు ఆత్మీయ అతిథులందరికీ నా ధన్యవాదాలు. లేఖకునిగా సహకరించిన ఎ.ఎస్.ఎస్.ఎన్.వి. ప్రసాద్ గారికి, డి.టి.పి. చేయడానికి సహకరించిన ఘంటా శివ, మద్దూరు చంద్ర, దామరాజు నాగలక్ష్మి గార్లకు నా కృతజ్ఞతలు.

పుస్తకాన్ని అందంగా ముద్రించిన రైతునేస్తం వై. వెంకటేశ్వరరావుగారికి, వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.



# ఉయ్యూరు శాసన సభ్యునిగా...

**రహదారుల అభివృద్ధి:**



యనమలకుదురు నుంచి పులిగడ్డ వరకు కృష్ణా ఎడమ కరకట్ట వెడల్పు పెంచి పటిష్ఠపర్చవలసిన ఆవశ్యకతను నాటి జిల్లా కలెక్టరు ఎ.వి.ఎస్. రెడ్డిగారితో చెప్పగా వారు అంగీకరించి, 9-4-2003 తేదీన తోట్లవల్లూరులో శంఖుస్థాపన చేశారు. అనంతర కాలంలో దశలు దశలుగా అభివృద్ధి అవుతూ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా సుమారు రూ.27 కోట్లు, వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా రెండు వరుసల రహదారిగా అభివృద్ధికి, భూసేకరణకు సుమారు రూ.150 కోట్లు వెచ్చించబడి ఈనాడు దివిసీమ నుండి విజయవాడకు అత్యంత ప్రధాన రహదారిగా రూపొందింది. ఇటీవల ఈ రహదారికి ఎ.వి.ఎస్. రెడ్డి రహదారిగా నామకరణం చేయాలని, ఎ.వి.ఎస్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని తోట్లవల్లూరులో ప్రతిష్ఠింప చేయాలనే కార్యక్రమాన్ని చేపట్టాము.

పెనమలూరు - చోడవరం రోడ్డులో పాపయ్య చెరువు నుంచి కాసరనేనిపాలెం వరకు రహదారి అభివృద్ధి చేయించడం జరిగింది. పాములలంకకు పనికి ఆహార పథకం క్రింద రోడ్డు వేయడం, మంటాడ-లంకపల్లి, ఉయ్యూరు - ఐలూరు, ములకలపల్లి లంక-కనిగిరిలంక, వీరంకిలాకు- పైడికొండలపాలెంనకు జనతా రోడ్డు, వేల్పూరు-ముళ్ళపూడి, కాటూరు-ముదునూరు, ఉయ్యూరు-ఎగినిపాడు, మున్నగు రహదారుల నిర్వహణ మరియు అభివృద్ధి కొరకు ఎప్పటికప్పుడు నిధులను మంజూరు చేయించడం, చినఓగిరాల మీదగా బందరు రోడ్డు -భద్రిరాజుపాలెం, ముదునూరు, సాయిపురం మీదుగా బందరు రోడ్డు - గుడివాడ రోడ్డులను కలుపు రహదారులను ఆర్.&.బి. శాఖ పరిధిలోకి మార్చేందుకు కృషి చేశాను. చెరకు సీజన్‌లో ట్రాఫిక్ యిబ్బందులను తొలగించడానికి ఉయ్యూరులో బైపాస్ రోడ్డు ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళాను.

**వంతెనలు:**

కృష్ణా ఈస్ట్ బ్యాంకు కెనాల్ (కరువు కాలవ) పైన మద్దూరు, కళ్ళంవారిపాలెం గ్రామాల వద్ద వంతెనలు నిర్మింప చేయడం, కనకవల్లి డ్రైన్ పైన కాలిబాట వంతెనను మంజూరు

చేయించడం, పెనమకూరు గ్రామం వద్ద కనకవల్లి డ్రైన్ పైన ఉయ్యూరు – ఐలూరు రోడ్డులో వంతెనను నిర్మింప చేయించడం, కడవకొల్లు గ్రామం వద్ద రైవస్ కాలవ పైన పురాతన వంతెన దెబ్బతినగా నూతన బ్రిడ్జిని నిర్మింప చేయడం, వీరంకిలాకు వద్ద బందరు కాలవ పైన పురాతన బ్రిడ్జి ఇరుకుగా ఉండి, చెరకు బండ్ల రాకపోకలకు యిబ్బందిగా ఉన్నందున నూతనంగా బ్రిడ్జిని నిర్మించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది.

## ఉయ్యూరులో టెలిఫోన్ ఎక్ఛేంజి ఏర్పాటు



మచిలీపట్నం, విజయవాడలకు మధ్యలో ఉండి నూతన తాలూకాగా ఏర్పడ్డ ఉయ్యూరులో టెలిఫోన్ ఎక్ఛేంజి అవసరం దృష్ట్యా, అందుకు కావలసిన స్థలం కొరకు డిపార్ట్‌మెంట్ ప్రతిపాదించిన సోమేశ్వరస్వామి దేవాలయానికి దక్షిణపు వైపున ఆనుకొని ఉన్న ఖాళీ స్థలాన్ని కాంగ్రెస్ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎ.పి. టెలికం సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి, కలెక్టర్ ఎ.వి.ఎస్. రెడ్డి, జాయింట్ కలెక్టర్ చెంగప్ప గార్ల సహకారంతో ఎక్వైర్ చేయించి టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించేందుకు కృషి సల్పాను. టెలిఫోన్ ఎక్సేంజి భవనం నిర్మించడం జరిగింది.

## ఉయ్యూరు తాలూకా ఏర్పాటు



చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉయ్యూరు కూడా గన్నవరం తాలూకాలో భాగంగా ఉండేది. పరిపాలనా సౌలభ్యరీత్యా ఉయ్యూరు, మేడూరు, కపిలేశ్వరపురం, కాటూరు ఫిర్కాలను కలిపి ఉయ్యూరు తాలూకాగా ఏర్పాటు చెయ్యమని కోరినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు. దానితో ఉయ్యూరు తాలుకా ఏర్పడింది. అంతకుముందు కపిలేశ్వరపురం, మేడూరు ఫిర్కాలకు సంబంధించి భూముల రిజిస్ట్రేషన్ ఉయ్యూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో కాకుండా పామర్రు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉండేది. దీనివల్ల ఆ రెండు ఫిర్కాల్లోని గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు గనుక ఉయ్యూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రిగా ఉన్న నేదురుమల్లి జనార్దనరెడ్డి గారిని 1982 ఆగస్టు 25న కోరి అందుకు అనుకూలంగా ఏర్పాటు చేయించాను.

## ఉయ్యూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు

అప్పట్లో ఉయ్యూరులో ఫైర్‌స్టేషన్ లేదు. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే విజయవాడ నుంచి గానీ, మచిలీపట్నం నుంచి గానీ రావాల్సిన పరిస్థితి ఉండేది. అక్కడ నుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చేటప్పటికే చాలా నష్టం జరిగిపోతూ వుండేది. దీన్ని నివారించాలనే సంకల్పంతో ఉయ్యూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకోసం 1981 నుండి ప్రయత్నం కొనసాగించితే 1982–83లో ఏర్పాటయ్యింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఎ.వి.యస్. రెడ్డి, ఎ.పి. ఫైర్



సర్వీసెస్ డైరెక్టర్ సి.కె.రెడ్డి, అనంతరం కె.వి.వి.సుబ్రహ్మణ్యం, అడిషనల్ హోమ్ సెక్రటరీ జి.యస్.రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ కృష్ణమూర్తి ఎంతో సహకారాన్ని అందించారు. కె.సి.పి. జనరల్ మేనేజరుగా ఉన్న ఇంజేటి జగన్నాథరావుగారితోనూ ఉయ్యూరు, పరిసర గ్రామాల సర్పంచ్‌లతో కలసి సమావేశాన్ని ఏర్పాటుచేశాం. వారినుంచి సహకారాన్ని సమకూర్చి ఉయ్యూరు, మంటాడ పొలిమేరలో ఒక ఎకరం స్థలాన్ని కొనుగోలు చేసి అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయించే విధంగా కృషిచేశాం. ఉయ్యూరు కె.సి.పి.సంస్థ రూ.75 వేలు విరాళంగా ఇచ్చింది. 1983 మార్చి 2న నేను శంకుస్థాపన చేయగా, 1983 మార్చి 31న ఎ.పి.ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్ బి.కృష్ణమూర్తి ప్రారంభించారు.

**దళితవాడల్లో రామాలయాలు:**

అమీనాపురం దళితవాడ, లంకపల్లి శివారు వెట్టివానిగూడెం, చాగంటిపాడు కొత్త దళితవాడ, కలవపాముల పెదమాలపల్లిలలో రామాలయాలను 'సర్వ శ్రేయోనిధి' తోడ్పాటుతో నిర్మింపచేశాను. తెల్లాకులపాలెం రామాలయం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాను.

**ఆర్.టి.సి. బస్సు సౌకర్యం:**

పెనుమత్స, ఐనపూరు, గరికపర్రు, భద్రిరాజుపాలెం, మద్దూరు గ్రామాలకు ఆర్.టి.సి. బస్సు సౌకర్యాన్ని విస్తరింప చేశాను. ఉయ్యూరులో బస్ స్టేషన్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను గుర్తింపచేసి, ట్రావెలర్స్ బంగ్లాను బస్ స్టేషన్‌కు యిప్పింప చేసేందుకు కృషిసల్పాను. అయితే ఆర్.టి.సి. వారు ఆ స్థలం చాలదన్నారు. అనంతరం కాలంలో అన్నే బాబూరావు గారు ఎమ్.ఎల్.ఎ.గా ఉన్న కాలంలో పెద్ద వంతెన సమీపంలో దేవస్థానం భూమిలో బస్ డిపో, స్టేషన్‌లు నిర్మించారు. ఆర్.టి.సి.లో ఉన్నతోద్యోగి డి.వి.ఎన్. రామారావు చాలా సహకారాన్ని అందించారు.

**గ్రామీణ విద్యుదీకరణ పథకం:**

గండిగుంట శివారు మూర్తిరాజుగూడెం, మేడూరు శివారు జువ్వలపాలెం, ములకలపల్లి, గుర్విందపల్లి, కపిలేశ్వరపురం శివారు ముత్రాసుపాలెం, ఉయ్యూరు మొదటి వార్డు కాకాని కాలని, చాగంటిపాడు శివారు పిల్లివానిలంకలకు గ్రామీణ విద్యుదీకరణ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి సల్పాను.

**బలహీన వర్గాలకు సాగు భూములు–ఇండ్ల స్థలాలు:**

చాగంటిపాడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ లేబరు కో–ఆపరేటివ్ సొసైటీ వారికి లంక భూమిని లీజుకి యిప్పించాము. రొయ్యూరు గ్రామంలో కొందరు రైతులకు పట్టాలు యిప్పించాము.

మద్దూరు గ్రామంలో రెండు దశాబ్దాలుగా వివాదంలో ఉన్న లంక భూమిని రైతులను ఒప్పించి పల్లెకారులు, గౌడ కులస్థులు సభ్యులుగా ఉన్న బి.సి. సొసైటీకి యిప్పించటమే కాక, కృష్ణానది మీదగా విద్యుత్ సదుపాయాన్ని కల్పించాము. భద్రిరాజుపాలెం దళితులకు, పాములలంక దళితులకు అపరిష్కృతంగా ఉన్న లంకభూమి వ్యవహారాన్ని సరి చేయించాము. చాగంటిపాడు లోని బి.సి.లకు, దళితులకు మరియు కళ్ళంవారిపాలెం దళితులకు మధ్య నూతనంగా చేరిన లంకను న్యాయంగా విభజించి రెవిన్యూ వారితో అంగీకరింపచేశాము. లంకపల్లి గ్రామంలో దళితులకు సుగ్గునలంక రైతులకు మధ్య వివాదమును పరిష్కరింపజేశాం. విజయవాడ తహసీల్దార్ ఎస్. వెంకటేశ్వరరావు గారి సహకారం ఎంతో ఉండేది.

ఉయ్యూరు, పాములలంక, శ్రీరంగపురం, గుర్విందపల్లి, కృష్ణాపురం, దేశన్నపాలెం, కూడేరు, వీరంకిలాకు, వల్లూరుపాలెం, రొయ్యూరు, శాయిపురం గ్రామాలలోని షెడ్యూలు కులాలవారికి, యితర వెనుకబడిన వర్గాలకు ఇళ్ళ స్థలాలను యిప్పించేందుకు కృషి సల్పాను. కృష్ణాపురం శివారు మగ్గాన మాలపల్లికి మామిళ్ళపల్లి వైపు నుంచి భూసేకరణ జరిపించి రహదారిని ఏర్పాటు చేయించాము. వీరంకిలాకు వద్ద బందరు కాలవ కుడిగట్టుపైన బొడ్డువానిగూడెం దళితులు సాగుచేసుకొనుటకు అనుమతి యిప్పించాను.

## సాగు నీరు – డ్రైనేజి వ్యవస్థల అభివృద్ధి:

ప్రభుత్వం ఏటా నిధులు కేటాయించి జమీందారీ కాలవలను కూడా మెయింటెనెన్స్ చేయాలని, ప్రభుత్వానికి చెప్పి ఒప్పించాము. ఈ విషయంలో ఆనాడు గన్నవరం ఎం.ఎల్.ఎ. మరియు డ్రైనేజీ బోర్డు అధ్యక్షునిగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య గారు ఎంతో సహకారాన్ని అందించారు. అప్పటికి కొద్ది సంవత్సరాల ముందునుంచి కొనసాగుతున్న దిగువ నుంచి సాగు విధానాన్ని మార్చేలా చేశాము. బందరు కాలవ నుంచి ఏనుగులకోడు మీదగా ఆర్.సి.సి. ట్రఫ్‌ను నిర్మింపచేసి భద్రిరాజుపాలెం భూములకు తొందరగా నీరు అందే మార్గము చేయించాను.

ఏనుగుల కోడు డ్రైన్ వలన ముంపును తగ్గించడానికి బందరు కాలవలోకి వల్లూరుపాలెం వద్ద 'ఇన్ ఫాలింగ్ షట్టర్సు' ఏర్పాటు చేయించాను. ఫత్తేలంక చానల్‌ను అభివృద్ధి చేయించాను. పెనుమత్స, ఐనపూరు, గుర్విందపల్లి, దేవరపల్లి, శాయిపురం, పెద ఓగిరాల, మామిళ్ళపల్లి గ్రామాల పరిధిలో డ్రైన్ల అభివృద్ధికి కృషి సల్పాను.


**జిల్లాలో యితర ప్రాంతాలలోని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం:** గుడివాడ పట్టణంలో రైల్వే లైన్ పైన ఓవర్ బ్రిడ్జిని, చంద్రయ్య డ్రైన్ పైన పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించవలసిన ఆవశ్యకతను తత్సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాను. పొనుగుమాడు సమీపంలో పట్టయ్య కోడు డ్రైన్ పైన బ్రిడ్జిని నిర్మించుటకు కృషి సల్పాను.

**విద్యా వ్యవస్థ:**



పమిడిముక్కల అప్పర్ ప్రైమరీ స్కూల్‌కు మొదటి అంతస్థు భవన నిర్మాణానికి, అగినపర్రు పాఠశాలను అభ్యుదయ పాఠశాలగా మార్పు చేయిండానికి కృషి చేశాను. గోపువానిపాలెం, శాయిపురం దళితవాడల్లో ఎలిమెంటరీ పాఠశాలల అభివృద్ధికి, మేడూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల అదనపు గదుల కొరకు, ముత్రాసుపాలెంలో స్కూల్ భవనం కొరకు, వీరంకి ఎలిమెంటరీ స్కూల్ అదనపు వసతి కొరకు, మూర్తిరాజుగూడెం ఎలిమెంటరీ స్కూల్ కొరకు కృషి సల్పాను. ఉయ్యూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు అదనపు గదులను కె.సి.పి. సంస్థ మరియు తుఫాను నిధుల సహకారంతో ఏర్పాటు చేయించాను.

**వైద్య సదుపాయములు:**



ఉయ్యూరులో నాటి వైద్య ఆరోగ్య శాఖా మంత్రి మదన్ మోహన్ గారిని ఒప్పించి, పంచాయితీ కార్యాలయ భవనంలో 5 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని మంజూరు చేయించాను. వీరంకిలాకు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు వసతుల కల్పనకు కృషి చేశాను.

**రైతాంగ సమస్యల పరిష్కారం:**

వరి, చెరకు, పసుపు మున్నగు పంటల ధరల గురించి శాసనసభలో మాట్లాడటమే కాక ప్రత్యేకంగా చెరకు సమస్యల పరిష్కారం కొరకు ఎం. నారాయణరెడ్డి, భావనాచారి, మల్లెల పద్మనాభరావు మున్నగు చెరకు రైతు నాయకులతో కలిసి కృషి సల్పాను. టి. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉండగా టన్నుకు రూ. 8/–ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చు చెరకు కొనుగోలు పన్నును చెరకు రైతులకు ఇవ్వలనే నిర్ణయం తీసుకోబడటంలో నా వంతు కృషి కూడా ఉంది. ఈ విషయంలో నాడు సి.ఎం. కార్యదర్శిగా యు.బి. రాఘవేంద్రరావు, ఐ.ఏ.ఎస్. గారి సహకారం మరువలేనిది.

★★★



# ఎనిమిదవ లోక్‌సభ సభ్యునిగా...

**రంగా హత్యానంతర పరిణామాలు:**



26 డిశెంబర్ 1988న శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగారావు దారుణ హత్యకు గురైన అనంతరం పోలీసు శాఖ సరైన సమయంలో తగిన చర్యలు తీసుకొనక పోవటం వల్ల అల్లరిమూకలు విజృంభించి విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లోనూ, కంచికచర్ల, అవనిగడ్డ, కోడూరు మండలంలోని జయపురం మరియు పలుచోట్ల పెద్దఎత్తున ఆస్తులను ధ్వంసం చేసిన సందర్భంలో నాటి జిల్లా కలెక్టర్ రాజర్షి భట్టాచార్య, జాయింట్ కలెక్టర్ ఎస్.కె. జోషి, డి.ఆర్.డి.ఎ. పి.డి. బాలసుబ్రమణ్యం గారి తోడ్పాటుతో తిరిగి వ్యాపారాలను ప్రారంభించుకునేందుకు, బ్యాంకుల నుండి ఋణాలను యిప్పించడం, ఇన్సూరెన్సు క్లెయిమ్‌లను సత్వరమే పరిష్కరింపచేయటం, సబ్సిడీ ధరకు కలపను అందించటం మున్నగు సహాయ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొన్నాను. అల్లర్లలో నష్టపోయిన వారికి త్వరగా ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ సెటిల్ చేసి వ్యాపార పునఃప్రారంభానికి వెంటనే రుణాలు మంజూరు చేయవలసిన ఆవశ్యకత గురించి 31-12-1988న తిరిగి 5-2-1989న నాటి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి ఎస్.బి.చవాన్ గారికి విజ్ఞప్తి చేశాను. ధ్వంసం చేయబడిన షాపులన్నీ కొద్ది నెలలకే తిరిగి ప్రారంభమవ్వడం నాకెంతో సంతోషాన్ని కలిగించింది.

**వ్యవసాయ సంబంధ సమస్యలపై కృషి**

పొగాకు, పత్తి రైతుల సమస్యలపైన పార్లమెంటులో ప్రస్తావిస్తూ మంత్రులు, అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, ఆ సమస్యల పరిష్కారానికి నావంతు కృషిసల్పాను.



గ్రామాన్ని యూనిట్‌గా పంటల భీమా పథకాన్ని సవరించాలని మరికొన్ని వ్యవసాయ పంటలను కూడా భీమా పథకంలో చేర్చాల్సిన అవసరం గురించి తెలిపాను. సింతటిక్ పైరిత్రాయిడ్స్ పురుగు మందులపై నిషేధం విధించాల్సినదిగా 18-12-1985న ప్రధానమంత్రిని కోరాను. తెల్ల దోమ, శనగపచ్చ పురుగు వలన దెబ్బతింటూ వున్న పత్తి రైతుల ఋణాలను రద్దు చేయాల్సిన ఆవశ్యకతను గురించి నేను ప్రతిపాదించిన సావధాన

తీర్మానంపైన 1988 డిసెంబరు 16న చర్చ జరిగింది. పంటల నష్టం జరిగి బ్యాంక్ రుణాలను చెల్లించలేక పోతూ ఉన్న రైతులు కుదువ బెట్టిన బంగారు ఆభరణాలను వేలం వేయరాదని నాటి ఆర్థిక మంత్రి ఎస్.బి. చవాన్ గారికి 11-2-1988న వ్రాసిన లేఖకు సమాధానంగా ఆమేరకు ఉత్తర్వులు ఇచ్చినట్లు 17-9-1988న నాకు సమాధానం ఇచ్చారు.

మన రాష్ట్రంలో ఎఫ్.సి.ఐ. ధాన్యం కొనుగోలు చేయటం లేదని, పంజాబ్‌లో కొనుగోలు చేసే ధాన్యానికి ఎక్కువ ధర యిస్తూ వుందని, 1985 ఏప్రియల్ 29న లోక్‌సభలో 377 నిబంధన కింద ప్రస్తావించగా, పంజాబ్‌లో కొన్ని స్థానిక పన్నులు ఉండటం వల్ల ఎ.పి.లో కంటే అక్కడ ఎఫ్.సి.ఐ. అధిక ధరను చెల్లిస్తూ ఉందని తెలియచేశారు. తరువాత నేను పంజాబ్ వెళ్ళి మండీలను సందర్శించి, అక్కడ ధాన్యం కొనుగోళ్ళు, రూరల్ డెవలప్‌మెంట్ సెస్సు, ఎఫ్.సి.ఐ. చెల్లించు ధర గురించి వాకబు చేసి సి.యం. ఎన్.టి.ఆర్. గారికి తెలియచేయగా మన రాష్ట్రంలో తగు చర్యలను ఆయన తీసుకొనటం వల్ల ఆర్.డి.ఎస్. లబ్ధి గణనీయంగా మన రాష్ట్రానికి చేకూరింది.

దాళ్వా ధాన్యం కొనుగోలు నిమిత్తం తగినన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయమని, 1985 ఏప్రియల్ 1న నేను కేంద్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రికి లేఖ రాయగా అందుకు అవసరమైన ఉత్తర్వులు యిచ్చామని 1985 ఏప్రియల్ 25న నాకు తెలియచేశారు.

గుడివాడలో నిరుపయోగంగా ఉన్న పత్తి నాణ్యతను పరీక్షించు పరికరాలను నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డు నందుగల పత్తి కొనుగోళ్ళు కేంద్రానికి బదిలీ చేయించాను.


### వరద సహాయక చర్యల గురించి కృషి

1986లో వరదల వలన ఉభయ గోదావరి, కృష్ణా, ఖమ్మం జిల్లాల్లో నష్టపోయిన రైతులకు బ్యాంకు రుణాలను కన్వర్షన్ చేసి, రీ షెడ్యూలు చేసి కొత్తగా అవసరమైన మేరకు ఋణ పరపతిని సమకూర్చేందుకు కృషిసల్పాను. ఈ విషయమై ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారిని 26-9-1986న కలిసి మెమోరాండం సమర్పించాను.



1986 సెప్టెంబరులో వరదలవల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించటానికి నాటి ప్రధాని రాజీవ్ గాంధీ గారు అక్టోబరు 3వ తేదీన విజయవాడ వచ్చిన సందర్భంగా నష్టపోయిన రైతులకు సహాయం చేయడంతోపాటు దెబ్బతిన్న పొగాకు బ్యారర్లు పునరుద్ధరించాలని అజిత్‌సింగ్ నగర్, ప్రకాశ్ నగర్, పాయికాపురం ప్రాంతాల్లో బుడమేరు కరకట్టను ఎత్తు పెంచి బలపర్చాలని మిత్రా కమిటీ సిఫార్సులను అమలు చేయాలని మున్నగు సూచనలతో నేను, నరసరావు పేట ఎం.పి. కాటూరి నారాయణ స్వామిగారు, నెల్లూరు ఎం.పి. పెంచలయ్యగారు వినతి పత్రం సమర్పించాము.


## ఇరిగేషన్ సంబంధిత సమస్యలపై కృషి



మెట్ట ప్రాంతాలలో సాగు నీరు – త్రాగు నీరు సమస్య తీవ్రంగా ఉండేది. కె.ఎల్. రావు గారు కృష్ణానది నుండి పలు గ్రామాల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను పెట్టించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవల క్రింద ఈ ప్రాంతాలలో వేలాది ఎకరాలు ఆయకట్టులో ఉన్నప్పటికీ చివరి భూములు అవటం వలన నీళ్ళు రాక చాలా ఇబ్బంది పడుతూ వుండేవారు. అట్టి పరిస్థితులలో జగ్గయ్యపేట మండలం వేదాద్రి, కంచికచర్ల మండలం కొత్తపేట, చందర్లపాడు మండలం కొడవటికల్లు వద్ద ఆళ్ళ వాగు మీద, ఇబ్రహీంపట్నం వద్ద, వైరా పైన నందిగామ మండలం కొణతమాత్మకూరు వద్ద, పాలేరు పైన జగ్గయ్యపేట మండలం అన్నవరం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పెట్టాలని ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను ఎ.పి.ఐ.డి.సి., ఇ.ఇ. కొడాలి వెంకట రత్నం గారికి తెలియపరుస్తూ వుంటే వారు  చాలా శ్రద్ధతో వాటిని పరిశీలించి ప్రతిపాదనలను రూపొందించారు.

అలాగే దాములూరు మేజర్, మునేరు చానల్, కాచవరం మెయిన్ చానల్, పొక్కునూరు మైనర్, మున్నలూరు సంగమేశ్వర పంపింగ్ స్కీం, ఏటూరు ఎల్.ఐ. స్కీము మెయిన్ కెనాల్ పొడిగింపు, కేతవీరునిపాడు మైనర్ పొడిగింపు, బొబ్బిళ్ళపాడు టాంక్ మెయిన్ సప్లై చానల్ మరియు ఉస్తేపల్లి పంపింగ్ స్కీంలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరింపచేయడానికి నా వంతు కృషి చేస్తూ వుండేవాడిని.

కొర్లమండ, వేమిరెడ్డిపల్లి, పుట్రేల మున్నగు గ్రామాలకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును మంజూరు చేయాలని 1 మే, 1985న కె.ఇ. కృష్ణమూర్తిగారికి, సి.ఎం. ఎన్.టి.రామారావుగారికి, 17-4-1986న ఎస్.ఇ. కె.వి.ఎల్. నారాయణ రావుగారికి లేఖలు వ్రాయడం జరిగింది.



నాగార్జున సాగర్ ఎడమ కాలవల త్రవ్వకాలలో కొన్ని కాలవలలో కొన్ని భాగాలు ఫారెస్ట్ క్లియరెన్స్ లేనందున కాలవల నిర్మాణం పూర్తిగాని విషయం నా దృష్టికి వచ్చింది. అధికారుల నుండి వివరాలు సేకరించి పార్లమెంటులో ప్రశ్నల రూపంలో ప్రస్తావించి ఉన్నతాధికారులకు రాసి నాటి సి.ఎం. ఎన్.టి. రామారావు గారి దృష్టికి తీసుకువెళ్ళి 237 హెక్టార్ల అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం చెట్లను పెంచేందుకు చర్యలను తీసుకునేలా ఒప్పించి, ఈ కాలవల నిర్మాణం పూర్తి చేయటానికి  నాటి కేంద్ర జలవనరుల శాఖామంత్రి విద్యాచరణ్ శుక్లాగారిని కలిసి వివరించి 18-8-92న మెమొరాండమ్ ఇవ్వగా రు.77 కోట్లు శాంక్షన్ చేసినట్లు 14-9-92న తెలియపరిచారు. అందువలన చెవుటూరు, కాకర్ల, రంగాపురం, వెల్వడం, చంద్రాల, వేంపాడు, జక్కంపూడి మేజర్లు మరియు జమలాపురం, మర్సుమిల్లి మైనర్లను పూర్తిచేయటానికి అవకాశం కలగటం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. వల్లంపట్ల మైనర్‌ను నిర్మాణం పూర్తిచేయాలని కోరినాను.

పోలవరం ప్రాజెక్టు క్లియరెన్స్ సందర్భంగా పరిష్కరించవలసిన అంశాలు గురించి నాటి జలవనరుల శాఖామంత్రి శంకరానంద్ గారు పంపిన లేఖను నాటి సి.యం. ఎన్.టి. రామారావు గారికి 20-10-1987న తగు చర్యల నిమిత్తం అందచేశాను.

కుందావారి కండ్రిక గ్రామాల రైతుల విజ్ఞప్తి మేరకు గొల్లపూడి వద్ద నుండి వెళ్ళే ముస్తాబాద చానల్ నుండి లిఫ్ట్ స్కీం ద్వారా నీటిని అందించేందుకు తగుచర్యలు తీసుకొనాలని ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారిని 8-6-1989న రైతులతో కలిసి మెమోరాండం ఇచ్చాము.

బుడమేరు పై ప్రాంతాలలో ఒక స్టోరేజి రిజర్వాయరు నిర్మించాలని, మున్నేరు, వైరా నదుల కట్టలను బలపరచాలని 1986 ఆగష్టులో బుడమేరు వరదల సమీక్షకు నాటి సి.యం. ఎన్.టి. రామారావు గారు విజయవాడ వచ్చినప్పుడు విజ్ఞప్తి చేశాము. తిరిగి 1989 జూన్ 8వ తేదీన బుడమేరు గురించి ఎన్.టి.రామారావుగారికి వినతిపత్రం అందచేశాము. మన రాష్ట్ర ప్రాజెక్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న పక్షపాత వైఖరి తగదని, అనుమతుల మంజూరులో చాలా జాప్యం జరుగుతూ ఉందని, 1985 డిసెంబరు 16న ప్రధాని రాజీవ్‌గాంధీకి టి.డి.పి. యం.పి.లం లేఖలు వ్రాశాము.

బుడమేరు వరదల వలన తరచుగా పంట నష్టాలకు గురికావల్సి వస్తుందని రామవరప్పాడు ప్రసాదంపాడు ఎనికేపాడు గ్రామాల రైతులు నా దృష్టికి తీసుకురాగా, వరద నష్ట తీవ్రతను తగ్గించడానికి గుణదల - రామవరప్పాడు గ్రామాల మధ్య ఏలూరు కాలువలోనికి 'ఇన్‌ఫాల్ షట్టర్స్' ఏర్పాటు చేయించడం జరిగింది.

గని ఆత్కూరు లంకలో భూములు కలిగిన 130 మంది రైతులకు కృష్ణానది మీదుగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నాను. వారు బోర్లు వేసుకుని, మోటార్లు కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేక స్కీంను రూపొందించగా ఎ.పి. స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఎం.డి.గా ఉన్న రాజర్షి భట్టాచార్యగారు మంజూరు చేశారు.

దాములూరు పంపింగ్ స్కీమునుంచి కొటికలపూడికి సాగునీటి సౌకర్యం విస్తరింపచేయటం జరిగింది.

## త్రాగునీటి సౌకర్యం కొరకు కృషి



ఫ్లోరైడ్ సమస్య ఉన్న చందాపురం, మాగల్లు గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరింపచేయడానికి, బత్తినపాడు గ్రామానికి మంచినీటి స్కీంను మంజూరు చేయడానికి, చెవిటికల్లులో బలహీన వర్గాల కాలనీకి మంచినీటి పైపులైను విస్తరింపచేయడానికి కృషి సల్పాను. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు మరియు అనిగండ్లపాడు గ్రామాలకు, జగ్గయ్యపేట మండలం బుదవాడ గ్రామానికి పి.డబ్ల్యు.ఎస్. స్కీం మంజూరు చేయాలని కోరాను. విసన్నపేట మండలం

చంద్రుపట్ల, మిట్టగూడెం, తాతకుంట్ల, వేమిరెడ్డిపల్లి గ్రామాలకు త్రాగునీటి పథకాలను మంజూరు చేయాలని కోరాను. చాట్రాయి మండలం ఆరుగొలను పేట, సోమవరం, జనార్దన వరం గ్రామాలలో మినీ పి.డబ్ల్యు.ఎస్. స్కీములు మంజూరుకై కృషిసల్పాను. గంపల గూడెం, ఊటుకూరు గ్రామాల్లో, ఇబ్రహీంపట్నం మండలం కేతన కొండలో త్రాగునీటి సదుపాయం కల్పించటంలో నా వంతు కృషి సల్పాను. ఎ.కొండూరులో మండల కార్యాలయ భవనానికి అవసరమైన స్థలాన్ని విడగొట్టవలసిందిగా నూజివీడు ఆర్.డి.ఓ.గారికి లేఖ వ్రాశాను.

## ఆటోనగర్ – ఇండస్ట్రియల్ ఎస్టేట్ సమస్యలపై కృషి

జవహర్ ఆటోనగర్‌ను రైవస్ కాలవకు కలిపే గుంటుతిప్ప డ్రైన్‌ను అభివృద్ధి చేయించేందుకు కృషిసల్పాను. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పిగ్ ఐరన్ సరఫరాకు అంతరాయం కలిగినపుడు యలమంచిలి రాధాకృష్ణ గారు మరియు విజయవాడ నగరానికి డీజిల్ ఆయిల్ తగినంతగా రాని సందర్భాలలో మలినేని నారాయణ ప్రసాద్ గార్లు తెలియపరుస్తూ ఉంటే ఆ సమస్యల పరిష్కారానికి నావంతు సహకారాన్ని అందించాను. ఆటోనగర్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్వతనేని సుభాస్‌చంద్రబోస్ మరియు జాలాది రాఘవేంద్రరావుగారు సమస్యలను నా దృష్టికి తెస్తూ వుండేవారు.

కీసర వద్ద మునేరు పైన బ్రిడ్జి దెబ్బతినటం వలన జాతీయ రహదారి పైన వాహనాలకు చాలా ఇబ్బంది కలుగుతూ ఉన్న అంశాన్ని పాలడుగు వీరభద్రరావు మున్నగు లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు నా దృష్టిలోకి తేగా సి.ఎమ్. ఎన్.టి.ఆర్. గారికి 18-8-1988న లేఖ వ్రాయటమే కాక పార్లమెంట్‌లో ప్రస్తావించటం, కేంద్ర మంత్రి జగదీష్ టైట్లర్ గారికి విజ్ఞప్తి చేయటం జరిగింది. ప్రైవేటు బస్సు ఆపరేటర్ల సమస్యలను పొట్లూరి సాయిబాబు, మేడికొండ సూర్యానారాయణ మున్నగు వారు నా దృష్టికి తెస్తుండేవారు.

## రహదారుల అభివృద్ధి

చందర్లపాడు – పాటెంపాడు, చందర్లపాడు – పొక్కునూరు, చందర్లపాడు – ఉస్తేపల్లి, చందర్లపాడు – తుర్లపాడు, పాటెంపాడు – తుర్లపాడు, చందర్లపాడు – చింతలపాడు, చందర్లపాడు – తోటరావులపాడు, పొక్కనూరు – కాసరబాద రహదారుల అభివృద్ధితో పాటు, తుర్లపాడు – పాటెంపాడు రోడ్డులో ఎన్.ఎస్.పి కాలవప్రక్కన ఏటూరు మైనర్ పైన మైనర్ బ్రిడ్జి నిర్మాణం, నందిగామ మండలం కూడలి వద్ద వైరా నదిపైన హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం, పాలేరు నదిపైన బూదవాడ వద్ద, వెలది మైనర్‌పైన కొడవటికల్లు వద్ద మైనర్ బ్రిడ్జి నిర్మించడం కొరకు కృషి సల్పాను. పి.ఆర్.ఇ.ఇ. శ్రీ జి.కృష్ణమూర్తి సహకారం మరువలేనిది.

పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామ ప్రజల సౌలభ్యం నిమిత్తం బందరు కాలవపై చింతల తోపు వద్ద కృష్ణాజిల్లా పరిషత్, విజయవాడ వి.ఎమ్.సి., వి.జి.టి. వుడా మరియు గ్రామ పంచాయతీ నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేశాను.

## రవాణా సౌకర్యాల మెరుగుదల కొరకు కృషి

నందిగామలో ఆర్‌టిసి మినీ డిపో కొరకు, కొండూరు వద్ద బస్ షెల్టర్‌తోపాటు, విజయవాడ – ఏటూరు, విజయవాడ – చందర్లపాడు రూట్లలో ఆర్‌టిసి బస్సులను తగు సంఖ్యతో నడపాలని ఆర్‌టిసి అధికారులకు తెలియపరిచి ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందేటట్లు నా వంతు కృషి చేశాను. జగ్గయ్యపేట నుండి మల్కాపురానికి, కునికినిపాడు, చెవిటికల్లు, గని ఆత్కూరు, కొత్తపేట, కౌలూరు గ్రామాలకు ఆర్‌టిసి బస్సుల ట్రిప్పులు పెంచవలసిన ఆవశ్యకతను తెలియజేశాను.

## ఎల్.ఐ.సి. బహుళ అంతస్థుల భవనం కొరకు కృషి

విజయవాడ బీసెంట్‌రోడ్‌లో ఎల్.ఐ.సి.వారికి ఉన్న స్థలంలో బహుళ అంతస్తుల బ్రాంచి ఆఫీస్ కమ్ ఇన్వెస్ట్‌మెంట్ బిల్డింగ్‌ను నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనాలని ఎల్.ఐ.సి. ఎమ్.డి. ఎల్.కె.షింకర్ గారికి 23–1–1988న మరియు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రికి 24–2–1989న లేఖలు వ్రాసాను. పార్లమెంట్‌లో నేను వేసిన ప్రశ్నకు 31–3–1989న ఇచ్చిన సమాధానంలో ఒక కోటి రూపాయల ఖర్చుతో గ్రౌండ్ ఫ్లోర్, పైన 5 అంతస్థులను నిర్మించు ప్రతిపాదనను ఆమోదించినట్లు తెలియచేసారు.

18–1–1990న ఉయ్యూరులో ఎల్.ఐ.సి. బ్రాంచి ఆఫీసును ప్రారంభించవలసిన ఆవశ్యకతను నాటి కేంద్ర ఆర్థిక శాఖామంత్రి మధు దండావతే గారిని కోరాను. 11–6–1992న ఆర్థిక శాఖ జాయింటు సెక్రటరీ సి.ఎస్. రావు గారికి కూడా వ్రాసాను. కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి దల్బీర్ సింగ్ ఉయ్యూరులో ఎల్.ఐ.సి. బ్రాంచి ఆఫీస్ ప్రారంభించబోతున్నట్లు 20–7–1992న తెలియపరిచారు.

## అర్బన్ సీలింగ్ బాధిత రైతుల కొరకు కృషి



అర్బన్ ఎగ్లామినేషన్ పరిధిలోని రైతులు తమ పిల్లల చదువులు, వివాహాది శుభకార్యములకు అవసరమైనప్పుడు తమ భూములను అమ్ముకోవడానికి యిబ్బంది పడుతున్నారని సి.యం. ఎన్.టి. రామారావు గారి దృష్టికి తీసుకువెళ్ళగా, నన్ను, నాటి ఉడా చైర్మన్ తూమాటి ప్రేమనాథ్ మరియు అధికారులను సమావేశపరచి ఐదు ఎకరముల వరకు వ్యవసాయ భూమిని వ్యవసాయ అవసరాలకు అమ్ముకునేందుకు వీలుకల్పించేందుకు అంగీకరించి 1988 అక్టోబరు 31న జి.ఒ.యం.ఎస్.నెం.733ను జారీ చేశారు.

తమిళనాడు రాష్ట్రంలో మైనర్ పిల్లలకు కూడా హక్కు ఉంటున్న విధంగా మన రాష్ట్ర అర్బన్ సీలింగ్ యాక్టులో ఫ్యామిలీ నిర్వచనంలో మార్పు చేయవలసిన అవసరం గురించి, గృహం యొక్క ప్లింత్ ఏరియాను 1500 చ.మీ. సీలింగ్ లిమిట్‌లో కలప రాదని పట్టణ భూపరిమితి చట్టం అమలును పరిశీలించటానికి ఏర్పాటు చేయబడిన జస్టిస్ చల్లా కొండయ్య కమీషన్‌కు విజ్ఞప్తి చేశాము.

## బలహీన వర్గాల పేదలకు ఇళ్ళస్థలాల సమస్యలపై కృషి

బలహీన వర్గాల పేదలకు ఇండ్లస్థలాల నిమిత్తం కంచల, అడవి రావులపాడు, తుర్లపాడు, పాటెంపాడు, ముప్పాళ్ళ, గుడిమెట్ల శివారు లక్ష్మీపురం, విభరీతపాడు, పొక్కునూరు మున్నగు గ్రామాలలో సొంత ఇళ్ళ స్థలాలు లేని ఎస్.సి., బిసి పేదలకు ఇండ్ల స్థలాలు సమకూర్చవలసిన ఆవశ్యకతను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాను. అలాగే దీర్ఘ కాలంగా చందర్లపాడు గ్రామంలో నల్ల చెరువుపైన నివసిస్తున్న పేదలకు, పాటెంపాడు గ్రామంలో ప్రభుత్వ భూముల్లో నివసిస్తూ ఉన్న పేదలకు, లింగాలపాడు శివారు లచ్చంపాలెం పోరంబోకు భూముల్లో నివసిస్తూ వున్న పేదలకు, అడవిరావులపాలెం గ్రామంలో, కాంద్రపాడు గ్రామాలలో సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాను. గని అత్కూరు, కొత్తపేట, మోగులూరు గ్రామంలో పేద ఎస్.సి., బి.సి.లకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరాము.

## ఆర్థిక - వాణిజ్య సంబంధిత సమస్యలపై కృషి

విశాఖపట్నంలో కేంద్రం ఆమోదించిన "ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్" ఏర్పాటు చేయటానికి, హైదరాబాద్‌లో కస్టమ్స్ ఆఫీసు నెలకొల్పటానికి అవసరమైన భూమిని సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేశాను.

నాటి కేంద్ర ఆర్థిక మంత్రి వి.పి.సింగ్ గారిని 30-11-1985న టి.డి.పి. ఎంపీలము కలిసి కృష్ణాజిల్లా గుడివాడలో కనకదుర్గా గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను గురించి మెమోరాండం ఇచ్చాము. 28-1-1987న కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి జనార్దన్ పూజారి గారికి బ్రాంచీల సంఖ్య పెంచవలసిన ఆవశ్యకత గురించి లేఖ వ్రాసాను.

## పౌల్ట్రీ - ఫిషరీ రంగాల అభివృద్ధి కొరకు కృషి

విశాఖపట్నంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్‌లో మత్స్యకారుల పిల్లలకు కొన్ని సీట్లు రిజర్వ్ చేయాలని నాటి వ్యవసాయ మంత్రి అయిన జి.ఎస్.ధిల్లాన్‌కి తెలియచేశాను.



రంగాపురం డైరీ కాంప్లెక్స్, తేలప్రోలు, కొండపల్లి, కేతనకొండల వద్ద ఉన్న పౌల్ట్రీ కాంపెక్స్‌ల పేద లబ్ధిదారుల సమస్యలను పి.డి. డి.ఆర్.డి.ఎ. పి.బాల సుబ్రహ్మణ్యం గారి దృష్టిలోకి తీసుకు వెళ్ళి సహకారాన్ని అందించటం జరిగింది. అలాగే పలు ప్రాంతాలలో పేదలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా బాలసుబ్రహ్మణ్యం గారు చాల చక్కని సహకారాన్ని అదించారు.

## రైల్వే సంబంధిత సమస్యలపై కృషి

సత్యనారాయణపురం రైల్వేట్రాక్‌ను ప్రజల సౌకర్యార్థం తొలగించాలని విజయవాడ నగర పాలక సంస్థ మరియు సిటిజన్స్ కమిటీ కోరుతున్నారని నాటి రైల్వే మంత్రి బన్సీలాల్ గారిని 7-5-1985న, ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారిని 26-4-1985 మరియు 31-7-1987న కోరటం జరిగింది.

విజయవాడ రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయించటంతో పాటు రైల్వేలకు సంబంధించి పలు సమస్యల పరిష్కారం కొరకు నాటి రైల్వే శాఖా మంత్రి మాధవరావు సింధియా గారిని కోరాను. జి.కొండూరు మండలం చెరువు మాధవరం గ్రామం వద్ద నూతన రైల్వే స్టేషన్‌ను డి.ఆర్.ఎం. రాజారావు గారి తోడ్పాటుతో శాంక్షన్ చేయించటమే కాక నేనే ప్రారంభించాను.



నిడమానూరు గ్రామం వద్ద పాత బ్రిడ్జి మీదుగా రైతులు తమ ఉత్పత్తులను తెచ్చుకొనటానికి ఉన్న రహదారిని మూసివేసినందున రైతులు పడుతూ ఉన్న ఇబ్బందులను రైల్వే అధికారులకు, రైల్వే మంత్రి గారికి తెలియచెప్పి గేటు ఏర్పాటుచేయాలని కోరగా మొదట్లో వీలుకాదని చెప్పారు. దరిమిలా రైతుల సమస్య చక్కగా అర్థం అయ్యేలా పటం తయారు చేయించి సర్పంచ్ పరిమి హనుమంతరావును వెంట తీసుకుని డిల్లీలో మాధవరావు సింధియా గారిని కలిసి వివరించిన దరిమిలా గేటు నిర్వహణా వ్యయాన్ని పంచాయితీ భరించే కండిషన్ పైన గేటు ఏర్పాటు చేయుటకు అంగీకరించినట్లు 6-3-1989న తెలియపర్చారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకుడు శంకరరావు గారు, ఆలిండియా గార్డ్స్ కౌన్సిల్ నాయకులు ఎస్.పి. సింగ్ వారి సహచరులు గార్డ్స్ ఎదుర్కొంటున్న సమస్యలను, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ల అసోసియేషన్ నాయకుడు రామారావుగారు, వారి సంఘ సభ్యులు వారి సమస్యల గురించి తెలియచేసినపుడు వాటిని కేంద్రప్రభుత్వ దృష్టిలోకి ప్రశ్నలు, లేఖల రూపంలో తీసుకువెడుతూ వాటి పరిష్కారం కోసం కృషి సల్పాము.

## టెలికాం వ్యవస్థ అభివృద్ధి

విజయవాడ మెయిన్ ఎక్స్ఛేంజ్‌ని విస్తరించి 4500 వెయిట్ లిస్ట్ సమస్యను పరిష్కరించాలని, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నూతనంగా మంజూరు అయిన నూతన టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ బిల్డింగ్‌లో 4000 లైన్ల ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్‌ని ఏర్పాటు చేయాలని నాటి టెలికాం మంత్రి రాంనివాస్‌మీర్ధా గారిని కోరాను.

చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో ఎర్రా శేషగిరిరావు గారు దానం చేసిన స్థలంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి బిల్డింగ్ నిర్మించాలని ఎ.పి. టెలికాం జి.ఎం. సుబ్రహ్మణ్యంగారిని, నాటి టెలికాం మంత్రి జ్ఞానేశ్వర్ మిశ్రాగారిని కోరాను.

## విద్యా సౌకర్యాల విస్తరణకై కృషి

అజిత్‌సింగ్ నగర్‌లో మున్సిపల్ కార్పోరేషన్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషిసల్పాను. గనిఆత్కూరులో ఉర్దూ ఎలిమెంటరీ స్కూలు ప్రారంభిచాలని, చంచర్లపాడు జడ్.పి.హెచ్.ఎస్‌లో గ్రామ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు కృషి చేశాను.



తిరువూరులో ఖాళీగా ఉంటూ ఉన్న ఎన్.ఎస్.పి. క్వార్టర్స్‌లో కేంద్రీయ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభింపచేయుటకు ప్రయత్నం చేశాను. అయితే నాడు బందరు యం.పి.గా ఉన్న కావూరి సాంబశివరావు గారి లాబీయింగ్ వల్ల ఆ సంస్థను వేలేరులో మంజూరు చేశారు. చాట్రాయిలో జిల్లాపరిషత్ హైస్కూలు భవనాల నిర్మాణం కొరకు నాటి జిల్లాపరిషత్ ఛైర్మన్ సుంకర సత్యనారాయణగారు చక్కని సహకారాన్ని అందించారు.

## విస్సన్నపేటలో ఫైర్ స్టేషన్ కొరకు కృషి

విస్సన్న పేటలో ఫైర్ స్టేషన్ ఆవశ్యకతను గురించి 24 డిసెంబరు 1986న జిల్లా కలెక్టర్ గారిని, 3 అక్టోబర్ 1989న ఆర్.టి.సి. వి.సి. అండ్ ఎమ్.డి. హెచ్.జె దొరగారిని కోరాను. గ్రామం నడిబొడ్డున వున్న ప్రభుత్వ స్థలాన్ని బస్ స్టేషన్ కొరకు కలెక్టర్ రాజర్షి భట్టాచార్య అనుమతి ఇచ్చారు.

## విద్యుత్ సౌకర్యాల విస్తరణకై కృషి

ఉర్జాగ్రాం పథకం కింద చంచర్లపాడు గ్రామానికి విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేశాను. కొణిజర్ల, కృష్ణారావు పాలెం, జొన్నలగడ్డ, పూటుకూరు, మల్యాల, తూర్పుమాధవరం, ముండ్లపాడు, దాసుళ్ళపాలెం, కొటికలపూడి, మిట్టగూడెం, చంద్రుపట్ల, పుత్రేల, గాదేవారిగూడెం, అనుమల్లంక, చింతలనెర్వ, ఎడ్డిగూడెం, రుద్రవరం, కొత్తనాగులూరు, కంచికచర్ల, గొట్టుముక్కల, చెరువుకొమ్ముపాలెం, వల్లంపట్ల, కాకర్ల, వేమిరెడ్డిపల్లి, నర్సిమ్మారావుపాలెం, మోగులూరు మున్నగు గ్రామాలలో బలహీనవర్గాల కాలనీలకు విద్యుత్ సౌకర్యాన్ని విస్తరింపచేయాలని కృషి చేశాను. పలు గ్రామాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయించేందుకు నా వంతు కృషి చేశాను.

## ఇతరత్రా సమస్యలపై కృషి

విజయవాడ నగరంలో భవానిపురంలో వాటర్ స్పోర్ట్స్, రిక్రియేషన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి, టూరిజంను ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని 12-12-1988న నాటి టూరిజం మంత్రి శివరాజ్ పాటిల్ గారికి వ్రాయగా తగు చర్యలు తీసుకొనబడబోతున్నాయని 19-1-1989న తెలియచేసారు.

కొండపల్లి కొండ మీద టి.వి. రిలే స్టేషన్ నిర్మాణానికి కృషిసల్పాను. కొండపల్లి చరిత్రను డా. కొండవీటి చంద్రమౌళి రచించగా నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు ఆవిష్కరించారు.

పవవర్‌లూంల వల్ల చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాను.

పటమట జిల్లా పరిషత్ హైస్కూలు రోడ్డులో రెవిన్యూ శాఖ వారి స్థలాన్ని నాటి కార్పోరేటర్ కోనేరు శ్రీధర్ సూచన మేరకు కూరగాయలు, మాంసం, చేపల మార్కెట్‌ను అభివృద్ధి చేయుటానికి, మున్సిపల్ కార్పోరేషన్‌కు యిప్పించేందుకు కృషి సల్పాను. విజయవాడ నగరంలో స్వరాజ్య మైదానం రైతు బజార్ తరువాత ఈ స్థలంలో ఏర్పాటు చేయబడిన పటమట రైతుబజార్ అత్యంత ప్రజాదరణ పొందింది.




నేను నా మిత్రులు కిలారు విద్యాసాగర్ వర్మ, గొంది వెంకట్రాయుడులతో శబరిమలై అయ్యప్ప స్వామిని 14-1-1986న సందర్శించాము. నానాటికి పెరుగుతూ ఉన్న భక్తులకు సదుపాయములు కల్పించుట కొరకు ఫారెస్ట్ భూమిని కొంతవరకు దేవోసమ్‌నకు ఇవ్వటం అవసరమని ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ గారికి 2-12-1986న వ్రాయగా దేవస్థానానికి భూమిని ఇచ్చుటకు నిర్ణయము తీసుకున్నట్లు 9-12-1986న ప్రధానమంత్రి తెలియపర్చారు.

విజయవాడలో కొన్నిచోట్ల రజకుల సౌకర్యార్థం దోభీఘాట్ల నిర్మాణానికి కృషిసల్పాను. వెలిది కొత్తపాలెం దళితవాడలో రామాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాను. ఏటూరు గ్రామంలో ఎల్.ఎఫ్.డిస్పెన్సరీని చింతలపాడులోని పి.హెచ్.సికి అనుసంధానం చేయించడానికి కృషి సల్పాను. గంపల గూడెం మండలం కొణిజర్ల గ్రామంలో వెటరినరీ డిస్పెన్సరీని గోసవీడు, తునికిపాడు గ్రామాలలో రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్లు ఏర్పాటుకు నా వంతు కృషి చేశాను. తిరువూరు మండల రెవెన్యూ కార్యాలయ స్థలంలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు స్థలాన్ని మంజూరు చేయాలని కలెక్టర్ రాజీవ్ శర్మగారిని కోరాను. పెనుగంచిప్రోలు వద్ద మునేరు పైన కాజ్‌వే నిర్మించవలసిన ఆవశ్యతకత గురించి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రి కరణం రామచంద్రరావు గారిని 20-7-1987న కోరాను.

**చెరకు రైతులకు మేలు చేసిన ఎన్.టి.ఆర్.:**

చెరకు సాగు ఖర్చు పెరిగిపోతూ, చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యాలు రైతులకు ఇచ్చే ధర తక్కువగా ఉంటున్న పరిస్థితులలో, చెరకు రైతులకు తోడ్పాటు నిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయు కొనుగోలు పన్నును రైతులకు ఇచ్చి వేయాలని నాటి సి.ఎం. ఎన్.టి.రామారావు గారిని రాష్ట్ర చెరకు రైతుల సంఘ నాయకులతో కలిసి కోరగా వారు అంగీకరించారు. వ్యవసాయ రంగ సమస్యలపట్ల చక్కని అవగాహన కలిగిన సి.ఎం. కార్యదర్శి యు.వి. రాఘవేంద్రరావు గారు సహకరించారు. విజయవాడ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాఘవేంద్రరావుగారు దుర్మరణం చెందడం దురదృష్టకరం.

★★★




# 1989-91 కాలంలో...

### భానుప్రతాప్ సింగ్ కమిటీ



ప్రముఖ రైతు నేత, కేంద్ర ఆహార పౌర సరఫరాల మాజీ మంత్రి **భానుప్రతాప్ సింగ్ కమిటీ**లో సభ్యునిగా నియమించబడ్డాను. వ్యవసాయరంగంలో రైతులకు మెరుగైన ఆదాయం చేకూరటానికి దోహదపడే పలు సూచనలు చేయటం జరిగింది. 1) 1970-71 నాటి ధరల సూచికతో అనుబంధం చేసి అందుకు అనుగుణంగా వ్యవసాయోత్పత్తుల మద్దతు ధరలను నిర్ణయించాలని, 2) యాంత్రీకరణను, బిందుసేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, 3) ఏ ప్రాంతంలో ఏ ఉత్పత్తిని ఎగుమతి చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించి అందుకు ఆ ప్రాంతాన్ని/ జోన్‌గా గుర్తించి అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి, గ్రేడింగ్, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాల్ని సహకార లేక రైతు సంఘాల ద్వారా రైతులకు అందించి ప్రోత్సహించాలని, 4) వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగంతో సమానంగా గుర్తించాలని అన్ని సౌకర్యాలను ప్రోత్సాహకాలను అందించాలని మున్నగు సూచనలను చేయడం జరిగింది. కమిటీ సూచించిన కొత్త అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు, విధానాలతో కూడిన సమగ్ర జాతీయ వ్యవసాయ విధాన పత్రాన్ని రూపొందించాలని కమిటీ సిఫార్సు చేసింది.

### శరద్ జోషి కమిటీ



ప్రముఖ రైతు నాయకుడు శరద్ జోషిగారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన **"స్టాండింగ్ కమిటీ ఆన్ అగ్రికల్చర్"**లో సభ్యునిగా ఉన్నాను. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించే సందర్భంలో పంటల ఉత్పత్తి ఖర్చు లెక్కింపులో రైతు కుటుంబాల శ్రమ విలువను కూడా లెక్కలోకి తీసుకోవాలని, రైతులకు అయిన ఖర్చులో 10 శాతాన్ని అదనంగా కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని సూచించాము. అంతేకాక వ్యవసాయ కార్మికులకు వేతనాలను లెక్కించేటప్పుడు యిచ్చిన వాస్తవ కూలి (లేక) ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలలో ఏది ఎక్కువగా ఉంటే దానిని పరిగణలోకి తీసుకోవాలని మా కమిటీ సూచించింది. ఈ రెండు అంశాల పైన శరద్ జోషి కమిటి చేసిన సిఫార్సులను కేంద్రం

ఆమోదించడం వలన కనీస మద్దతు ధరను లెక్కించే విధానంలో వచ్చిన మార్పుతో కొంత మేరకు రైతులకు ప్రయోజనం చేకూరిందనే సంతృప్తి నాకు ఉంది. పత్తి దిగుమతుల విషయంలోనూ, పంటల భీమాతో సహా అనేక విషయాల గురించి ప్రభుత్వానికి ఈ కమిటీ పలు చక్కని సూచనలను చేసింది.

## ఫ్లాట్ రేటునకు వ్యవసాయ విద్యుత్:

1978లో డా. మర్రి చెన్నారెడ్డి గారి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ టారిఫ్ అంశం పైన వేసిన కమిటీలో నేను సభ్యునిగా ఉన్నాను. రైతులకు అందించే వ్యవసాయ విద్యుత్‌నకు ఫ్లాట్ రేటు ఉంటే మేలని చేసిన సూచనను ఎన్.టి.ఆర్. గారు సి.యం.గా అమలు చేశారు. తర్వాత 1989లో చెన్నారెడ్డి గారి ప్రభుత్వం పదికన్నా ఎక్కువ హెచ్.పి. ఉన్న మోటార్లపైన చాలా ఎక్కువ భారం వేసింది. ఫలితంగా హనుమాన్‌జంక్షన్, విజయరాయి, పెదవేగి మున్నగు ప్రాంతాల్లో రైతాంగానికి పెనుభారం పడుతూ ఉందని చెప్పగా చెన్నారెడ్డి గారు తగ్గించారు.

## వరద సహాయక చర్యలకై విజ్ఞప్తి

1989 ఆగష్టులో వచ్చిన వరదల భీభత్సాన్ని అంచనా వేయటానికి వచ్చిన కేంద్ర బృందానికి భవిష్యత్‌లో నష్టాలు పునరావృతం కాకుండా ఉండేందుకు చేపట్టవలసిన పనులు గురించి 1989 ఆగష్టు 24న వినతి పత్రాన్ని అందచేశాను. 1990 మే నెలలో తుఫాన్ వల్ల కలిగిన నష్టాలను అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందానికి ప్రపంచ బ్యాంకు బృందం వారికి నేను, డా. యలమంచిలి శివాజి కలసి వినతిపత్రాలు అందచేశాము.




తుఫాన్ వలన దెబ్బతిన్న ధాన్యం కొనుగోలు చేయించాలని, ఉప్పు నీరు ప్రవహించిన భూములకు జిప్సం సరఫరా చేయించాలని, పంటలు కోల్పోయిన రైతులకు, పౌల్ట్రీ యూనిట్లకు భీమా పథకం ద్వారా సహాయం అందించాలని డిప్యూటీ ప్రధానమంత్రి దేవీలాల్ గారిని 1990 జూన్ 25న కోరాను. 1990 మే నెల 7న తుఫాను, ఉప్పెనల వలన బందరు నుంచి గుల్లలమోద వరకు చేలల్లో ఉన్న ఖరీఫ్ కుప్పలు, దాళ్వా పనలు, సముద్రపు అలల్లో కొట్టుకుపోయాయి. ప్రధాని వి.పి. సింగ్, ఉప ప్రధాని దేవీలాల్ మచిలీపట్నం వచ్చారు. పంటల భీమా పథకంలో తగిన మార్పు చేసి ఇటువంటి నష్టానికి కూడా పంటల భీమా పథకంలో అర్హత కల్పించాలని విజ్ఞప్తి చేయటం జరిగింది.

## వ్యవసాయం – అనుబంధ వ్యాపకాల అభివృద్ధికై కృషి

1990 మే నెల 7న సి.యం. చెన్నారెడ్డి గారిని కలిసి 140 ఏళ్ళుగా సాగులో ఉన్న కృష్ణా డెల్టాను ఆధునీకరించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని పులిచింతల, ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశాను. పౌల్ట్రీ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత గురించి కేంద్రానికి, విజ్ఞప్తి చేశాను.

దేశంలో అత్యంత రెండవ పొడవైన సముద్ర తీర భూమి ఎ.పి.కి ఉంది. ఆక్వా రైతులు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి సముద్ర తీర ప్రాంతాలలో బ్రాకిష్ వాటర్ ఆక్వా కల్చర్‌ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు.



ఒక దశలో సముద్ర తీరప్రాంతంలో ఉన్న ఆక్వా చెరువులను ధ్వంసం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినా, దానిపై నాటి సి.యం. నారా చంద్రబాబు నాయుడికి చెప్పగా దానిపైన 1996 డిసెంబరులో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆనాడు ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న రంగాచారి గారు రొయ్యల చెరువులను తీసివేయాల్సిందేనని వాదించినప్పుడు "కోస్టల్ రెగ్యులేటరీ జోన్" వెలుపల గల రొయ్యల చెరువులను ధ్వంసం చేయరాదని చెప్పి ఒప్పించాము.

ఆక్వా కల్చరు అథారిటీ ఆఫ్ ఇండియా బిల్లులో రైతాంగ ప్రయోజనాలు మెరుగుపరచగల అంశాలతో సవరణలు చేసి పాస్ చేయాలని వ్యవసాయ మంత్రి సోంపాల్ గారికి పర్యావరణ అటవీ శాఖ మంత్రి సురేష్ ప్రభు గారికి నేను, యు.కె. విశ్వనాథ రాజు, కొండలరాయుడు, భాస్కరరావు మున్నగు ఆక్వా రైతులు కలిసి 1990 డిసెంబరు 20న వినతి పత్రం యిచ్చాము. రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించటానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి వాణిజ్య మంత్రి రామకృష్ణ హెగ్డే గారికి 1990 ఏప్రిల్ 14న విజ్ఞప్తి చేశాను.

బ్రాకిష్ వాటర్ రొయ్యల సాగు గురించి వాస్తవాలు తెలియచేసే "ఫ్యాక్ట్స్ అబౌట్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్" (ఉప్పు నీటి కయ్యలలో రొయ్యల సాగు–వాస్తవాలు) అనే పుస్తకాన్ని ప్రచురించి ఢిల్లీలో మంత్రులకు, యం.పి.లకు మీడియాకు అందచేశాము. యు.కె. విశ్వనాథరాజు, కొండలరాయుడు, తపోవర్ధన్, భాస్కరరావు మున్నగు అక్వా రైతులు సహకరిస్తూ ఉండేవారు.

కమ్మవారిపాలెం, కొణతం ఆత్మకూరు, గుడిమెట్ల, వేదాద్రి, అన్నవరం, శనగపాడు, కాసరబాద మరియు తారకరామా ఎత్తిపోతల పథకాలను చేపట్టవలసిన ఆవశ్యకత గురించి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి గారికి 2–3–1991న విజ్ఞప్తి పత్రం ఇచ్చాను.

21–5–1991న నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ మరణానంతరం సంభవించిన అల్లర్లలో నష్టపోయిన ప్రజలకు సహకారం అందించవలసిన ఆవశ్యకత గురించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కమిటీ వారికి 19–6–1991న కలిసి విజ్ఞప్తి చేయటం జరిగింది.

★★★




# పదవ లోక్ సభ సభ్యునిగా...

**గన్నవరం విమానాశ్రయం:**

10వ లోక్‌సభలో సభ్యుడిగా వున్న సమయంలో అమలు చేయించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో నాకు బాగా సంతోషాన్ని కలిగించిన అంశాలు విజయవాడలో టి.వి.స్టూడియో, దూరదర్శన్ కేంద్ర నిర్మాణం, గన్నవరం విమానాశ్రయం అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్ళడం.

రాజధాని నగరం హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత కల విజయవాడ నగరానికి బోయింగ్ విమానాలు నడపటానికి అనువుగా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని 8వ లోక్‌సభలో నేను వేసిన ప్రశ్నకు 22, ఆగస్టు 1985న కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. క్రమేపీ ప్రయాణీకుల సంఖ్య పెరుగుతూ వుందని, రన్‌వేను పొడిగించి బలపరుస్తామని కొత్త టెర్మినల్ భవనంతో పాటు ఇతర సదుపాయాలను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని నాటి పౌరవిమానయాన శాఖామంత్రి అశోక్‌గెల్హాట్ తెలియచేశారు. కొన్ని పనులు ప్రారంభించారు. 1989 ఎన్నికలలో నేను ఓడిపోయాను. ఆ తరువాత ఆవ్రో విమానాలను కాకుండా ఇర్రెగ్యులర్‌గా వాయుదూత్ విమానాలను కొంతకాలం నడిపి తరువాత పూర్తిగా నిలిపి వేశారు.

ఆ పరిస్థితులలో నేను పదవ లోక్‌సభలో సభ్యునిగా 377 నిబంధన కింద అంతకు ముందు నాకిచ్చిన సమాధానం అనంతర పరిణామాలను వివరిస్తూ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి రెగ్యులర్‌గా విమాన సర్వీసులను నిర్వహించాలని కోరాను. విమానాశ్రయ అభివృద్ధి కొరకు లోగడ ఎన్.టి.రామారావుగారి ప్రభుత్వం 70 ఎకరాల భూమిని సమకూర్చి వుందని, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేశారని, నైట్ లాండింగ్ ఫెసిలిటీ నిర్మించబడుతూ వుందని కావున బోయింగ్ 737, ఎయిర్ బస్ 320లను నడపడానికి అనువుగా రన్‌వేను అభివృద్ధి చేయాలని నేను 12 మంది నా సహచర పార్లమెంటు సభ్యులతో మాధవరావు సింధియా గారిని కోరాము.



రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.8కోట్లు వడ్డీ లేని ముందస్తు ఋణాన్ని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు యిచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారిని ఒప్పించటం వలన విమానాశ్రయ అభివృద్ధి కార్యక్రమం ముందుకు తీసుకువెళ్ళేందుకు పౌర విమానయాన శాఖామంత్రి గులామ్‌నబీ ఆజాద్ గారు తదుపరి చర్యలు తీసుకున్నారు.



ఇటీవల అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేసే క్రమంలో రన్‌వే పొడగింపునకు ఏలూరు కాలువను డైవర్షన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని చాలా భారీ వ్యయంతో ప్రత్యామ్నాయంగా కాలువను త్రవ్వాలని, వందల ఎకరాల భూములను సేకరించాలని ప్రయత్నించిన సందర్భంలో అటువంటి అవసరం లేదని, ఏలూరు కాలువ హద్దు వరకు రన్‌వేను పొడగించితే సరిపోతుందని మ్యాప్ మరియు వివరములతో కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు పి. అశోక్ గజపతిరాజు గారికి గన్నవరం విమానాశ్రయంలో కలసి వివరించిన దరిమిలా ఏలూరు కాలువ డైవర్షన్ ప్రతిపాదన ఉపసంహరించబడింది.

## టి.వి. స్టూడియో:



1989లో టి.వి. స్టూడియోకు శంకుస్థాపన జరిగినా నిధులు కేటాయించబడక ఒక దశలో దాని నిర్మాణమే సందేహాస్పదమైన స్థితిలో పడింది. విజయవాడలో టెక్నికల్ నగర్, పోస్టల్ కాలనీ, బ్యాంకు కాలనీ, శ్రీనగర్ కాలనీ, భారతీ నగర్, వెటర్నరీ కాలనీ, క్రీస్తురాజపురం మున్నగు ప్రాంతాలలో టి.వి. ట్రాన్స్‌మిషన్ సరిగ్గా రావడంలేదని దానిపైన తగిన చర్యలు తీసుకోవలసిందిగా 31 జూలై 1991న కోరాను. టి.వి. స్టూడియోతోపాటు ఈ అంశాల గురించి మేము మరికొందరు పార్లమెంటు సభ్యులతో నాటి ప్రధాని పి.వి. నరసింహారావుగారికి 17 డిసెంబరు 1991న వినతిపత్రాన్ని అందించాము. 4, జనవరి 1992న కేంద్రమంత్రి అజిత్ పాంజా హైదరాబాదు వచ్చిన సందర్భంలో స్వయంగా కలిసి టి.వి. స్టూడియో నిర్మాణం మరియు కృష్ణలంకలో ఆలిండియా రేడియోలో పనిచేసే ఉద్యోగులకు బహుళ అంతస్థుల నివాస భవన సముదాయం నిర్మాణం గురించి వినతిపత్రం సమర్పించాము. 18 మార్చి, 1992న విజయవాడలో టి.వి.స్టూడియో నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు నాకు తెలియపరిచారు. అయినా నిర్మాణం ఆలస్యం అవుతూ వున్నందున నాటి సమాచార శాఖామంత్రి కె.పి.సింగ్‌దేవ్ గారిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేయగా నిధులను మంజూరు చేయటమే గాక 14, జనవరి 1995న తనకు వేరే క్రికెట్‌కు సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమానికి హాజరు కావలసివుండడం వలన నన్నే భూమిపూజ చేయమన్నారు. ఆ తర్వాత నిర్మాణం పూర్తయి 1999లో ప్రారంభం అయ్యింది.

## సైన్సు మ్యూజియం:



స్వర్గీయ కె.యల్. రావు గారు ఏర్పరచిన గాంధీ పర్వతంపై గాంధీ స్థూపం, టాయ్ ట్రెయిన్ మరియు దిగువన టెలిస్కోపిక్ అబ్జర్వేటరీలు ఉన్నాయి. ప్రజల్లో ముఖ్యంగా యువతలో, విద్యార్థినీ విద్యార్థుల్లో సైన్సుపట్ల ఆసక్తిని, అవగాహనను పెంపొందించే లక్ష్యంతో గాంధీ పర్వతం పైన

సైన్సు మ్యూజియంను ఏర్పాటు చేస్తే బాగుంటుందని 1987 జూలై 10న, తిరిగి 1988 జూన్ 10న నాటి మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి పి.వి.నరసింహారావుగారికి విజ్ఞప్తి చేయగా ఈ విషయం పరిశీలనలో వున్నదని 19 అక్టోబర్ 1988న మానవవనరుల సహాయమంత్రి ఎం.పి.షాహి తెలియచేశారు. 11 ఆగస్టు 1992న నేను వేసిన ప్రశ్నకు డిప్యూటీ మంత్రి కుమారి షెల్జా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ కలకత్తా వారినుంచి, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ నుంచి ప్రతిపాదనలు వచ్చాయని 18 మాసాలలో అది కార్యరూపం దాలుస్తుందని తెలియపరిచారు. తదుపరి గాంధీ స్మారక నిధి మరియు గాంధీహిల్‌ఫౌండేషన్‌ల సహకారంతో సైన్సు సెంటర్ ఏర్పాటు చేసే దానికి కృషి సల్పాను. కోదాటి నారాయణరావుగారు, మూర్తిరాజు గారు, చంద్రమౌళీశ్వరరావు గారు మున్నగు ప్రముఖులను సంప్రదించటం అలాగే, ఎన్.సి.ఎస్.ఎమ్. డైరెక్టర్ జనరల్ డాక్టర్ సరోజ్ ఘోష్, ఐ.కె.ముఖర్జీ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి వీర్‌చంద్రావు, నేను, గాంధీహిల్ ఫౌండేషన్ అధ్యక్షులు సి.హెచ్.వి.పి. మూర్తిరాజు, కార్యదర్శి వై. రామచంద్రరావు, సిరీస్ రాజు, డా. జంధ్యాల శంకర్, కె.ఎల్. రావుగారి కుమార్తె శ్రీమతి నిర్మలా గోపాల కృష్ణన్, మున్సిపల్ కమీషనర్ సమీర్ శర్మ, అడిషనల్ కమీషనర్ ఆదిత్యనాథ్ దాస్ కలిసి సుదీర్ఘంగా చర్చించాము. 8.3.1995న కోదాటి నారాయణరావు, వై. రామచంద్రరావు, పి.కె.రే మున్నగువారితో రాష్ట్ర మంత్రి మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో అవగాహనా ఒప్పందం వ్రాయడం జరిగింది. అప్పుడు నేను కూడా పాల్గొన్నాను. తదుపరి వై. రామచంద్రరావుగారు అమెరికా వెళ్ళిన సమయంలో జి.గంగరాజు గారు గాంధీహిల్ ఫౌండేషన్ బాధ్యత స్వీకరించి పక్కదారి పట్టించటం అత్యంత దురదృష్టకరం. ఫలితంగా సైన్సు సెంటర్ గాంధీ హిల్ మీద కాక భవానిపురంలో సైన్సు పార్కు కొరకు కేటాయించబడిన భూమిలో ఏర్పాటయ్యింది. గాంధీహిల్ మీద ఏర్పాటయ్యివుంటే సైన్సు సెంటర్ విస్తృతంగా ప్రజాదరణ పొంది వుండేది.

## రైల్వే ఉద్యోగులు – రైల్వే లైన్లు:

డివిజన్ రైల్వే సంస్థలలో పనిచేయుచున్న వేలాది ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికై రైల్వే స్థలంలో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయించుటకై నావంతు కృషిని నేను చేశాను. డిగ్రీ కాలేజి కూడా ప్రారంభించాలని రైల్వే వారిని కోరాను. ఎల్లవేళలా రద్దీగా ఉండే విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశాను. వృద్ధులు, మహిళలు, వికలాంగుల సౌకర్యార్థం నెం.1 ప్లాట్‌ఫారమ్ పైన ఎస్కలేటర్/లిఫ్టు వసతిని కల్పించాలని, 6వ నెంబరు ప్లాట్‌ఫారంపై దక్షిణము వైపుకు రూఫ్‌ను పెంచాలని పలు పర్యాయములు సూచించినాను. విజయవాడ – విశాఖపట్నం రైల్వే విద్యుద్దీకరణ ప్రాజెక్టుకు అధిక మొత్తములో నిధులను కేటాయించడానికి కృషి చేయటమేకాక, గుంటూరు–తెనాలి–విజయవాడ త్రికోణ రైల్వే లైనును డబుల్ లైనుగా అభివృద్ధి పరచాలని, ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్లను నడపాలని డిమాండ్ చేశాను.

**సిటీ కాంపన్సేటరీ అలవెన్సు:**

వ్యాగన్ వర్కుషాపులో పనిచేస్తూ, వసతి లేక విజయవాడ నుండి వెళ్ళి పని చేస్తూ ఉండే వందలాది ఉద్యోగులకు సిటీ కాంపెన్సేటరి అలవెన్సును ఎనిమిదవ లోక్‌సభ కాలములోనే నేను మంజూరు చేయించాను. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, యితరుల సౌకర్యార్థం సత్యనారాయణపురం రైల్వే కాలనీ మరియు గుంటుపల్లిలోని వ్యాగన్ వర్కు షాపు కాలనీలలో కేంద్రీయ విద్యాలయాలను కూడా 8వ లోక్‌సభ కాలములో ఏర్పాటు చేయించడంలో నావంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాను. అలాగే అజిత్‌సింగ్ నగర్ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా ఆ సమయంలోనే రైల్వే వర్క్సు ప్రోగ్రాంలో చేర్చేట్లు కృషి సల్పాను. సత్యనారాయణపురం మీదుగా వున్న రైల్వేలైనును విజయవాడ నగర పాలక సంస్థ కోరిక మేరకు తొలగింపచేయడానికి నావంతు కృషి నేను సల్పాను. తొలగించబడిన రైల్వే కార్మికులను తిరిగి సర్వీసులోకి తీసుకోవాలని పార్లమెంటులో యితర సభ్యులతోపాటు పట్టుపట్టాను.

**కృష్ణానదిపై వారధి:**


నెంబరు 5 జాతీయ రహదారికి తలపెట్టబడిన బైపాసు రోడ్డును కృష్ణా నదిపై కనకదుర్గమ్మ వారధికి కొద్ది కిలోమీటర్ల దిగువన మరొక వారధిని నిర్మించి విజయవాడ నగరములోనికి వస్తున్న వాహనముల రద్దీని తగ్గించుటకు తీసుకోవలసిన చర్యల గురించి కేంద్ర మంత్రికి వివరించి ఆ ప్రతిపాదన పరిశీలింపబడునట్లు కృషి చేశాను.

**రహదారుల మరమ్మత్తు, రక్షిత మంచినీటి పథకాలు, కమ్యూనికేషన్ల అభివృద్ధి:**

అలాగే నియోజకవర్గములో ఆర్ & బి. డిపార్టుమెంటు, పంచాయతీరాజ్ డిపార్టుమెంటు, కాడా ఆధీనంలోని రహదారుల మరమ్మత్తులకు, అభివృద్ధికి చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకతను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాను. నియోజక వర్గంలో త్రాగటానికి మంచినీరు సమస్యాత్మకంగా ఉన్న పలు గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలను రూ.32 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను అందించడానికి కృషి సల్పాను. కొన్ని గ్రామాలకు, మరికొన్ని శివార్లకు విద్యుత్ సౌకర్యాన్ని విస్తరింపచేయడానికి కృషిని సల్పాను. టెలికమ్యూనికేషన్ల వ్యవస్థను పటిష్ఠపరచడానికి, కొన్ని కొత్త ఎక్ఛేంజీల ఏర్పాటుకు, పాతవాటి ఆధునీకరణకు, ఎస్.టి.డి. సౌకర్యము కల్పించడానికి నావంతు కృషి సల్పాను.

**విద్యుత్ సౌకర్యములు:**

అనేక గ్రామాలలో విద్యుత్ లేక, ఉన్న గ్రామాలలో బడుగు వర్గాల ఇళ్ళకు విద్యుత్ సరఫరా లేనిచోట్ల, అనేక హరిజనవాడలకు విద్యుత్ సౌకర్యం కలగచేయడానికి కృషి సల్పాను. విస్సన్నపేట మండలంలోని – 6, చాట్రాయి మండలంలోని – 6, రెడ్డిగూడెం మండలంలోని – 2, నందిగామ, కంచికచర్ల, జి.కొండూరు, మైలవరం, విజయవాడ రూరల్, జగ్గయ్యపేట



మండలాలలో ఒక్కొక్కటి చొప్పున నిధులను కేటాయింప చేసి బలహీన వర్గాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేశాను. కంచికచర్ల మండలం, గని ఆత్కూరు లంకలో 130మంది రైతులకు సంబంధించిన భూములకు మేలు చేకూర్చడానికి కృష్ణానది మీదుగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించటం జరిగింది. ఈ అంశాలకు డి.యి. ఎలక్ట్రికల్ యార్లగడ్డ శేషగిరి రావు చక్కని సహకారాన్ని అందించారు. రైతులు బోర్లు వేసుకుని మోటార్లు కొనుగోలు చేసేందుకు ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించి పంపగా నాడు ఆప్కాబ్ ఎమ్.డి.గా ఉన్న రాజర్షి భట్టాచార్య గారు శాంక్షన్ చేసారు.

**పులిచింతల ప్రాజెక్టు:**

కృష్ణా డెల్టా రైతుల ప్రయోజనాలను కాపాడాలంటే పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం ఎంతైనా అవసరమని, అందుకై ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి విజయవాడ కె.ఎల్.రావు భవనంలో 2-8-1992న పిన్నమనేని కోటేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, మోటూరు హనుమంతరావు మున్నగు పలువురు పెద్దలతో అఖిలపక్ష సమావేశాన్ని కె.వి.పి. బసవేశ్వరరావు, అక్కినేని భవాని ప్రసాద్‌లు కన్వీనర్లుగా ఏర్పాటు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి కృష్ణా డెల్టా రైతులు మూడు సంవత్సరాలపాటు ఎకరాకు ఒక బస్తా చొప్పున ప్రభుత్వానికి సహకారం అందించాలని తీర్మానం చేయబడింది. ఎన్.టి. రామారావు గారు శంకుస్థాపన చేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా క్లియరెన్సును తీసుకురావటమే తప్ప నిర్మాణానికి పూనుకొనలేదు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా నిర్మాణాన్ని చేపట్టారు.

**కృష్ణా డెల్టా ఆధునీకరణ:**

అలాగే కృష్ణా డెల్టా ఆధునీకరణ ప్రాజెక్టు క్లియరెన్సుకు కూడా కృషి సల్పాను. అంతేకాక మెట్ట ప్రాంతములో నాగార్జున సాగర్ కాలువ త్రవ్వకాలలో అసంపూర్తిగా మిగిలివున్న కాలువల త్రవ్వకాలకు నిధులు కేటాయించాలని, అప్పుడప్పుడూ పడిన గండ్ల పూడ్చివేతకు, కాలవల మరమ్మతులకు తగు నిధులను కేటాయించాలని నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి 2-3-1991 మరియు 28-1-1992లలో విజ్ఞప్తి చేయటం జరిగింది. అలాగే చెరువుల మరమ్మతులు, లిఫ్టు పథకాల నిర్వహణ, కొత్తవాటిని కొన్నిటిని శాంక్షను చేయించడానికి ఎంతో కృషి సల్పాను.

**కృషి విజ్ఞానకేంద్రం:**

గరికపాడులో కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించాలని కేంద్ర వ్యవసాయమంత్రిని 6-7-1993న కోరాను. నేను వ్యవసాయ శాఖా మంత్రిగా ఉండగా అనుమతిని రాబట్టి డా.కె.ఎల్.రావు పేరు మీదుగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించాను.

**డబ్ల్యు.టి.ఓ. పర్యావసానాలు :**

1993 మే 7,8,9 తేదీలలో హైదరాబాద్, విజయవాడ, జంగారెడ్డి గూడెంలలో ప్రఖ్యాత జన్యు శాస్త్రవేత్త డా. సుమన్ సహాయ్, మోహన్ ప్రకాష్, కె.ఎల్. రావు గారి కుమారుడు కె. అశోక్ రావు మరియు డా. కె.ఎస్. చలపతి రావు గార్లతో రైతు సమావేశాలలో నిర్వహించి గాట్ ఒప్పందం వలన భారత వ్యవసాయ రంగానికి చేకూరనున్న నష్టాల గురించి తెలియపరిచాము. 9-12-1993న 'డంకెల్ డ్రాఫ్ట్ - పర్యావసనాలు' అనే అంశం పైన లోక్ సభలో చర్చ జరిగినపుడు ఏడుగురు సభ్యులు గల మా టి.డి.పి. పార్టీ తరపున నేను మాట్లాడేందుకు కేవలం రెండు నిమిషాలు సమయం కేటాయించబడింది. ఇతర సభ్యులు మాట్లాడని అంశాలను ముఖ్యంగా వ్యవసాయరంగానికి మరియు ప్రజారోగ్యానికి చేకూరనున్న కష్ట, నష్టాల గురించి 28 నిమిషాలు మాట్లాడాను. 15-3-1994న గాట్ ఒప్పందం పైన కేంద్ర వ్యవసాయ మంత్రి బలరాం జక్కర్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నాను.

**వ్యవసాయక అంశాలు :**

10-11-1991న నాటి ప్లానింగ్ కమీషన్ డిప్యుటీ చైర్మన్ ప్రణబ్ ముఖర్జీ గారికి 8వ ప్రణాళికలో పొందు పరచవలసిన వ్యవసాయ రంగ విషయాలతో పాటు నూతన పారిశ్రామిక విధానాల గురించి కూడా సూచనలను అందించాను. ఎరువుల సబ్సిడీని తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఎంత మాత్రం సరికాదని 9-6-1992న కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ వ్రాసాను. 17-3-1992న క్రాప్ ఇన్సూరెన్స్ పథకంలో చేయవలసిన మార్పుల గురించి బలరాం జక్కర్ గారికి తెలియపరిచాను.

**విజయవాడ ప్రాధాన్యత:**

కోస్తా ప్రాంతంలో కేన్సరు వ్యాధి చికిత్సకై ఆంకాలజీ యూనిట్‌ను శాంక్షను చేయించుటకు కృషి సల్పాను. విద్యారంగంలో ముందున్న విజయవాడలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరాను. దాదాపు హైదరాబాద్‌తో సమాన స్థాయిలో లావాదేవీలు జరుగుతున్న విజయవాడలో స్టాక్ ఎక్ఛేంజీని నెలకొల్పి ఇన్వెష్టర్ల ప్రయోజనాలను పరిరక్షించవలసిన ఆవశ్యకతను కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళాను. అప్పుడప్పుడు మన ప్రాంతములో తటస్థపడుతున్న డీజల్ ఆయిల్, పెట్రోలు కొరతల గురించి డీలర్ల సంఘం అధ్యక్షుడు మలినేని నారాయణప్రసాద్ కోరికపై తత్సంబంధిత అధికారుల దృష్టిలోకి తీసుకొని వెళ్ళి కొరతను నివారించుటకు కృషి సల్పాను. అలాగే ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని యూనిట్లకు పిగ్ ఐరన్ కొరత సంభవించినపుడు యలమంచిలి రాధాకృష్ణ సూచనలపై కేంద్ర అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరింపచేస్తూ వుండేవాడిని.

**ఆదాయపు పన్ను మినహాయింపు:**

విజయవాడ థర్మల్ స్టేషనులో పనిచేస్తున్న కార్మికులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు లభించే "మెరిటోరియస్ ప్రొడక్టివిటీ ప్రోత్సాహాన్ని" ఆదాయపు పన్ను పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని 22-2-1988న నాటి ఎనర్జీ శాఖా మంత్రి వసంత్ సాథే గారికి లేఖ వ్రాయగా వారు ఆ విజ్ఞప్తిని అంగీకరించవలసిన అవసరం ఉందని 5-5-1988న ఆర్థిక మంత్రి నారాయణ దత్ తివారీ గారికి లేఖ వ్రాసారు. తిరిగి నేను 23-2-1989న ఈ అంశం గురించి ఆర్థిక మంత్రి ఎస్.బి.చవాన్ గారికి లేఖ వ్రాయగా నా సూచనను ఆమోదించినట్లు 3-5-1989న తెలియపరిచారు. కేంద్ర ప్రభుత్వానికి చెప్పి నేను ఒప్పించిన ఫలితంగా ఈనాడు దేశవ్యాప్తంగా థర్మల్ స్టేషన్లలో ఈ ప్రోత్సాహకాన్ని పొందుతున్న వేలాది కార్మికులు లబ్ధిపొందుతూ వుండటం నాకెంతో సంతోషాన్ని కల్గించింది. గడువు మీరిన దరిమిలా ఆర్థిక మంత్రితో చెప్పి ఈ మినహాయింపును పొడిగింప చేశాను.

**పార్లమెంటరీ నియోజకవర్గ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు:**



పి.వి. నరసింహారావు గారి ప్రభుత్వం చివరి సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రారంభించింది. తమ సమస్యల పరిష్కారంలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజలు భాగస్వామ్యం వహించితేనే మనదేశం వేగంగా పురోభివృద్ధి చెందుతుందని ముందునుండి నా విశ్వాసం. కావున ప్రజలు గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్తులను, జిల్లా ప్రజా పరిషత్‌ను మరియు గౌరవ శాసన సభ్యులు అందించిన సహకారానికి నా పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధి నిధులను జోడుచేసి యీ క్రింద పేర్కొన్న పనులను చేపట్టడం జరిగింది.

**పాల సేకరణ కేంద్ర భవనముల నిర్మాణము:**



గ్రామాలలో వ్యవసాయం తరువాత రైతులకు, కార్మికులకు అదనంగా ఉపాధిని, ఆదాయాన్ని సమకూర్చి పెట్టేది పాడి పరిశ్రమ. నియోజకవర్గంలో 77 గ్రామాలలో పాల సేకరణ కేంద్ర భవనాలు నిర్మించడానికి సహకారాన్ని అందించాను. గంపలగూడెం మండలంలో-15, తిరువూరు మండలంలో-6, విస్సన్నపేట మండలంలో-6, చాట్రాయి మండలంలో-10, రెడ్డిగూడెం మండలంలో-1, ఎ.కొండూరు మండలంలో-5, మైలవరం మండలం-1, జి.కొండూరు మండలం-1, వీరులపాడు మండలం-1, నందిగామ మండలం-11, చందర్లపాడు-4, పెనుగంచిప్రోలు -6, జగ్గయ్యపేట మండలం-3, వత్సవాయి-3, విజయవాడ రూరల్-1, కంకిపాడు-1, గ్రామాలలో పాలకేంద్రాలకు పక్కా భవనాలు ఏర్పడ్డాయి. స్థానిక పాల కేంద్రాల నిధులు కొంత, విజయ డైరి చైర్మన్ మండవ జానకిరామయ్య గారు అందించిన సహకారం వలన చేయగలిగాను.

**ఇరిగేషన్ వనరుల విస్తరణ:**

రెడ్డిగూడెం మండలంలో కోతులవాగుపై గ్రోయిన్ నిర్మాణం, ధర్మా చెరువు, రుద్రవరం ఛానల్ మరమ్మతులు, ఇబ్రహీంపట్నం మండలంలో జూపూడి గ్రామములో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, విజయవాడ రూరల్ మండలం లోని పాతపాడు, కండ్రిక మున్నగు గ్రామాలకు, గొల్లపూడి సప్లై ఛానల్ నుండి లిఫ్ట్ స్కీం, కంచికచర్ల మండలంలో మొగులూరు ఛానల్ నిర్మాణం, నందిగామ మండలంలో ఐతవరంలో లిఫ్ట్ ఇరిగేషను పథకాలకు సహకారాన్ని అందించాను. చందర్లపాడు మండలంలోని చందర్లపాడు గ్రామంలోని ఆళ్ళవాగుపై చెక్ డాం నిర్మాణానికి, వత్సవాయి మండలంలోని భీమవరం గ్రామంలో ఇసుకవాగు కట్టలు బలపర్చడానికి సహకారాన్నిచ్చాను.

**బోరువెల్స్ నిర్మాణం:**

మెట్ట ప్రాంత గ్రామాలలో నిత్యం ప్రజానీకం ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి నివారణకు వివిధ గ్రామాలలో బోరువెల్స్ నిర్మాణానికి నా నిధుల నుండి కొంత భాగం కేటాయించి ఏర్పాటు చేయడమైనది. చాట్రాయి మండలంలో–5, విసన్నపేట మండలంలో–6, నందిగామ మండలములో–2, తిరువూరు మండలంలో–15, మైలవరం మండలంలో–2, చందర్లపాడు మండలంలో–3, ఎ. కొండూరు మండలంలో–2, గంపలగూడెం మండలంలో–3, విజయవాడ రూరల్ మండలంలో–2 బోర్‌వెల్స్ వేయబడినవి.

**బస్ షెల్టర్ల నిర్మాణము:**

పార్లమెంటరీ నియోజకవర్గములోని పలు గ్రామాలలో బస్ షెల్టర్లు లేనందువలన గ్రామీణ ప్రయాణీకులు పడుతున్న బాధల నివారణకు వేమిరెడ్డిపల్లి, మాగల్లు, ఊటుకూరు, లక్ష్మీపురం, రామిరెడ్డిపల్లి, గొల్లగూడెం, నందిగామ, రోలుపడి మొదలగు గ్రామాలలో నిధులను కేటాయింపచేసి బస్ షెల్టర్లను నిర్మింప చేయడానికి కృషిచేశాను.

**కమ్యూనిటీ హాల్స్, దోభీ ఖానాలు, లైబ్రరీ బిల్డింగ్సు నిర్మాణము:**

ప్రకృతి వైపరీత్యాల సందర్భములో బీద ప్రజలకు తగిన సదుపాయాలు సమకూర్చటం కోసం, సామూహిక సమావేశాల కనుకూలంగా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేయటం జరిగింది. సత్యాలపాడు, ఊటుకూరు శివారు రాజులపాలెం, చినమోదుగుపల్లి, తోటచర్ల, నవాబ్‌పేట, గోళ్ళమూడి, అనుముల్లంక, తూర్పు హరిజనవాడ మున్నగు గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి సహకారాన్నిచ్చాను. జి.కొండూరు, కుంటముక్కల, విస్సన్నపేట మొదలగు గ్రామాలలో దోభీ ఖానాల నిర్మాణానికి సహకారాన్నిచ్చాను. కంభంపాడు, మక్కపేట, కంచికచర్ల మున్నగు చోట్ల లైబ్రరీ బిల్డింగుల నిర్మాణానికి సహకారాన్నిచ్చాను.

**శ్మశాన వాటికలకు కాంపౌండు వాల్స్ నిర్మాణం:**

చాలా గ్రామాలలో శ్మశానాలకు సరైన రహదారి లేక, చుట్టూ ప్రహరీగోడలు లేనందువలన కుంచించుకుపోయి, శ్మశాన వాటికల విస్తీర్ణాలు తగ్గిపోయింది. అనేక గ్రామ శ్మశానాలకు చుట్టూ గోడల నిర్మాణం చేయడానికి నా నిధులను కేటాయించాను. మైలవరం మండలం మొర్సుమిల్లి, నందిగామ మండలం పెద్దవరం, విజయవాడ రూరల్ మండలం నున్న, పెనమలూరు మండలంలోని తాడిగడప, పోరంకి గ్రామాల్లోని శ్మశాన వాటికలకు మెరకచేయుట, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, షెల్టర్స్ నిర్మించడం, మంచినీటి వసతి తదితర కార్యక్రమాలు చేపట్టడానికి సహకారం అందించాను.

**గ్రామ పంచాయితీ బిల్డింగ్స్ నిర్మాణం:**

నియోజక వర్గములోని అనేక గ్రామ పంచాయతీలకు నిధులు లేక పక్కా బిల్డింగ్స్ నిర్మించుకోలేని స్థితిలో వున్నాయి. కొన్ని పంచాయతీలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించుకోలేని స్థితి నెలకొని వుంది. నియోజకవర్గంలోని ఎ.కొండూరు మండలంలో-2, జి.కొండూరు మండలములో-4, మైలవరం మండలంలో-3, పెనమలూరు మండలంలో-2, పెనుగంచిప్రోలు మండలంలో-3, వత్సవాయి మండలంలో-3, నందిగామ మండలంలో-1, జగ్గయ్యపేట మండలంలో-1, గంపలగూడెం మండలంలో-1, విస్సన్నపేట మండలంలో -4, తిరువూరు మండలంలో-1, చాట్రాయి మండలంలో-2 గ్రామాలలోని పంచాయితీలకు బిల్డింగ్స్ నిర్మించడానికి సహకారాన్ని అందించాను. విస్సన్నపేట మండల పరిషత్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా సహకారాన్ని యిచ్చాను.

**స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణం మరియు మహిళా మండలుల అభివృద్ధి:-**



వివిధ గ్రామాలలో పాఠశాలలకు భవనాలు లేక, ఉన్నచోట్ల శిధిలావస్థలో ఉన్న భవనాల పునర్నిర్మాణానికి నిధులు లేక, మరికొన్ని చోట్ల చుట్టూ ప్రహరీగోడలు లేక స్థలాక్రమణ జరుగుతూ ఉండగా వాటిని నివారించుటకు నా సహకారాన్నిచ్చాను. తిరువూరు డిగ్రీ కళాశాలలో సైన్సు విభాగం భవన నిర్మాణానికి, విద్యార్థినులకు టాయిలెట్ సౌకర్యం కల్పించడానికి, ఎ.కొండూరు మండలంలో-4, వీరులపాడు మండలంలో-1, కంచికచర్ల మండలంలో-1, మైలవరం మండలంలో-1, నందిగామ మండలంలో-1, పెనుగంచిప్రోలులో-2, జగ్గయ్యపేట మండలంలో-1, వత్సవాయి మండలంలో-1, చాట్రాయి మండలంలో-1 పాఠశాలలకు మరియు విజయవాడ నగరంలోని పటమట స్కూలు భవన నిర్మాణానికి నిధులను అందించాను. వీటితోపాటు వీరులపాడు, పెనుగంచిప్రోలు, ఉప్పులూరు మొదలగు గ్రామాలలో మహిళా మండలుల భవన నిర్మాణానికి, వాటి అభివృద్ధికి నా సహకారాన్నిచ్చాను.

### బ్రిడ్జీల నిర్మాణం:

నియోజకవర్గంలో గల అనేక కాలువలు, వాగులపై వంతెనలు, కాజ్‌వేలు లేక గ్రామీణ ప్రజలు నిత్యం బాధల ననుభవిస్తున్నారు. అందుచేత పెదపులిపాక, ఎనికేపాడు, కాసరనేనిపాలెం గ్రామాలలో కాల్వలపై వంతెనలకు, జూపూడి, కొటికలపూడి, మొర్సుమిల్లి, కుమ్మరకుంట్ల, ఆట్లప్రగడ, శివాపురం, తోటచర్ల, వెంకటాపురం, మాగల్లు గ్రామాలలో గల వాగులపై కాజ్‌వేల నిర్మాణమునకు నిధులను కేటాయించి, ప్రజలను ప్రోత్సహించి వారు ఉత్సాహవంతంగా కలిసికట్టుగా పనిచేసుకోవడానికి స్ఫూర్తినిచ్చాను.

### నీటిపంపుల విస్తరణ పథకం:

అనేక గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేక, ఉన్న గ్రామాలలో బలహీన వర్గాలకు చెందిన ప్రాంతాలకు పైపుల విస్తరణ లేక బాధపడుచుండగా, వారి బాధల నివారణకు నిధులను కేటాయించి వారి బాధలను కొంతమేరకు ఉపశమింపచేయటం జరిగింది. గంపలగూడెం మండలంలో-4, తిరువూరు మండలంలో-1, విస్సన్నపేట మండలంలో-3, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, వీరులపాడు మండలాలలోని ఒక్కొక్క గ్రామానికి నిధులనిచ్చి విస్తరణ చేయించడం జరిగింది.

### రోడ్ల నిర్మాణం:

గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి గ్రామానికి చక్కని రహదారి సౌకర్యం కల్పించి వారు పండించుచున్న పంటల ఎగుమతికి రాకపోకలకు అనువుగా ఉండటం కోసం 75 గ్రామాలకు రోడ్లను నిర్మింప చేయడానికి గాని, విస్తరింపచేయడానికిగాని, నా నిధుల నుండి కొంతమేరకు వాటికి కేటాయించి, గ్రామీణాభివృద్ధికి నావంతు కృషిని చేసాను. మునేరు పైన కీసర వద్ద ఉన్న బ్రిడ్జీలో కొంత భాగం దెబ్బతిని జాతీయ రహదారిలో రవాణాకు తీవ్రమైన ఆటంకం కలుగుతూ ఉందని ఈశ్వరరావు, రాఘవేంద్రరావు, బాబూరావు మున్నగు లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు చెప్పగా నాటి ఉపరితల రవాణా శాఖా మంత్రి జగదీష్ టైట్లర్ గారికి 12-7-1991న మరియు 27-10-1991న లేఖలు వ్రాసి సత్వరమే నూతన బ్రిడ్జీ నిర్మాణమునకు తగు చర్చలు తీసుకోవాలని కోరాను.

చాట్రాయి మండలంలో-2, వీరులపాడు మండలంలో-8, చందర్లపాడు మండలంలో-7, కంచికచర్ల మండలంలో-10, విస్సన్నపేట మండలంలో-1, గంపలగూడెం మండలంలో-2, పెనుగంచిప్రోలు మండలములో-9, మైలవరం మండలంలో-3, రెడ్డిగూడెం మండలంలో-3, ఎ.కొండూరు మండలంలో-1, జి. కొండూరు మండలంలో-1, వత్సవాయి మండలంలో-7, జగ్గయ్యపేట మండలంలో-1, ఇబ్రహీంపట్నం మండలంలో-1 పెనమలూరు మండలంలో-1, కంకిపాడు మండలంలో-1 గ్రామాలకు జిల్లా పరిషత్ ఛైర్మన్ కడియాల రాఘవరావు, వివిధ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, స్థానిక పంచాయతీలు, స్థానిక

శాసనసభ్యులు అందచేసిన నిధులకు నా యం.పి.ఎల్.ఎ.డి. నిధులను తోడు చేసి రోడ్ల నిర్మాణానికి, విస్తరణకు, మెరుగుదలకు కృషి చేశాను.

జగ్గయ్యపేటలో లారీలకు బస్‌స్టాండ్ కేటాయింపు అంశం లోనూ, ధనంబోడు వద్ద బౌద్ధ స్తూప ప్రదేశాన్ని అభివృద్ధి పరచడం, పెనుగంచిప్రోలు వద్ద మునేరు పైన కాజ్‌వే నిర్మించాలనే అంశాల గురించి నెట్టెం రఘురామ్ గారితో పాటు నా వంతు కృషి కూడా కొంతమేరకు ఉంది.

**ఆరోగ్యసంరక్షణ:**

విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఒక బ్లాకు నిర్మాణమునకు నిధులనందించాను. గంపలగూడెం మండలం ఊటుకూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి సల్పటమేగాక నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి కొంత సహకారాన్ని యిచ్చాను.

**క్రీడల అభివృద్ధి:**

విజయవాడలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, త్యాగధనుడు అయ్యదేవర కాళేశ్వరరావు, ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు, సి.కె. నాయుడు గార్ల పేర రెండు గ్యాలరీల నిర్మాణానికి రూ.10 లక్షలు, వెటర్నరీ కాలనీలో మినీ స్టేడియంకు రూ.1.50 లక్షలు, ఆర్.టి.సి. కాలనీ ఫన్ టైమ్స్ క్లబ్‌లోని ఇండోర్ స్టేడియంలో జిమ్ ఏర్పాటుకు రూ.1.35 లక్షలను ఎమ్.పి.లాడ్స్ నుండి అందించాను.



1993 మే 2వ తేదీన విజయవాడ ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో అంతర్జాతీయ కబడ్డీ పోటీలను నిర్వహించే సందర్భంలో దూరదర్శన్ వారిని ఒప్పించి లైవ్ టెలీకాస్ట్ ఇప్పించాను. కబడ్డీ అంటే ప్రాణం ఇచ్చే కె.పి. రావు, భారత కబడ్డీ సంఘ కార్యదర్శి ఎ.కె. సహ గార్లు ఈ పోటీలను నిర్వహించగా పాతూరి రామారావు గారు స్పాన్సర్ చేసారు. ఆ దరిమిలానే కబడ్డీ పోటీ జరిగింది. జపాన్‌లో నిర్వహించబడిన 1994 ఆసియా క్రీడల జాబితాలోకి కబడ్డీ చేర్చబడటం మాకందరికీ సంతోషాన్ని కలిగించింది.

**సాంస్కృతిక రంగం:-**

ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్థలమును కొంత ఎ.పి. హౌసింగ్ బోర్డు వారికి యిచ్చి నిధులను రాబట్టి సంగీత, నృత్య కళాశాల భవనాలను నిర్మింపజేయడానికి ప్రభుత్వముపై ఒత్తిడి తేవడంలో నావంతు కృషి సల్పాను. విజయవాడ నగర మేయర్, పురప్రముఖులు, సంగీత విద్వాంసులతో సమావేశాలను నిర్వహించడం జరిగింది. అంతేకాక భారతదేశంలో సంగీత ప్రపంచంలో మనకొక ప్రత్యేక స్థానం కల్పించిన

ద్వారం వెంకటస్వామి నాయుడు పేరు మీద బెంగుళూరులో చౌడయ్య మెమోరియల్ హాల్ తరహాలో బహు సుందరమైన ఆడిటోరియం నిర్మాణానికి నా నియోజకవర్గ అభివృద్ధి నిధులను కొంత మేరకు కేటాయించటమే కాక కొందరు వదాన్యుల నుండి సహకారము కోసం వాగ్దానం తీసుకోవడం జరిగింది. అయితే ఈ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించబడిన స్థలం దాదాపు 9 అడుగుల లోతున ఉండటం, విజయవాడ నగర గార్బేజీని అందులో డంప్ చేయడం వలన అనుకున్న కార్యక్రమం ముందుకు సాగలేదు.

**టెలికాం సౌకర్యాల విస్తరణ :**

నియోజకవర్గంలో టెలికాం వ్యవస్థకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని, కంచికచర్లలో టెలిఫోన్ ఎక్చేంజ్ బిల్డింగ్ నిర్మాణం చేయించాలని డి.యం. టెలికాం గోవర్ధన్ గారిని కోరాను. జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల, మైలవరం, తిరువూరు, గంపలగూడెం టెలిఫోన్ ఎక్చేంజిలలో పాత స్ట్రోజర్ ఎక్విప్‌మెంట్లను మార్చి ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్లను ఏర్పర్చాలని నాటి టెలికాం మంత్రి పి.వి. రంగయ్య నాయుడు గారిని కోరాను. నూతన టెలికాం పాలసీ గురించి నాటి ప్రధానమంత్రి పి.వి. నరసింహాగారికి 4–8–1994న లేఖ వ్రాశాను.

**ఎంతో సంతృప్తినిచ్చిన యం.పి.ఎల్.ఎ.డి:**

వివిధ స్థాయిలలో ప్రజా ప్రతినిధులను, ప్రజలను భాగస్వాములుగా చేయగల్గినందువలన పైన పేర్కొన్న పనులన్నింటినీ ఆ సంవత్సరమే చక్కగా పూర్తిచేయగలిగామనే సంతృప్తి వుంది. భారతదేశం మొత్తంమీద ఆ నాటికి గానీ, యిప్పుడు సంవత్సరానికి రూ.5 కోట్లు లభించుతూవున్నా ఐదేండ్లలో నైనా నేను ఏడాదిలో చేయించగల్గిన పనులలో సగం పనులను కూడా చేయించలేని పరిస్థితి కన్పిస్తూ వుంది. ఇందుకు ప్రధానకారణం లబ్ధిదారులను, స్థానిక సంస్థలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయకపోతూ వుండటమే.

★★★




# రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా...

మన రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయాన్ని కొనసాగించడానికి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నన్ను చంద్రబాబు ప్రభుత్వం నియమించింది. పది సంవత్సరాల పాటు లోక్‌సభలో చురుగ్గా పాల్గొని వుండడం, ప్రజల సమస్యల విషయంలో తరచుగా మంత్రుల్ని కలసి వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి కారణాల వల్లను, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారి దీక్షాదక్షతలు, గౌరవం వంటి కారణాల వల్ల కేంద్ర మంత్రుల నుంచి చాలా అంశాల్లో అనుకూలంగా స్పందన వస్తూ వుండేది.



కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోగానీ, అనంతరం వాజ్‌పేయిగారి ప్రభుత్వంగానీ ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వాన్ని అభిమానిస్తూ, సహకారాన్ని అందిస్తూవచ్చారు. కొన్ని సందర్భాల్లో అంతకుముందు కేంద్రం తీసుకున్న నిర్ణయాల విషయంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లేఖలు రాయడం, ఢిల్లీ వచ్చినప్పుడు మంత్రుల్ని కలవడం, వారితోపాటు నేను ఉంటూ ఆ సమస్యల్ని విడవకుండా ఫాలోఅప్ చేయడంవల్ల అనేక విషయాల్లో మన రాష్ట్రానికి ఉపయోగం చేకూరింది. నాటి స్పీకర్ జి.ఎమ్.సి. బాలయోగి, కె.ఎర్రన్నాయుడు, ఏ.పి. భవన్‌లో జాయింట్ కమీషనర్ ఎస్.కె. జోషి, ఎ.ఎ. రావు, కె.ఎస్.బోస్, కె.వి. సురేష్‌లు నాకు ఎంతో సహకారాన్ని అందించారు.

### ఇన్ఫర్మేషన్ – కమ్యూనికేషన్ టెక్నాలజీ విప్లవాన్ని భారత్ అందుకోవాలి:



నాటి ప్రధాని వాజ్‌పేయి గారిని సి.ఎమ్.చంద్రబాబు నాయుడు గారు, నేను కలిసినప్పుడు లోగడ భారత దేశం పారిశ్రామిక విప్లవాన్ని అందిపుచ్చుకోలేక పోయిందని, ఇప్పుడు ఇన్‌ఫర్మేషన్–కమ్యునికేషన్ టెక్నాలజీ విప్లవాన్ని జారవిడుచుకోకూడదని ప్రధాన మంత్రి గారికి చెప్పగా కేంద్ర మంత్రి జస్వంత్ సింగ్ కన్వీనర్‌గా, చంద్రబాబు నాయుడు కో కన్వీనర్‌గా ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసారు. ఆ కమిటీ ఆ రంగమునకు చెందిన ప్రముఖులందరితో చర్చించి చక్కని నివేదికను ఇవ్వగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించి ఐ.టి. పాలసీని రూపొందించింది. మన రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఐ.టి.

సంస్థలను ఆహ్వానించి, వారికి అవసరమైన మేరకు భూములు ఇచ్చి సైబరాబాద్ - ఫైనాన్షియల్ సిటీ అభివృద్ధి అయ్యేందుకు దోహదం చేసారు. అప్పట్లో వై.టు.కె. సమస్యవలన అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ మున్నగు దేశాలు మన దేశంలో ఐ.టి. రంగ అభివృద్ధికి తోడ్పడ్డాయి.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్‌లోనే ఏర్పాటు చెయ్యటానికి కనీసం పదివేల చదరపు అడుగుల కార్యాలయ భవన సముదాయం, నాలుగు రెసిడెన్షియల్ క్వార్టర్స్ (స్టాఫ్ కోసం) అవసరమని యు.జి.సి నుంచి అందుకున్న సమాచారాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి దృష్టికి తీసుకువెళ్ళి, అందుకు అవసరమైన చర్యలు తీసుకునేటట్లు చేశాను.

కేంద్రప్రభుత్వంలో వివిధ శాఖల వద్ద అమలుచేయ సంకల్పించిన పథకాలద్వారా మన రాష్ట్రానికి అదనంగా నిధులు రాబడుతూ ఆయా పథకాలద్వారా రాష్ట్రాభివృద్ధికి, ప్రజల ప్రగతికి దోహదపడేటట్లుగా న్యూఢిల్లీ సమాచారాన్ని రాష్ట్రప్రభుత్వానికి తెలియపరచి, అక్కడినుంచి ప్రతిపాదనలు కేంద్రప్రభుత్వ శాఖలకు వచ్చేటట్లుగా నావంతు కృషి చేశాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద టెయిల్‌పాండ్ డ్యామ్ నిర్మాణం చేసి, అక్కడినుంచి నీటిని తిరిగి సాగర్ రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేసే సందర్భంలో రాజీవ్‌గాంధీ వైల్డ్‌లైఫ్ శాంచ్యోరీకి చెందిన 81 హెక్టార్ల విస్తీర్ణానికి అనుమతి ఇవ్వాల్సిందని నాటి ప్రధాని వాజ్‌పేయిగారిని, పర్యావరణ, అటవీశాఖలమంత్రి సురేష్‌ప్రభుగారిని కోరాను.

చెన్నై నుంచి ఆవడి, తిరువళ్లూర్, తిరుత్తణి, నగరి, రేణిగుంట రహదారిని జాతీయ రహదారిగా తీసుకోవాలని ఉపరితల రవాణాశాఖ మంత్రి తంబిదొరై గారిని కోరాను.

చర్ల నుంచి గోదావరి నదిపైన రాజమండ్రి వరకు కాకినాడ - చెన్నై కాలువను, గోదావరి, కృష్ణా (బకింగ్‌హామ్) కెనాల్‌ను అభివృద్ధి చెయ్యాలని కోరాను.

విశాఖపట్నం పోర్టులో ఎ.పి.ఎస్.ఇ.బి., హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంయుక్తంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల రిఫైనరీ రెసిడ్యూ బేస్డ్ పవర్‌ప్లాంటుకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం.

**రైల్వే సంబంధిత సమస్యలు:**



నితీష్‌కుమార్ రైల్వేమంత్రిగా ఉండగా కొవ్వూరు-భద్రాచలం రైల్వేలైనును నిర్మించాలని, ముత్కేరీ నుంచి నిజామాబాద్ రైల్వేలైనును బ్రాడ్‌గేజిగా అభివృద్ధిచెయ్యాలని, పెద్దపల్లి-కరీంనగర్-నిజామాబాద్ నూతన రైల్వేలైన్ నిర్మాణాన్ని త్వరితంగా పూర్తిచెయ్యాలని, రేణిగుంటనుంచి తిరుపతికి రైల్వేలైనును ప్రయాణికుల సౌకర్యార్థం డబ్లింగ్ చెయ్యాలని, హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాల సబర్బన్ రైల్వేసర్వీసును విస్తృతపరచాలని, గద్వాల్ నుంచి


రాయచూరుకు నూతన రైల్వేలైనును వెయ్యాలని, ధర్మవరం నుంచి పాకాలకు మీటర్‌గేజిగా ఉన్న లైనును బ్రాడ్‌గేజిగా మార్చడంవల్ల ఎంతగానో ఉపయోగంగా ఉం టుందని 1998 మే 13వ తేదీన నేను, పార్లమెంటరీపార్టీ నాయకుడుగావున్న ఎర్రన్నాయుడుగారు, ఎం.పి. పైడితల్లి నాయుడు, స్పెషలాఫీసర్ ఎ.ఎ. రావు కలసి రైల్వేమంత్రి నితీష్‌కుమార్ గారితో సంప్రదించాం. మన రాష్ట్రానికి సంబంధించి రైల్వేశాఖలో పెండింగ్‌లోవున్న సమస్యల గురించి వివరంగా చర్చించాం. వైజాగ్‌నుంచి బెంగుళూరుకు ఒక ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడానికి, హౌరా – మద్రాసు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు, ఇంకా హౌరా–మద్రాసు మెయిల్‌కు మూడు అదనపు బోగీల్ని కలపడానికి రైల్వే అధికారులు అంగీకరించారు. కుప్పం వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణానికి, పెద్దపల్లి–కరీంనగర్ రైల్వేలైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు, కాట్పాడి–పాకాల లైనును అభివృద్ధి చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. కుప్పం వద్ద లాల్‌బాగ్ ఎక్స్‌ప్రెస్‌ను నిలపడానికి, నౌపడా – గున్‌పూర్ లైనును అభివృద్ధి చెయ్యడానికి కూడా అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిని లభింపజేస్తే బాలయోగిగారు కోరుతూవున్న కాకినాడ–కోటిపల్లి లైనును పునరుద్ధరిస్తామని నితీష్‌కుమార్ హామీ ఇచ్చారు.

### కష్టాల కడలి నుండి బయటపడ్డ విశాఖ ఉక్కు



నేను, పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఎర్రన్నాయుడుగారు 1998 మే3న ఉక్కుశాఖ మంత్రి నవీన్ పట్నాయక్‌గారిని కలసి విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీకి గతంలో కేంద్ర ప్రభుత్వం అందించిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపైన వడ్డీని మాఫీ చేసి బి.ఐ.ఎఫ్.ఆర్. వద్దకు వెళ్ళకుండా తప్పించాలని, రెండవ స్టీల్ మెల్టింగ్ షాపును ఏర్పాటు చేసి స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని కోరాం. దానిపైన నవీన్ పట్నాయక్‌గారు ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడి, తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఉక్కు ఫ్యాక్టరీ కింద ఉన్న భూమిలో 1100 ఎకరాలను గంగవరం మైనర్‌పోర్టు అభివృద్ధికి కేటాయించాలని కోరాం. నవీన్ పట్నాయక్‌గారు 1998 ఆగస్టు 11న జవాబు రాస్తూ, రూ.1333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చినట్లు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ సమగ్ర అభివృద్ధి పథకాన్ని రూపొందించడానికి కన్సల్టెంటును ఏర్పాటుచేసినట్లు తెలియజేశారు.

### పత్తిరైతులకు ఎక్స్‌గ్రేషియో :



రాష్ట్రంలో పత్తిపంట కరవువల్ల, దుర్భిక్షంవల్ల, చీడపీడల కారణంగా దెబ్బతినడం, గిట్టుబాటుధరలు లేకపోవడం, అప్పుల భారంవల్ల ఎంతోమంది రైతులు 1997వ సంవత్సరంలో ఆత్మహత్యలు చేసుకోవడం ప్రారంభమయ్యింది. మన రాష్ట్రప్రభుత్వం నేరుగా ఇటువంటి దురదృష్టకర పరిస్థితికి కారణం కాకపోయినప్పటికీ రైతుల సంక్షేమంకోసం కట్టుబడివున్న ప్రభుత్వం కనుక ఆత్మహత్యలకు

పాల్పడిన రైతు కుటుంబాలకు సహాయం చేయడం సముచితంగా ఉంటుందని 1997 డిసెంబర్ 20న పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఫారం ఫౌండేషన్ డైరెక్టర్ చెంగలరెడ్డి లేఖను కూడా జతపరచి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి పంపించాం. కేంద్రప్రభుత్వం 50 వేల రూపాయలు, రాష్ట్రప్రభుత్వం 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహకారాన్ని అందించడమేగాక ఋణభారాన్ని వాయిదా వేయించడం జరిగింది. చీడపీడలవల్ల చేకూరిన నష్టం కూడా ప్రకృతి వైపరీత్యాలవల్ల సంభవించే నష్టం మాదిరిగానే పంటల బీమా కింద పరిహారం పొందడానికి అర్హత కలిగేవిధంగా కృషిచేయడం జరిగింది.

హైదరాబాద్‌కు సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుకు అవసరమయిన భూమిని సమకూర్చివున్నందువల్ల 'నేషనల్ రీసెర్చి సెంటర్ ఆన్ మీట్'ను వెంటనే ఏర్పరచాలని వ్యవసాయశాఖ మంత్రి సోంపాల్‌గారిని అభ్యర్థించాను.

ఆలిండియా రేడియోలోనూ, దూరదర్శన్ కేంద్రంలోనూ వ్యవసాయరంగానికి సంబంధించిన కార్యక్రమాల్ని రూపొందించడానికి వ్యవసాయశాస్త్రంలో డిగ్రీగానీ, డిప్లమోగానీ చేసినవారిని నియమించాలని కోరగా, సమాచార, ప్రసారాలశాఖ సహాయమంత్రిగా ఉన్న ముక్తియార్ అబ్బాస్ నక్వీ కొంతకాలంగా యు.పి.ఎస్.సి. ద్వారా ఫారమ్ రేడియో ఆఫీసర్స్ కేడర్‌కు సంబంధించి రిక్రూట్‌మెంటు జరగలేదని, అందువల్ల కొరతవున్న మాట వాస్తవమేనని అంగీకరిస్తూ, ప్రసారభారతి ఈ విషయమై చర్యలు చేపట్టే సమయంలో నేను చేసిన సూచనను పరిగణనలోకి తీసుకుంటుందని 1998 అక్టోబర్ 27న తెలియపరిచారు.


నెల్లూరు సమీపంలో ఇఫ్‌కో వారి చేత నిర్మించ తలపెట్టిన యూరియా ఫర్టిలైజర్ ప్రాజెక్ట్‌కు పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ బోర్డు నుంచి త్వరగా క్లియరెన్స్ ఇవ్వాలని 30 ఏప్రిల్ 1998న ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి సూర్జిత్‌సింగ్ బర్నాలా గారిని కోరాను. నూతనంగా దేశంలోపల ఎరువుల ఉత్పత్తిని పెంచడానికి తీసుకోవలసిన విధాన పరమైన చర్యలు రూపొందించిన దరిమిలా ఈ అంశంపైన తగిన చర్యలు తీసుకుంటామని 1998 జూలై 22న జాయింట్ సెక్రటరీ ఫర్టిలైజర్స్ కె.కె. జైస్వాల్ తెలియజేశారు. దాదాపు 25 సంవత్సరాలు గడచిపోతున్నప్పటికీ ఈనాటికి నెల్లూరు సమీపంలో ఇఫ్కో యూరియా ప్లాంట్ రాకపోవడం భారత వ్యవసాయ రంగ అవసరాలపట్ల కేంద్రంలోని పాలకుల నిర్లక్ష్య వైఖరికి ప్రబల తార్కాణం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సేకరించిన ధాన్యం / బియ్యానికి గోధుమ సేకరణకు ఇస్తూవున్న మాదిరిగా బోనస్‌ను ఇవ్వాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి బర్నాలాగారిని కలసి విజ్ఞప్తి చేశాను.

1966 సీడ్‌బిల్లు (విత్తనచట్టం) రైతుల ప్రయోజనాల్ని పరిరక్షించడానికి అనుగుణంగా లేదని, డాక్టర్ ఎం.వి.రావు కమిటీ సిఫార్సులను దృష్టిలో వుంచుకుని సీడ్‌యాక్టుకు సవరణలు తీసుకురావాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం కోరుతున్న విషయాన్ని, 1968 ఇన్‌సెక్టిసైడ్ యాక్టుకు సవరణలు తీసుకురావాల్సిన ఆవశ్యకతను 1998

జూలై 20న వ్యవసాయశాఖ మంత్రి సోంపాల్‌ను కలసి చర్చించాను. వ్యవసాయరంగంలో ఉపయోగించే వ్యవసాయ పరికరాలపై దిగుమతి సుంకాన్ని ముఖ్యంగా చెరకు నరికే యంత్రాలపై దిగుమతి సుంకాన్ని బాగా తగ్గించి వాటి ధరలు రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయిగారిని కోరాను. వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి కె.ఎల్. చడ్డాగారు ఈ అంశాన్ని వ్యవసాయశాఖతో చర్చించి షుగర్‌కేన్ హార్వెస్టర్ పైన దిగుమతి సుంకాన్ని 25 శాతానికి తగ్గించాలని ఆర్థికమంత్రిత్వశాఖ రాసినట్లుగా 1997 మార్చి 21న నాకు తెలియపరిచారు.

పొగాకు రైతులకు సంబంధించిన సమస్యలపైన చంద్రబాబునాయుడుగారు రాసిన లేఖను జతపరుస్తూ సత్వరమే దానిపైన చర్యలు తీసుకోవాలని నాటి వాణిజ్యశాఖ మంత్రి రామకృష్ణ హెగ్డే గారిని కోరాను.

నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లో రైతులకు మేలు కలిగేలా ప్రీమియం భారం తగ్గించాలని, పంటనూర్పిడి వరకు బీమాపథకం వర్తించాలని, ఇంకా ఇటువంటి అనేక సూచనలతో వ్యవసాయమంత్రి సోంపాల్‌గారిని 1999 జూలై 2న కోరడం జరిగింది.




మనదేశం ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో 5వ స్థానంలోను, బ్రాయిలర్ కోడిమాంసం ఉత్పత్తిలో 22వ స్థానంలో ఉన్నప్పటికీ, తలసరి గుడ్ల వినియోగం సాలుకు 60, కోడిమాంసం వినియోగం చాలా తక్కువ ఉండి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి (ఐ.సి.ఎం.ఆర్) పేర్కొన్న సంవత్సరానికి 180 గుడ్లు, 11 కేజీల మాంసం కాగా, పౌల్ట్రీరంగాన్ని బాగా పోత్సహించాల్సిన ఆవశ్యకత దృష్ట్యా ప్రీమియం ఫ్రాంచైజ్ ఫర్టైల్ కోడిగుడ్లను దిగుమతి చేసుకోవడానికి వెస్టర్న్ హేచరీస్ వారికి దిగుమతి లైసెన్సును మంజూరు చేయవలసిందిగా సోంపాల్‌గారిని కోరాను.

కడపజిల్లాలోని మైదుకూరు, కర్నూలు జిల్లాలోని చాగలమర్రి ప్రాంతాల్లో రైతాంగం పండించే కె.పి. ఉల్లి పాయల్ని 'నాఫెడ్' ద్వారా కొనుగోలు చేయించి, ఎగుమతి చేసి రైతుల్ని ఆదుకోవాలని 1998 డిసెంబర్ 28న సోంపాల్‌గారికి విజ్ఞప్తి చేశాను.

**పాడిపరిశ్రమకు కావలసిన మొలాసిస్‌పై డ్యూటీ తీసేయండి:**

ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ పదిలక్షలమంది సభ్యులతో మనదేశంలోనే రెండవ అతిపెద్ద సంస్థ. పాలను ఆరునెలల వరకు నిల్వ ఉంచి వాటిని ఈశాన్య ప్రాంతాలకు, సైన్యం అవసరాలకు అందించడానికి, విదేశాలకు ఎగుమతి చేయడానికి హెచ్.పి.ఎస్.టి. స్టెబిలైజర్, ప్యాకింగ్ ప్లాంటును ఇండోఫ్రెంచ్ ప్రొటోకాల్ కింద ప్రత్యేకమైన విషయంగా పరిగణించి దిగుమతి సుంకాన్ని మినహాయించి ఈ పరికరాల్ని దిగుమతి చేసుకోవడానికి వీలు కలిగించాలని ఆర్థికమంత్రి జస్వంత్‌సిన్హాగారిని 1998 మార్చి 26న కోరాను. డెయిరీ రంగాన్ని ప్రోత్సహించడంకోసం పశువుల దాణాలో ఉపయోగించే మొలాసిస్‌పైన ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఇవ్వాలని జస్వంత్ సిన్హాగారిని కోరాను.

హనుమాన్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీవారు రైతులకు సరఫరా చేసిన చెరకుకు పైకం చెల్లించడానికి 1999 ఏప్రిల్, మే నెలల్లో విడుదల చేయాల్సిన పంచదారకు తోడు అదనంగా రెండు వేల టన్నుల పంచదారను అమ్ముకునేందుకు అనుమతినివ్వాలని, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి బర్నాలాగారిని 1999 మార్చి 10న కలసి అభ్యర్థించాను.



మామిడిపండ్ల ఉత్పత్తిలో భారతదేశానిదే మొట్టమొదటి స్థానం. మనదేశం నుంచి యు.కె. యూరప్, దూరప్రాచ్య, గల్ఫ్ దేశాలకు మన మామిడిపండ్లను ఎక్కువ రోజులు నిల్వ ఉండే విధంగా చేయడానికి అవసరమయ్యే ఇథలిన్ అబ్జార్బెంట్ ప్యాడ్స్, హైటెక్ ఫ్రూట్‌కోటింగ్స్, కంట్రోల్డ్ ఎట్మాస్పెరిక్ రీఫర్స్‌లకు అయ్యే వ్యయంలో 50 శాతాన్ని సబ్సిడీగా ఇచ్చి, మామిడిపండ్ల ఎగుమతికి ఇతోధికంగా మద్దతునివ్వాలని కోరాను. ఈ పండ్ల ఎగుమతి విషయంలో నిల్వ ఉండే కాలం పొడగించబడడానికి కంట్రోల్డ్ ఎట్మాస్ఫిరిక్ రీఫర్స్‌ను వినియోగించడానికి రైతులకు సబ్సిడీని అందించాలని వాణిజ్య శాఖ మంత్రి రామకృష్ణ హెగ్డే గారిని 98 జూన్ 12న కోరాను.

ఎగుమతులను ప్రోత్సహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలను కూడా ఇన్‌వాల్వ్ చేసేవిధంగా అదనపు ఎగుమతులలో 20శాతాన్ని రాష్ట్రాలకు అందించే విధంగా న్యూ ఎగ్జిమ్ పాలసీలో పొందుపరిస్తే బాగుంటుందని రామకృష్ణ హెగ్డే గారికి విజ్ఞప్తి చేశాను.

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో కోల్డ్ స్టోరేజ్ మున్నగు ఇతర వసతులు సమకూర్చే అంశం, శంషాబాద్ వద్ద ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి, తాడేపల్లిగూడెం వద్ద ఒక కోటి రూపాయలు రక్షణ శాఖకు ఇచ్చి కొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం, తిరుపతిలో మంజూరు అయిన పాస్‌పోర్ట్ ఆఫీసు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని చూపడం, నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ డ్యామ్ నిర్మాణం విషయంలో వైల్డ్ లైఫ్ కమిటీనుంచి అనుమతి పొందడానికి గానూ ప్రధానమంత్రికి లేఖ రాయవలసిన ఆవశ్యకత, గంగవరం మైనర్ పోర్టు అభివృద్ధి కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ వారికిచ్చిన భూమిలో 1100 ఎకరాలు తీసుకునే నిమిత్తం విశాఖపట్నం నగరానికి సమీపంలో నాలుగువందల ఎకరాలు స్టీల్ ప్లాంట్ వారికి ఇవ్వాల్సిన అంశాలపైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిని 1999 ఏప్రియల్ 13న హైదరాబాదులో కలసి కోరడం జరిగింది.

విజయవాడ యస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ కాలేజీలో జూనియర్ ఇంటర్‌మీడియట్‌లో ఉర్దూ మీడియం తరగతులు మంజూరు చెయ్యాలని 1999 ఏప్రియల్ 4న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిని కోరాను.

వ్యవసాయ ఉత్పాదకాల ధరలు చాలా ఎక్కువగా పెరిగినందువల్ల కేంద్రప్రభుత్వం ప్రకటించిన యమ్.యస్.పి. పైన క్వింటాల్ ధాన్యానికి 60రూపాయలు బోనస్‌గా ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు కోరిన అంశాన్ని 1998 మే 13న ప్రధానమంత్రి వాజ్‌పేయిగారికి విజ్ఞప్తి చేశాను.

మన రాష్ట్రానికి సంబంధించిన కొన్నిఅంశాలపై చర్చించడానికి 5 ఆగష్టు 98న కేంద్ర ఎన్విరాన్‌మెంట్, అండ్ ఫారెస్ట్ మినిష్టర్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఇతర పనుల ఒత్తిడివల్ల ముఖ్యమంత్రిగారు రాలేని పరిస్థితుల్లో నేను ఆ సమావేశంలో పాల్గొని ఫారెస్ట్ క్లియరెన్స్‌కు సంబంధించిన అంశాలపై చర్చించాం.



రాజమండ్రి సమీపంలో అప్పటి లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సి.బాలయోగి గారి చొరవవల్ల ప్రాంతీయ కార్యాలయ భవన నిర్మాణం ప్లింత్ దశ వరకు వచ్చివున్నదని, దానికి అవసరమైన నిధులు మంజూరు చేసి త్వరితంగా ఆ భవన నిర్మాణాన్ని పూర్తిచేయడానికి తగిన చర్యలుతీసుకోవాలని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి రామమూర్తిగారిని కోరాను.

చర్ల–రాజమండ్రి, కాకినాడ–చెన్నైలను జాతీయ జలమార్గంగా తీసుకోవలసిన ఆవశ్యకతను గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని 1996 ఫిబ్రవరి 20న కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ దీనిపైన త్వరగా నిర్ణయం తీసుకోవలసిందిగా 1998 అక్టోబరు 9న కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి తంబిదురైగారికి విజ్ఞప్తి చేశాను.

1. కేంద్రీకృత స్పాన్సర్డ్ స్కీమ్‌కు ప్రాథమిక విద్యను కూడా చేర్చాలన్న విషయంలోనూ, 2. మంచినీటి సరఫరాకు విడుదలచేసే నిధుల విషయంలో నార్మెటివ్ అప్రోచ్ నుంచి పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ క్రైటీరియాను ఆధారంగా చేసుకోవడం, 3. రాష్ట్ర ప్రభుత్వాలకు లక్డావాలా మెథడాలజీని అనుసరించడంవల్ల నిధుల పంపిణీలో రాష్ట్రాలకు చేకూరే నష్టాన్ని బాగా తగ్గించే విధానాన్ని ఆమోదించడం, 4. బి.ఐ.ఎఫ్.ఆర్.కు వెళ్ళకుండా విశాఖపట్నం స్టీలుప్లాంటుకు సహాయంచేయడం, 5. అత్యంత గడ్డుస్థితిలోఉన్న సింగరేణి కాలరీస్ సంస్థకు ఉన్న 633 కోట్ల రూపాయల బకాయిని సింగరేణి కాలరీస్‌కు ప్రయోజనకరంగా ఉండేవిధంగా మారటోరియం ప్రకటింపచేయడం, 6. నెల్లూరులో ఇఫ్కో ఫెర్టిలైజర్ ప్లాంటు స్థాపనకు అంగీకరింపజేయడం, 7. విశాఖపట్నంలోని ఎన్.టి.పి.సి.ప్లాంటులో ఉత్పత్తయ్యే విద్యుత్తు మొత్తాన్ని మన రాష్ట్రానికే కేటాయించడం, 8. నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ స్కీము విషయంలో పర్యావరణశాఖ పున:పరిశీలనకు అంగీకరింపజేయడం,

ఇవిగాక 1. పులిచింతల ప్రాజెక్టు, కృష్ణాడెల్టా ఆధునీకరణ, భీమా ఎత్తిపోతల పథకం, ఎస్.ఆర్.ఎస్.పి. రెండవదశ, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ పథకాలకు టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్‌లు సాధించడం జరిగింది. 2. 1971 ఇన్‌సెక్టిసైడ్ రూల్స్ సవరించబడడం వల్ల చీడపీడలవల్ల కలిగే నష్టాన్ని ప్రకృతి వైపరీత్యంగా అంగీకరింపజేయడం, 3. తీవ్రమైన రుణభారంతో కుంగిపోతూవున్న రైతుల రుణగ్రస్తత అంశాన్ని లోతుగా అధ్యయనం చేయడానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేయడానికి అంగీకరింపజేయడం, 4. పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని విస్తరింపజేయడం. 5. 23 వేస్ట్‌లాండ్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులు, 896 వాటర్‌షెడ్ ప్రాజెక్టులు మన రాష్ట్రానికి మంజూరుచేయించడం. 6. కొత్తగా 50వేల

డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేయించడం, 7. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి అంతకుముందున్న 2945 కిలోమీటర్ల జాతీయ రహదార్లకు అదనంగా 1034 కిలోమీటర్ల నిడివిగల అయిదు జాతీయ రహదార్లను మన రాష్ట్రానికి మంజూరు చేయించడం, 8. గద్వాల్–రాయచూర్, నంద్యాల–ఎర్రగుంట్ల, కాకినాడ–పిఠాపురం కొత్త రైల్వేలైన్లు అనేకచోట్ల రైల్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయి. 9. వైజాగ్ – బెంగుళూరు, తెనాలి – హైదరాబాద్, న్యూఢిల్లీ – సికిందరాబాద్ రాజధాని, రాజమండ్రి – సికిందరాబాద్ శతాబ్ది రైళ్ళు ప్రవేశపెట్టబడ్డాయి. 10. హైదరాబాద్ సమీపాన ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మించబడడానికి, తిరుపతి, విజయవాడ, వైజాగ్ ఎయిర్‌పోర్టులను అప్‌గ్రేడ్ చేయడానికి నిర్ణయం తీసుకోబడింది. 11. ఆధునికీకరించబడిన హైదరాబాద్ డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టబడింది. 12. గ్రామీణ పేద మహిళలకు 10 లక్షల ఎల్.పి.జి గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి. 13. వైజాగ్ స్టీలుప్లాంటువద్ద అదనంగా ఉన్న భూమిని గంగవరం పోర్టు అభివృద్ధికి కేటాయించారు. 14. ఐ.డి.పి.ఎల్. రివైవల్ ప్లాను పరిశీలనకు తీసుకోబడింది. 15. స్వర్ణమసూరి ధాన్యం రకాన్ని ఫైన్ వెరైటీగా ప్రకటింపచేయడం, 16. రాష్ట్రంలో వరదలు, అధికవర్షాలు సంభవించినప్పుడు ధాన్యం/బియ్యం సేకరణ ప్రమాణాల్ని సడలింపజేయడం, 17. రాష్ట్ర అవసరాలకు సరిపడా ఎరువుల్ని కేంద్రంనుంచి పొందడం,18. కె.పి.ఉల్లిపాయల్ని కొలుగోలు చేయించడం, 19. ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ పథకం కింద 1300 కోట్ల రూపాయల నిధులు పంచడం, 20. సంవత్సరానికి 150 కోట్ల రూపాయలు అదనంగా గ్రామీణాభివృద్ధి కోసం సాధించడం మొదలైన అనేక అంశాల్లో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరింది.

### గుర్విందపల్లి, లంకపల్లి గ్రామాల వద్ద కె.ఇ.బి. కెనాల్‌పై వంతెనలు



ఇరిగేషన్ శాఖమంత్రిగా వున్న తుమ్మల నాగేశ్వరరావు గారికి చెప్పి కె.ఇ.బి. కెనాల్ పైన గుర్విందపల్లి, లంకపల్లి గ్రామాల వద్ద ప్రభుత్వ నిధులతోనే వంతెనలను నిర్మింపజేయడం జరిగింది. తుమ్మల నాగేశ్వరరావు, నేను మరియు స్థానిక శాసనసభ్యుడు అన్నే బాబూరావు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నాం.

★★★



# వ్యవసాయ మంత్రిగా చేపట్టిన కార్యక్రమాలు

**విత్తన అవగాహన ఒప్పందం:**



వ్యవసాయ రంగం పట్ల ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన కలిగిన అజయ్ కల్లాం వ్యవసాయ కమీషనర్‌గా ఉన్నపుడు విత్తన కంపెనీలతో చర్చించి వారిని ఒప్పించి విత్తన అవగాహనా ఒప్పందాన్ని రూపొందించారు. విత్తన కంపెనీలు సరఫరా చేసిన విత్తనాలలో నాణ్యత లోపించి, పంట నష్టం చేకూరిన సందర్భాలలో, ఈ విత్తన అవగాహనా ఒప్పందాన్ని అనుసరించి రైతులకు నష్టపరిహారాన్ని యిప్పించగలిగాము. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఏక్సిల్ కంపెనీ వారు సరఫరా చేసిన ప్రత్తి విత్తనాల వల్ల సరైన దిగుబడి రాక రైతులు ఫిర్యాదులు చేసిన సందర్భంలో వ్యవసాయ శాఖ ఉద్యోగి, రెవిన్యూ ఉద్యోగి, చేను ఆసామి, కంపెనీ ప్రతినిధి నలుగురూ ఉండి పంట నష్టం అంచనావేసే విధంగా పకడ్బందీగా రికార్డు తయారుచేయించాము. కంపెనీ వారితో మాట్లాడి, దేశంలోనే ఎక్కడా జరుగని విధంగా 2 కోట్ల రూపాయల నష్ట పరిహారాన్ని రైతులకు యిప్పించాము.

**వ్యవసాయ విస్తరణ:**

సమర్ధవంతంగా వున్న సిబ్బందితోనే వ్యవసాయ విస్తరణను కొనసాగించడానికి "పొలంబడి" కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించాం. తేజ టి.వి.లో ప్రతిరోజు ఒక గంట వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు సమాచారం అందించడానికి, రైతుల నుంచి సలహాలు స్వీకరించి వారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడానికి కృషిచేశాం. అప్పట్లో ప్రభుత్వపక్షంగా యిటువంటి నిర్ణయం తీసుకోవడం అదే మొదటిది. వర్షాధార ప్రాంతాలలో హెచ్చు వ్యయంతో బోర్లు వేసి నీళ్ళు రాక రైతులు తీవ్రంగా నష్టపోతూ వున్న పరిస్థితులను అధిగమించడానికి భూగర్భజలాల లభ్యత, నేలస్వభావం, ఏ పంటసాగుకు అనుకూలమో వంటి వివరాలతో "థీమాటిక్ సాయిల్ మ్యాప్"లను బెంగుళూరులోని కేంద్ర ప్రభుత్వ సంస్థ నుండి సమాచారాన్ని 22 జిల్లాలకు తయారు చేయించాము.

రాయలసీమలో ప్రధాన పంట అయిన వేరుశనగకు, విశాఖపట్నం నుండి రవాణా ఛార్జీలను ప్రభుత్వమే భరించి జిప్సమ్‌ను అందించడం జరిగింది. వర్షాధార తేలికపాటి

నేలల్లో హైబ్రిడ్ పత్తిని గాని, బి.టి. ప్రత్తిని గాని సాగుచేసినపుడు వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోయి, రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాక, నష్టానికి లోనయ్యే ప్రమాదం వుంటుందని కరపత్రాలు, సమావేశాల ద్వారా రైతులలో అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేశాము. 2002 జనవరి 31న హైదరాబాద్ లోని హోమ్ సైన్స్ కాలేజీలో "ఎర్ర, చెలక, దుబ్బ భూముల్లో ప్రత్తిసాగు సమస్యలు-అవకాశాలు" అనే అంశంపైన సదస్సును నిర్వహించాం. 'నరసింహ' లాంటి వెరైటీ పత్తిని సాగుచేస్తే రైతులు ఎక్కువగా నష్టపోరని తెల్పాము. ఇదే అంశంపై 2002 జూలై 1న వరంగల్‌లో కూడా రైతులతో అవగాహన సదస్సును నిర్వహించాం.

**పంటల బీమా పథకం రైతుకు ధీమా కల్పించాలి:**



2001 ఆగష్టులో, 2002 డిసెంబరు 11న కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి అజిత్ సింగ్ గారిని కలిసి జాతీయ పంటల బీమా పథకంలో నష్టపరిహారం స్థాయి పెంచాలని, ప్రత్తి పంటకు ప్రీమియం తగ్గించాలని, బ్యాంకు రుణం తీసుకొనని రైతులు కూడా స్వచ్ఛందంగా చేరే అవకాశం కల్పించాలని కోరాను. 2003 జూలై 15న రాజ్‌నాథ్ సింగ్ గారిని కలిసి సన్నకారు, చిన్న రైతులకు ప్రీమియం సబ్సిడీని 50 శాతం నుండి 10 శాతానికి తగ్గించడం సరికాదని, డబ్ల్యు.టి.ఓ. నిబంధనల ప్రకారం సన్నకారు, చిన్న రైతులకు వర్తించు పంటల బీమా పథకం పైన వ్యయానికి "గ్రీన్ బాక్సు"లో మినహాయింపు వున్నందువలన ప్రీమియం సబ్సిడీ తగ్గింపు సరికాదని, మిర్చి, పసుపు, పొగాకు, ఉల్లి పంటలను కూడా జాతీయ వ్యవసాయ బీమా పథకంలోనికి తీసుకురావాలని వ్యవసాయ మంత్రి నితీష్ కుమార్‌ను కోరాను. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం పైన రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం కోరినపుడు అనేక సూచనలను కేంద్ర ప్రభుత్వానికి అందచేయడం జరిగింది.

కోస్తా తీర ప్రాంతంలో కొబ్బరి తోటలకు "యూరియో ఫిడ్ మైట్" తీవ్రంగా నష్టం కలిగిస్తున్న సమయంలో తక్షణమే సహాయం అందించవలసినదిగా 20-10-2000న కేంద్ర వ్యవసాయ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ గారిని కోరగా ఇందు నిమిత్తం నిధులను విడుదల చేసినట్లు తెలియపరిచారు.

**రాష్ట్ర వ్యవసాయ విధానం:**

కేంద్ర ప్రభుత్వం 2000 జూలై 28న జాతీయ వ్యవసాయ విధాన ముసాయిదాను ప్రకటించక ముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ విధానాన్ని ప్రకటించడం జరిగింది. కేంద్ర ముసాయిదా వ్యవసాయ విధానానికి పలు సూచనలను అందించడం జరిగింది. కౌలు రైతులకు బ్యాంకుల నుండి రుణ పరపతి లభించడం కొరకు కౌలు రైతులను "రైతు మిత్ర" గ్రూపులుగా రూపొందించి పంటల రుణాలు పొందేదానికి రాష్ట్ర ప్రభుత్వం వీలుకల్పించింది.

మైలవరం, రెడ్డిగూడెం మండల కేంద్రాలలో వ్యవసాయాధికారి కార్యాలయ భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేశాము. జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో ప్రభుత్వపరమైన 18 ఎకరాల మిగులు భూమిని జిల్లా కలెక్టర్ అధ్యక్షుడుగా వున్న కృష్ణా అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ వారికి ఒక ఆదర్శ ఉద్యానవన క్షేత్రాన్ని అందులో అభివృద్ధి చేసేందుకు కేటాయింపచేశాను.

భారతదేశంలో లక్షలాది మందికి ఉపాధిని, పౌల్ట్రీ ఉత్పత్తులను అందిస్తూ ఉన్న పౌల్ట్రీ రంగాన్ని పరిరక్షించడానికి విదేశాలనుండి చికెన్, ఎగ్ ఉత్పత్తులను అనుమతించరాదని ఒకవేళ అనుమతించాల్సివస్తే 100 నుండి 150 శాతం దిగుమతి సుంకం విధించాలని 29-1-2000న కేంద్ర వ్యవసాయ మంత్రి అజిత్ సింగ్ గారిని కోరాను. పౌల్ట్రీ రంగ సమస్యలను సుందర నాయుడు గారు. సోమిరెడ్డి గారు నా దృష్టికి తెస్తూ ఉండేవారు.

డబ్ల్యు.టి.ఓ.ఒప్పందాన్ని అనుసరించి 1-4-2001 నుండి పరిమాణాత్మక ఆంక్షలను ఎత్తివేసిన సందర్భంగా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకొనడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మరియు వాటిని అధిగమించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి కేంద్ర ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా గారికి 24-1-22న వ్రాసాను.విదేశాల నుండి దిగుమతి అయ్యే వ్యవసాయ పరికరాలు ముఖ్యంగా "షుగర్‌కేన్ హార్వెష్టర్ " ల పైన కస్టమ్ డ్యూటీని తగ్గించాలని ఎమ్.పి.గా ఉండగా 4-12-1996న నేను చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ 21-3-1997న షుగర్ కేన్ హార్వెష్టర్ పైన ఇంపోర్ట్ డ్యూటీని 25 శాతం నుండి 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు.

**మలేషియా పర్యటనకన్నా ఆయిల్ పామ్ రైతులే మిన్న:**

మలేషియాకు చెందిన "పామ్ టెక్" సంస్థ మన రాష్ట్రంలో భారీ పామాయిల్ ప్లాంటును నెలకొల్పింది. రైతులను ప్రోత్సహించి, ప్రోత్సాహకాలను అందించి విస్తీర్ణాన్ని పెంచుకునే బదులు కేంద్ర బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ సహకారంతో రైతులు పెంచుకొన్న పామాయిల్ తోటలను తమకు యివ్వాలని కోరింది. నా సహచర మంత్రి కోటగిరి విద్యాధరరావు గారి సోదరుడు వేణుగోపాలరావు నా వద్దకు రెండుమూడుసార్లు వచ్చి 'పామ్‌టెక్'కు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆవిధంగా చేస్తే పెదవేగిలో ప్రభుత్వరంగంలో వున్న పామాయిల్ ఫ్యాక్టరీకి తగిన విస్తీర్ణం లేక ఆ ప్లాంట్ మూతబడితే, ప్రైవేట్ ఫ్యాక్టరీలు కుమ్మక్కై రైతులకు సరైన ధర యివ్వరని నేను ఆ ప్రతిపాదనను తిరస్కరించాను. పామ్‌టెక్ ఫ్యాక్టరీకి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటే 2001 మే 3న మలేషియాలో "ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పెట్టుబడులకు అవకాశం" అనే అంశంపైన ఏర్పాటు చేయబడ్డ సదస్సులో పాల్గొనడానికి నేను మలేషియా వెళ్ళేందుకు వీసా వస్తుంది, లేకపోతే రాదు అనే సమాచారం తెలిసింది. మలేషియా పర్యటన కంటే మన ఆయిల్‌పామ్ రైతుల సంక్షేమమే ప్రధానం కాబట్టి నేను ఆ ప్రతిపాదనను తిరస్కరించాను.

మార్కెట్‌లో ఆయిల్‌పామ్ గెలల ధర గణనీయంగా తగ్గిపోయి రైతులు ఆందోళన చెందుతూ వున్న సమయంలో నేను, కర్ణాటక ఉద్యానవన శాఖామంత్రి అల్లం వీరభద్రప్ప గారిని వెంటబెట్టుకొని ఢిల్లీ వెళ్ళి వ్యవసాయ మంత్రి నితీష్‌కుమార్ గారిని కలిసి ఆయిల్‌పామ్ రైతులను ఆదుకోవడానికి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకాన్ని చేపట్టాలని కోరాము. 2001 మార్చి 1 నుండి 2001 అక్టోబరు 31 వరకు లక్షా ఐదువేల మెట్రిక్ టన్నుల పామాయిల్ గెలల్ని కొనుగోలు చేయడానికి అనుమతిని సాధించాము.

**నీరు–మీరు:**

అడుగంటిపోతున్న భూగర్భ జలాలను రీ–ఛార్జి చేయడం లక్ష్యంగా నీరు–మీరు కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆలోచన చేశారు. ఈ కార్యక్రమం గురించి క్యాబినెట్‌లో చర్చకు వచ్చినప్పుడు, చెరువుల్లో మట్టిని త్రవ్వడానికి ఉపయోగించే ప్రోక్లెయిన్ల అద్దెను రాష్ట్ర ప్రభుత్వం పక్షాన భరించినట్లైతే, సారవంతమైన చెరువు మట్టిని రైతులు తమ స్వంత ఖర్చులతో తోలుకుంటారని నేను సూచించినపుడు, నా సూచనను నాడు పంచాయతీరాజ్ శాఖామంత్రిగా వున్న పోచారం శ్రీనివాసరెడ్డి బలపరచగా, పలువురు మంత్రులు రైతులు ముందుకు రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో నీరు–మీరు కార్యక్రమం ప్రారంభానికి ఒకరోజు ముందే మైలవరం మండలం కుంటముక్కల గ్రామంలోని చెరువును లోతుచేసే కార్యక్రమాన్ని 22 మార్చి 2000న హెలీకాప్టర్‌లో వచ్చి సి.యం. చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

నీరు–మీరు కార్యక్రమం క్రింద మైలవరం నియోజకవర్గంలో భూగర్భ జలాల పెంపుదల కోసం ఎ.కొండూరు మండలంలో 71 పనులకు రూ.55 లక్షలు, జి.కొండూరు మండలంలో 18 పనులకు రూ.49 లక్షలు, మైలవరం మండలంలో 26 పనులకు రూ.82 లక్షలు, రెడ్డిగూడెం మండలంలో 90 పనులకు 72 లక్షలతో చెరువుల పూడికతీత కార్యక్రమాలు జరిగాయి. 115 చెక్ డ్యాంలను, 48 ఊట చెరువులను, 57 వాటర్ షెడ్‌లను రూ.51 లక్షల ఖర్చుతో చేయించాము.

ఈ చెరువుల పూడిక తీత కార్యక్రమంలో లొసుగులకు తావులేని విధంగా మార్గదర్శక సూత్రాల్ని రూపొందించారు. క్యూబిక్ మీటర్‌కు 8 రూపాయల చొప్పున ప్రొక్లెయిన్లు పనిచేసిన గంటలు, తొలగించబడిన మట్టి పరిమాణం సరిపోవాల్సి వుంటుంది. ఆ తర్వాత సంవత్సరాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని పెద్దయెత్తున నిర్వహించి వుండివుంటే వర్షాధార ప్రాంతాల్లో చెరువుల కింద ఆయకట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరివుండేది. దేశంలోనే కాక మన రాష్ట్రంలో కూడా చెరువుల కింద విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిన నేపథ్యంలో ఈ పథకాన్ని ఎంత సమర్థవంతంగా అమలు చేయగలిగితే రైతులకు అంత మేలు చేకూరుతుంది. ఇటీవల నీరు–చెట్టు కార్యక్రమంలో ఈ తరహా పనులు అమలు చేయడంలో ప్రభుత్వ నిధులు భారీగా దుర్వినియోగం అయ్యాయని సమాచారం.

1995 ఫిబ్రవరిలో జలచైతన్య ఉద్యమ స్ఫూర్తిదాత అన్నా హజారే స్వగ్రామమైన రాలేగాం సిద్ధిని సందర్శించాను. కేంద్ర జలవనరుల శాఖామంత్రి శీష్‌రాం ఓలాను ఒప్పించి 1998లో రాష్ట్రానికి రూ. 110 కోట్లు మంజూరు చేయించాను. ఆ నిధులలో కొన్ని కోట్ల రూపాయలను కృష్ణా డెల్టాలోని పంటకాలువల పూడిక తీయడానికి వినియోగించారు.


## 2003 ఖరీఫ్‌లో కృష్ణ డెల్టాకు సాగు నీటి విడుదలలో జాప్యం:

నేను అమెరికాలో వరల్డ్ అగ్రికల్చర్ ఫోరం సమావేశానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి కృష్ణా డెల్టా రైతాంగంలో తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉంది. ఆ సంవత్సరం వర్షాలు అప్పటి వరకు సరిపడ వర్షాలు పడనందున సాగర్‌లో మట్టం కొంత తక్కువగా ఉంది. ఆ నాటి ఇరిగేషన్ మంత్రి కడియం శ్రీహరి గారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో ఇప్పుడు మనం డెల్టాకు నీరు వదిలితే హైదరాబాద్ నగరానికి రానున్న మాసాలలో త్రాగు నీరు ఇవ్వడానికి ఇబ్బంది కలుగవచ్చు అని చెప్పారట! అందువలన నీరు విడుదల జరిగి ఉండలేదు. నేను విషయములు తెలుసుకుని 2003 జూలై 23న కృష్ణ డెల్టాకు నీరు ఇప్పటి వరకు వదలక పోవడం సరికాదు. డెల్టాలో సమలెవెల్‌గా నల్లరేగడి భూమి ఉంటుంది. సార్వాలో వరి, చెరకు తప్ప వేరే పంటలకు అవకాశం ఉండదు. రానున్న నెలలలో ఎగువ రాష్ట్రాలలో వర్షాలు పడి మనకు తప్పనిసరిగా నీరు వచ్చి తీరుతాయి. కాబట్టి ఇప్పటి నుండి నారుమళ్ళు పెంచుకోవడానికి తగిన విధంగా సాగునీరు అందిస్తు వెళితే దరిమిలా సాగుకు నీరు వదలవచ్చు అని ముఖ్యమంత్రి గారికి తెలియజేయగా మరుసటి రోజున ఆయన ఛాంబర్‌లో నన్ను, డా. కోడెలను, శ్రీహరి గారిని సమావేశ పరిచారు. 140 సంవత్సరాల నుండి రైపేరియన్ హక్కు ఉన్న కృష్ణ డెల్టాకు నీరు ఎలా ఆపుతారు? నవంబర్, డిసెంబర్ మాసాలలో తుఫాన్‌ల ప్రమాదం ఉంటుందని గట్టిగా నేను వాదించగా అప్పుడు నీరు వదిలేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.

## విద్యుత్ సౌకర్యం:

సమాజ ప్రగతికి నాణ్యమైన విద్యుత్తు చాలా ముఖ్యం. లోవోల్టేజిని నివారించి నాణ్యమైన విద్యుత్తును అందించడానికి గాను ఎ.కొండూరు మండలంలోని కంభంపాడు ప్రాంతంలో లోవోల్టేజీ సమస్యను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని చాలా కాలంగా డిమాండ్ ఉంటూ వచ్చింది. విద్యుత్‌శాఖ అధికారుల్ని ఒప్పించి 132/11 కె.వి.సబ్‌స్టేషన్‌ను రూ.8 కోట్ల ఖర్చుతో నిర్మింపచేశాను. రెడ్డిగూడెం మండలం రంగాపురంలోను, ఇబ్రహీంపట్నం మండలం దొనబండలోను 33/11 కె.వి.సబ్‌స్టేషన్లను నిర్మింప చేశాను. ఎ.కొండూరు మండలం చీమలపాడులోను, ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలోను 33/11 కె.వి.సబ్‌స్టేషన్లను నిర్మింపచేశాను. నాలుగున్నర సంవత్సరాల కాలంలో మూడు వందల పదహారు లక్షల రూపాయల ఖర్చుతో 219 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేయడం జరిగింది.

**రహదారులు :**



ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద కొటికలపూడి ప్రధాన రహదారికి రూ. 14 లక్షలు, ఐ.టి.రోడ్డు–గుర్రాజుపాలెం రహదారికి రూ. 18లక్షలు, వి.వి.రోడ్డు–చేగిరెడ్డిపాడు రహదారికి రూ. 7లక్షలు, వి.వి.రోడ్డు–కంద్రిక రహదారికి రూ. 10లక్షలు, ఐ.టి.రోడ్డు–దాసుళ్ళపాలెం రహదారికి రూ. 9లక్షలు, ఐ.టి.రోడ్డు–జంగాలపల్లి రహదారికి రూ. 15లక్షలు, వి.వి.రోడ్డు–రెడ్డికుంట రహదారికి రూ. 11లక్షలు, ఎం.ఎన్.కె.రోడ్డు– పాతకొండూరు రహదారికి రూ. 10లక్షలు, ఐ.టి.రోడ్డు–కోమటిగుంట రహదారికి రూ. 43 లక్షలు, ఎం.ఎన్.కె. –జీళ్ళకుంట రహదారికి రూ. 25 లక్షలు ఖర్చుచేసి పక్కాగా తారురోడ్లను నిర్మించడం జరిగింది. పినపాక నుంచి జి.కొండూరు లింక్‌రోడ్డును రూ. 10లక్షలతోను, గుర్రాజుపాలెం–కుంటముక్కల రహదారిని రూ. 12 లక్షలతోను అభివృద్ధిచేయడం జరిగింది.

రహదారులు, భవనాల శాఖ పరిధిలో వున్న మూలపాడు–గడ్డమణుగు రోడ్డును రూ. 11లక్షలు, ఇబ్రహీంపట్నం– జి.కొండూరు రోడ్డును రూ. 65 లక్షలు, పైడూరుపాడు–కట్టుబడిపాలెం రోడ్డును రూ. 27లక్షలు, కంభంపాడు – గొల్లమందల రోడ్డును రూ. 13 లక్షలు, విజయవాడ–విస్సన్నపేట రహదారిని రూ. 113 లక్షలు, ఎం.ఎన్.కె.రోడ్డు–వెదురుబీడెం రోడ్డును రూ. 25లక్షలతోను, రుద్రవరం–రెడ్డిగూడెం రోడ్డును రూ. 24 లక్షలతోను, జి.కొండూరు, వెంకటాపురం రోడ్డును రూ. 30 లక్షల రూపాయలతోను ప్రత్యేక మరమ్మతుల కార్యక్రమం కింద ఈ రహదారుల్ని అభివృద్ధి చేయడం జరిగింది.

ఐ.టి.రోడ్డు నుంచి ఈలప్రోలు రహదారి అభివృద్ధికి రూ. 80లక్షలు మంజూరు చేయడం జరిగింది. కాకర్ల–కోటపాడు రహదారికి వల్లంపట్ల వద్ద రూ. 25 లక్షల రూపాయలతో కాజ్‌వే నిర్మాణాన్ని మంజూరు చేయించాను. కానూరు నుండి ఈడుపుగల్లు వరకు మచిలీపట్నం – విజయవాడ రోడ్డు నకు ఇరువైపులా రెండు మీటర్లు చొప్పున షోల్డర్స్‌ను వెడల్పు చేయించాను.

**విద్యారంగంలో కృషి:**




లక్కిరెడ్డి బాలిరెడ్డి గారి కుటుంబం అమెరికాలో స్థిరపడి ఆర్థికంగా బలపడ్డారు. మన రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను పలువురు ప్రారంభిస్తూవున్న తరుణంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను శాశ్వతంగా మైలవరంలోనే కొనసాగే విధంగా అనుమతిని యిప్పించాము. జిల్లా కలెక్టరు బి.ఆర్. మీనాను అంగీకరింపచేసి, కళాశాలలో చదువుకొనే విద్యార్థులకే గాక, మైలవరం పరిసర గ్రామాల ప్రజలకు కూడా ఉపయోగకరంగా వుండే విధంగా చక్కని పార్కును అభివృద్ధి చేయడానికి ఇంజనీరింగ్ కళాశాలవారికి లీజుకి యిప్పించాను. దేవుని చెరువులో 8.5 ఎకరాల స్థలంలో లక్కిరెడ్డి హనిమిరెడ్డి అందించిన రూ. 10 లక్షలతోను, జన్మభూమి గ్రాంటు క్రింద రూ. 20 లక్షలతోనూ, స్టేడియం నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఇబ్రహీంపట్నం – తిరువూరు రోడ్డులో కళాశాల యాజమాన్యం చేత డా. కె.ఎల్. రావు గారి కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించాను.

మైలవరంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలకు పర్మిషన్ ఇప్పించాను. ఎ.కొండూరు మండలం, కంభంపాడు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించి రూ.24 లక్షలతో భవన నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. రెడ్డిగూడెంలో ప్రైవేట్ యాజమాన్యంలో జూనియర్ కళాశాల స్థాపన జరిగింది. 34 కొత్త పాఠశాలలను ప్రారంభించాము. 6 ప్రాథమికోన్నత పాఠశాలలను, ఉన్నత పాఠశాలలు గానూ, 25 ప్రాథమిక పాఠశాలల్ని ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. రూ.54.5 లక్షల ఖర్చు చేసి మూడు పాఠశాల భవనాలు, 20 పాఠశాలలకు 56 అదనపు గదుల వసతిని సమకూర్చాము. ఎ.కొండూరులో గిరిజన ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి రూ.32 లక్షలు మంజూరు చేయించాను. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు రూ.57 లక్షలు మంజూరు చేయించి, అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయించాను. రెడ్డిగూడెం మండలం రంగాపురంలో రూ.1.07 కోట్లతో "వెలుగు పథకం" క్రింద బాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేయించాము.

విజయవాడలో గణనీయమైన సంఖ్యలో ఉన్న ముస్లిం మైనారిటీ విదార్థుల కొరకు ప్రభుత్వ ఎస్.ఆర్.ఆర్, సి.వి.ఆర్. కళాశాలలో ఇంటర్ మీడియట్ కోర్సులో ఉర్దూ సెక్షన్‌ను ప్రారంభింపచేసాను.

**వైద్య సౌకర్యాలు:**



ఎ.కొండూరు, జి. కొండూరు, రెడ్డిగూడెం, కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.88 లక్షలతో భవన నిర్మాణాలు జరిగాయి. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు పనిచేసే విధంగా "రిఫరల్ ఆసుపత్రి"గా మార్పు చేయించాను. మైలవరం మండలం చంద్రాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించి, భవన నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు చేయించాను. కొండపల్లిలో లయన్స్ సభ్యుల సహకారంతో కంటి ఆసుపత్రిని నిర్మిస్తామని దేవినేని కిషోర్, యితర సభ్యులు ముందుకు వచ్చిన సందర్భంలో అందుకు ప్రభుత్వ స్థలాన్ని యిప్పించడం జరిగింది. సర్వ హంగులతో సుందరంగా లయన్స్ కంటి ఆసుపత్రి రూపుదిద్దుకొని ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతూవుంది.

మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డా. లక్కిరెడ్డి హనిమిరెడ్డి గారు నిర్మించిన చక్కని భవనాన్ని ఆసుపత్రి అధికారులు వినియోగించని పరిస్థితిని గమనించి దానిని ఆసుపత్రి అధీనంలోకి తీసుకొని, అందులో వారం వారం ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన ఔషధాలను, కళ్ళ అద్దాలను యిచ్చేలా ఏర్పాటు చేశాం. ఆనాటి నుంచి ఈనాటి వరకు దాదాపు 2.2 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15వేల మందికి కంటి ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని

ఎల్.బి.ఆర్. కళాశాల వారు తమ బస్సులలో ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రికి తీసుకొని వచ్చి, తిరిగి తీసుకెళ్ళే పద్ధతి ఈనాటికీ కొనసాగుతూ వుండటం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తూ ఉంటుంది.

విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో అసంపూర్తిగా ఉన్న కొన్ని భవనాలను ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌కు ఇవ్వాలని సి.ఎమ్ గారిని 8-8-2002న కోరటం జరిగింది. పమిడిముక్కల మండలం, పెనుమత్స గ్రామంలో దండమూడి పాపయ్య గారు దానం చేసిన స్థలంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు కృషి చేసాను.

**సాంఘిక సంక్షేమం:**



మైలవరం గ్రామంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం, జి.కొండూరులో బి.సి.బాలికల వసతిగృహం, కొండపల్లిలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. బాలుర వసతి గృహాలు, రెడ్డిగూడెంలో ఎస్.సి.బాలికల వసతి గృహాల్ని మంజూరు చేయించాం. ఎ.కొండూరులో ఎస్.టి ఆశ్రమ పాఠశాలకు భవనాలను పూర్తిగా నిర్మాణం చేయించాను. నాటి సాంఘిక, సంక్షేమ శాఖా మంత్రి జె.ఆర్.పుష్పరాజ్ చాలా సహకారాన్ని అందించారు.

**మైనారిటీల సంక్షేమం:**

కొండపల్లి, మైలవరం గ్రామాల్లో రూ.25 లక్షలతో షాదీఖానాలు నిర్మింపచేశాం. కృష్ణారావుపాలెం, కుదప, కొండపల్లి గ్రామాల్లో మసీదులు, కవులూరు గ్రామంలో చర్చి నిర్మించడం జరిగింది. దాములూరులో మినీ షాదీఖానాకు రు.10 లక్షలు మంజూరు చేయించాను.

**మహిళా సంక్షేమం:**


21,242 మంది సభ్యులకు 1634 డ్వాక్రాగ్రూపులు ఏర్పాటు చేయబడి, 2.35 కోట్ల రూపాయలు పొదుపు జరిగింది. బ్యాంకులు, ప్రభుత్వం ద్వారా రూ.3.46 కోట్ల మంజూరు కాబడి మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించారు. 25 అంగన్‌వాడి, ఆరు మహిళా మండళ్ల భవనాలు నిర్మించడం జరిగింది. ముఖ్యమంత్రి యువశక్తి పథకం కింద 47గ్రూపులకు 47లక్షల రూపాయలు, 2988 వృద్ధాప్య పెన్షన్లు, 257 వితంతు పెన్షన్లు, 117 వికలాంగ పెన్షన్లు, 11,016 దీపం కనెక్షన్లు మంజూరయ్యాయి.

**పర్యాటకం:**

కొండపల్లి ఖిల్లా అభివృద్ధికి 59 లక్షల రూపాయలు మంజూరు చేయించి, రూ.10లక్షలతో పనులు ప్రారంభించడం జరిగింది. కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామాలు, వి.టి.పి.ఎస్., ఎ.పి.హెవీ మెషనరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్, ల్యాంకో, ఇండస్ట్రియల్ ఎస్టేట్ మొదలైన పరిశ్రమలతో వేగంగా అభివృద్ధి చెందుతూ ఉన్న నేపథ్యంలో కొండపల్లి గజపతి చెరువును

35 లక్షల రూపాయలతో అభివృద్ధి పరచి, బోట్ షికారుకు వీలుగా నిర్వహించడం కోసం అభివృద్ధి చేయడం జరిగింది. కొండపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయించాను.

**ఇబ్రహీంపట్నం మంచినీటి పథకం :**



కృష్ణానది నుంచి నీటిని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం మండలాల్లోని 90 ఆవాసాలకు తాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేసే నిమిత్తం రూ. 27 కోట్ల రూపాయలతో పథకాన్ని మంజూరు చేయించి ప్రారంభించాం. రూ. 1.60 కోట్లతో మూలపాడు, ఇంకా 6 గ్రామాలకు కూడా ఈ శుద్ధి చేసిన కృష్ణానీటిని అందించే పథకాన్ని మంజూరు చేయించాను. ఈ గ్రామాలలోని ప్రజానీకానికి స్వచ్ఛమైన కృష్ణా నది నీరు అందుతూ ఉండటం నాకెంతో సంతోషం కలిగిస్తూ ఉంటుంది.

**యన్.యస్.పి. కాల్వలపైన లిఫ్ట్ స్కీములు :**

నేను పార్లమెంటు సభ్యుడిగా ఉండగా విస్సన్నపేట ప్రాంతంలోని నూతిపాడు వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువపైన లిఫ్ట్‌స్కీము మంజూరు చేయించాలని నందమూరి వెంకట్రామయ్య గారు, ఆ ప్రాంత రైతులు కోరారు. అప్పట్లో ఎన్.ఎస్.పి.ఎడమ కాలువలపైన సూపరింటెండింగ్ ఇంజనీరుగా ఉన్న చెరుకూరు వీరయ్యగారిని ఈ విషయమై పరిశీలించడానికి రమ్మని కోరగా, ఆయన వచ్చి చూసి, తారకరామ ఎత్తిపోతల పథకం అమలైతే నాగార్జునసాగర్ ఎడమకాలువల కింద ఆయకట్టులో కొంతభాగం తారక రామపథకం కిందకు వెళ్తుంది కాబట్టి ఆ మేరకు నాగార్జునసాగర్ కాలువల నుంచి లిఫ్ట్ చేయడానికి వీలుకలుగుతుందని నాకు తెలియపరిచారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎ.కొండూరు మండలంలో కృష్ణారావుపాలెం గ్రామం వద్ద 1,416 ఎకరాలకు 236 లక్షల రూపాయల వ్యయంతోను, పడమర మాధవరం వద్ద 656 ఎకరాలకు 45 లక్షల రూపాయల వ్యయంతోను కుదప వద్ద 1000 ఎకరాలకు రూ. 174 లక్షల వ్యయంతో ఎత్తిపోతల పథకాల్ని మంజూరు చేయించాను. గవిర్నేని జగన్మోహనరావు (ఆలీబాబా), నాగేశ్వరరావులు చెప్పగా చాలా కాలంగా ముందుకు సాగని జూపూడి లిఫ్ట్ స్కీమును రూ. 12 లక్షల రూపాయలతో ప్రారంభింపజేశాను. 1500 ఎకరాలకు నీరందించే పడమర మాధవరం–2 ఎత్తిపోతల పథకాన్ని నాబార్డు ఆమోదం కోసం పంపించడం జరిగింది. అత్తనూరి చెన్నారెడ్డి మున్నగువారి కోరికపై గంపలగూడెం మండలంలో కనుమూరు ఎత్తిపోతల పథకాన్ని 70 లక్షల రూపాయలతో మంజూరు చేయించాను. 2004 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోనేరు రంగారావుగారు నూతిపాడు వద్ద లిఫ్ట్‌స్కీమ్‌ను ఏర్పాటు చేయించారు.



**ముందుకుసాగిన తారకరామ పథకం:**

మైలవరం నియోజకవర్గంలో వి.టి.పి.ఎస్.నుంచి కృష్ణానదిలోకి కలిసే నీటి నుంచి కొంత నీటిని సాగునీటి అవసరాలకు ఉపయోగించి, జి.కొండూరు మండలంలోని కొన్ని గ్రామాలకు సాగునీటి వసతి కల్పించాలని ఆ ప్రాంత రైతాంగం ఎప్పటినుంచో కోరుకుంటోంది. నేను ఎనిమిదో లోక్‌సభలో సభ్యుడిగా ఉండగా నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు 1998లో తారకరామ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. జ్యేష్ట రమేష్‌బాబు శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో పాలనాపరమైన అనుమతిని ఇప్పించారు. కాని పథక నిర్మాణం ప్రారంభించనే లేదు. నేను మైలవరం శాసనసభ్యుడిగాను, వ్యవసాయ మంత్రిగాను ఉన్న సమయంలో ఈ అంశంపై దృష్టి సారించాను. వి.టి.పి.ఎస్. నుంచి కృష్ణానదిలోకి కలిసే నీటి నుంచి తారకరామ ఎత్తిపోతల పథకానికి నీటిని సమకూర్చాలంటే ఇంటర్‌స్టేట్ వాటర్ అథారిటీ వరకు అనుమతి కోసం ఫైలు వెళ్లాల్సివుంటుంది. అప్పటికే కృష్ణానదీ జలాల్లో మన రాష్ట్ర వాటాకు కేటాయించిన 811 టి.ఎం.సి.ల నీటి వినియోగం పూర్తిగా వివిధ ప్రాజెక్టులకు కేటాయించబడింది. అటువంటి స్థితిలో ఈ పథకానికి నీటి కేటాయింపు అధికారికంగా ఇవ్వడం సాధ్యం కాదు. ఆర్థిక సహకారం లభించడం కష్టం. అందువల్ల తారకరామ ఎత్తిపోతల పథకం కార్యనిర్వాహక ఇంజనీర్ అద్దాల శర్మ గారితో బుడమేరులో నీటి లభ్యత గణాంక వివరాల్ని సేకరించి, బుడమేరు నుంచి లభ్యమయ్యే నీటితో తారకరామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును చేపట్టవచ్చుననే విధంగా రిపోర్టును తయారుచేయించి, ప్రభుత్వ ఆమోదాన్ని పొంది, నాబార్డు నుంచి ఈ స్కీమును చేపట్టడానికి కావాల్సిన ఆర్థిక సహకారాన్ని నాబార్డు అధికారులైన పుల్లయ్యగారు, మోహనయ్యగార్ల తోడ్పాటుతో చేపట్టి అమలుచేశాం. నా హయాంలోనే రూ.35 కోట్ల వ్యయంతో స్కీమును అమలుచేస్తూ మొదటి దశలో కుడి కాలువ కింద 1100 ఎకరాలు, ఎడమ కాలువ కింద 17 వేల ఎకరాలకు నీరు వదిలే విధంగా ఏర్పాట్లు సాగాయి. స్కీము నిర్మాణం జరిగి, మొదటి దశ కాలువ నిర్మాణం కూడా జరిగింది. ఆ తర్వాత శాసనసభ్యుడిగా ఎన్నుకోబడిన చనుమోలు వెంకట్రావుగారు ఏ కారణాల వల్లనో ఈ పథకం తర్వాత దశల అమలు పట్ల శ్రద్ధ వహించకపోవడం జరిగింది. మంజూరైన నిధులు కూడా పూర్తిగా వినియోగించబడక పోవడం దురదృష్టకరం. ఈ తారకరామ పథకం వల్ల మైలవరం నియోజకవర్గంలోని గ్రామాల్లోనేగాక కంకిపాడు, గన్నవరం నియోజక వర్గాలలోని కొన్ని గ్రామాలతో సహా 56 వేల ఎకరాలకు నీరు అందించబడే విధంగా రూపొందించబడింది.



**మార్కెటింగ్, రైతు బంధు పథకం:**

ప్రత్తి రైతులకు సాంకేతిక సలహాలను అందించడానికి, పండించిన పత్తిని అమ్ముకునే సౌలభ్యం కల్పించడానికి రూ.1.80 కోట్లతో భవనాలను మైలవరం మార్కెట్ యార్డులో



నిర్మింపచేశాను. పత్తి నాణ్యతను పరిశీలించే పరికరాలను కూడా సమకూర్చాము. నియోజకవర్గంలోని 30 గ్రామాలకు రూ.46 లక్షలతో లింక్ రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.68 లక్షలతో మైలవరంలో-2, ఎ.కొండూరులో-1, వెలగలేరులో-1 గోదాముల నిర్మాణం చేయించాం. రెడ్డిగూడెంలో ఒక గోదాముకు శంఖుస్థాపన చేశాం. రైతుబంధు పథకాన్ని అమలు చేయించి, రైతులకు ఋణాలు అందేలా కృషిసల్పాను.

**రైతు బజార్ల ఏర్పాటు**

నా ప్రజా జీవితంలో నాకు అత్యధికముగా సంతృప్తిని కలిగించినది రైతుబజార్ల ఏర్పాటు అంశం. ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వుండగా చంఢీఘర్‌లో జాతీయ వ్యవసాయ, పారిశ్రామిక ఎగ్జిబిషన్‌ను 5-1-1999న సందర్శించాను. అంతకు మునుపే పంజాబ్‌లో 'అపనీ మండీ' మార్కెట్ల గురించి విని వుండి ఆ రోజు ఒక అపనీ మండీ వద్దకు వెళ్ళాను. పంజాబ్ సెక్రటేరియట్‌కు వెళ్ళి, అధికారులతో మాట్లాడి అందుకు సంబంధించిన పుస్తకాలను సేకరించి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారితో 10-1-1999న మన రాష్ట్రంలో కూడా ఇటువంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తే వినియోగదారునకు సరసమైన ధరకే కూరగాయలు లభించడమేగాక మధ్య దళారి లేనందువలన వినియోగదారుడు చెల్లించే ప్రతి రూపాయి పండించిన రైతుకు లభిస్తుంది అని చెప్పాను. ఆయన మంచి ఆలోచన దీనిని మరింత మెరుగుగా అమలు చేద్దామన్నారు. పలు రైతు బజార్లలో మౌలిక వసతులు సమకూర్చడమేగాక వేకువ జామునే రైతులు తాము పండించిన కూరగాయలను రైతు బజార్ల వద్దకు తీసుకు వచ్చు నిమిత్తం ఆర్.టి.సి. బస్సు సౌకర్యం కూడా కల్పించబడింది. ముఖ్యమంత్రి గారి కార్యదర్శి డాక్టర్ ఎమ్. సాంబశివరావుగారు ఈ అంశంపైన ప్రత్యేక శ్రద్ధ వహించారు. రాష్ట్రం మొత్తంమీద దాదాపు 103 రైతుబజార్లు ఏర్పాటయ్యాయి. రూ. 13 కోట్లు వెచ్చించి 34 రైతు బజార్లలో పక్కా భవనాలు నిర్మించబడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుబజార్ల నిర్వహణపైన అజమాయిషీ తగ్గటం వలన లోగడ అంత సమర్థవంతంగా పనిచేస్తూ వుండకపోయినా ఇప్పటికీ కూడా ఇవి ఉండటం వలనే కూరగాయలు పేదవర్గాలకు కొంత సరసమైన ధరలకు అందుతూవున్నాయనే భావన పలువుర్లో వుంది. విజయవాడలో స్వరాజ్యమైదాన్‌లో రైతుబజార్‌ను ప్రారంభించాము. ఇబ్రహీంపట్నం, మైలవరంలలో రైతు బజార్లను ఏర్పాటు చేయించాము. మైలవరం మార్కెట్ యార్డులో పశు వుల సంత నిర్వహణకు పక్కా వసతి ఏర్పాటుచేయించాం.

**కృత్తివెంటి పేర్రాజు పంతులు మల్టీపర్పస్ వ్యవసాయ పాలిటెక్నిక్:**

మచిలీపట్నంలో జన్మించి ఫస్ట్ గ్రేడ్ ప్లీడర్ పరీక్షల్లో ఉత్తీర్ణులై తొలుత మచిలీపట్నంలో, తదుపరి కాకినాడలో న్యాయవాదిగా చేస్తూ స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్న కృత్తివెంటి పేర్రాజు పంతులుగారు రామచంద్రాపురం మున్సిపల్ ఛైర్మన్‌గా కూడా చేసారు.



బందరు జాతీయ కళాశాల స్ఫూర్తితో రామచంద్రాపురంలో ఒక జాతీయ వ్యవసాయ పాఠశాలను ఏర్పాటు చేయడానికి మంచి సాగునీటి వసతిగల సుసంపన్నమైన 100 ఎకరాల భూమిని దానంగా యిచ్చి పలు దశాబ్దాలు గడచిపోయినా వారి ఆశయం నెరవేరలేదని శాసనసభ్యులు తోట త్రిమూర్తులు, నాడు కేంద్రంలో వాజ్‌పేయి గారి మంత్రివర్గంలో వ్యవసాయ సహాయ మంత్రి ఎస్.పి.బి.కె. సత్యనారాయణరావు గారు హైదరాబాదులో కలిసి ఈ అంశాన్ని నా దృష్టికి తేగా, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్. ఛాన్సలర్ డా. ఐ.వి. సుబ్బారావు, రిజిస్ట్రార్ రఘువర్ధన రెడ్డి గార్లను తీసుకొని రామచంద్రాపురం వెళ్ళి, అక్కడి భూములను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడి "కృత్తివెంటి పేర్రాజు పంతులు మల్టీపర్పస్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్"ను ఏర్పాటు చేశాము. ఆ పాలిటెక్నిక్‌ను నా స్వహస్తాలతో 3-11-2003న ప్రారంభించడం ఎంతో తృప్తిని కలిగించే అంశం.

**చరణ్ సింగ్ అగ్రికల్చరల్ & కమ్యూనికేషన్ టెక్నాలజి ఇన్‌స్టిట్యూట్:**

చరణ్‌సింగ్ గారి పేరున ఒక ఎండోమెంటును ఏర్పాటుచేయడానికి కొంత మొత్తాన్ని ఎం.పీ గా ఉండగా యూనివర్శిటీకి అందచేశాను. దానిపైన వచ్చే వడ్డీని అగ్రికల్చరల్ ఎకనామిక్స్‌లో అత్యుత్తమ ఫలితాన్ని సాధించిన వ్యక్తికి ఆ మొత్తాన్ని అందచేస్తారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపైన, శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ఫలితాల్ని రైతులకు చేరవేయడానికి 'చౌదరి చరణ్‌సింగ్ అగ్రికల్చరల్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్'ను రాజేంద్రనగర్‌లో నెలకొల్పాం. దీనికి అనుబంధంగానే పబ్లిషింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటుచేశాం.

**కెనాల్ గెస్ట్‌హౌస్ స్థలాన్ని ఇవ్వకూడదు:**

విజయవాడ నగరంలోని బందరురోడ్డులో కెనాల్ గెస్ట్ హౌస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఏ ప్రధానమంత్రి లేక ముఖ్యమంత్రి వచ్చినా, అందులో బసచేసేవారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమం సందర్భంగా ప్రజానాయకుడు కాకాని వెంకటరత్నంగారు అక్కడనే అసువులు బాశారు. ఆ భూమిలో గోకరాజు గంగరాజుగారు పర్యాటక అభివృద్ధి కోసం మల్టిప్లెక్స్ నిర్మాణం చేయడానికి గాను లీజు పద్ధతిపై తనకు కావాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెట్టారు. ఈ విషయం నాకు తెలిసింది. జిల్లా కలెక్టర్ బి.ఆర్.మీనాగారితో ఈ స్థలం ఇవ్వడం సరైన నిర్ణయం కాదు, భవిష్యత్తులో భారీస్థాయి ప్రభుత్వ భవన సముదాయం నిర్మించడానికి ఈ స్థలం



ఉపయోగంగా ఉంటుంది కావున కృష్ణానది ప్రక్కన వారథికి పడమర వైపున కృష్ణలంకలోని ఆర్ & బి డిపార్టుమెంటు పరిధిలో ఖాళీగావున్న భూమిని ఇవ్వడం సముచితంగా ఉంటుందని చెప్పగా మీనాగారు కూడా అదే బాగుంటుందని  అన్నారు. అంతకుముందు హనుమాన్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీలను గంగరాజు గారు ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన సందర్భంలో వారికి రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన స్థానాల్లో వున్న పెద్దలతో, కొంతమంది అధికారులతో ప్రత్యేకమైన ఆర్థిక అనుబంధం పెంపొంది వుండడం వల్ల హైదరాబాద్‌లోని సి.ఎం. కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ మీనాగారికి "ఏమిటి, మీరింకా అనుకూలంగా ఫైలు పంపలేదేమిటి?" అని ఫోన్లు మీద ఫోన్లు వచ్చిన తర్వాత మీనాగారు కెనాల్ గెస్ట్ హౌస్ స్థలాన్ని గంగరాజు గారికి లీజుకు ఇవ్వడానికి అనుకూలంగా ఫైలును పంపడం, ఆఘ మేఘాల మీద వారికి లీజును మంజూరు చేయడం జరిగాయి. అప్పటికప్పుడే వెంటనే ఈ ప్రాజెక్టు ప్రతిపాదన కార్యరూపం ధరించకపోతే బెజవాడ ప్రాంతంలో టూరిజం అభివృద్ధే జరగదనే దృక్పథంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వ్యవహరించారు. ఇప్పటికీ సంవత్సరాలు దాటిపోయినా వినియోగంలోకి రాలేదు! దీనిని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. బందరురోడ్డు వెంట ప్రయాణించినప్పుడల్లా నాకు గతంలో జరిగిన ఈ అంశం గుర్తుకు వస్తూ, బాధ కలుగుతూనే ఉంటుంది. చాలా పెద్ద యెత్తున ఆస్తులు సంపాదించినప్పటికీ, సంతృప్తి లేకుండా ప్రభుత్వ / ప్రజల ఉమ్మడి సంపదను హస్తగతం చేసుకోవాలనే ఆలోచనలు ఈనాడు మనకు ఎందరిలోనో కనిపిస్తూవుండడం బాధాకరం.

## ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్:

విజయవాడ నగరంలో రానురాను ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతూవుంది. ఫలితంగా నగర ప్రజలకు, పట్టణాన్ని సందర్శించేవారికి చాలా ఇబ్బంది కలుగుతూ వుంది. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలోకి సరకుల్ని తీసుకువచ్చే భారీ వాహనాలకు ఇబ్రహీంపట్నం సమీపంలోనే ఒక ట్రక్ టెర్మినల్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆలోచించి, స్థానిక పెద్దలు మల్లెల పద్మనాభరావుగారితో, వి.టి.పి.ఎస్., వి.జి.టి ఉడా వారితో మాట్లాడి కలెక్టర్‌గారి ద్వారా ముఖ్యమంత్రికి ప్రతిపాదన పంపి, రూ. 21 కోట్లతో విజిటి వుడా, ఇంకా ఎ.పి.ఐ.ఐ.సి సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేయించడం జరిగింది. 78 ఎకరాల స్థలాన్ని వి.టి.పి.ఎస్ వారు ఉదారంగా నామమాత్రపు లీజు ధరకు అందించి సహకరించారు. చంద్రబాబునాయుడు గారు దీనిని ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపట్ల ఆసక్తి చూపకపోవడం వల్ల చక్కని మౌలిక వసతులు కల్పించబడినప్పటికీ ఉపయోగించుకోకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ఆ ట్రక్ టెర్నినల్‌ను సరిగ్గా వినియోగించుకుంటే విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలా వరకు నివారించబడుతుంది. ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరం.

విజయవాడలో భవానీపురం వద్ద లారీ స్టాండ్ నుండి లారీలను తొలగించాలని మున్సిపల్ కమీషనర్ ఉషారాణి గారు ఆదేశించగా ఇంటర్ ట్రిప్ లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి అన్నే అప్పారావు (చిట్టిబాబు), వారి సంఘ సభ్యులు చెప్పగా కమీషనర్‌తో మాట్లాడి ఆపు చేయించి లారీ స్టాండ్‌లో మీటింగ్ కూడా పెట్టించాను. జగ్గయ్యపేటలో లారీల స్టాండ్ ఏర్పాటు చేయుటకు స్థలమును మంజూరు చేయాలని అధికారులను కోరాను

## తుమ్మలపాలెంవద్ద టోల్‌గేటు వద్దు :

తొమ్మిదోనంబరు జాతీయ రహదారి పైన కీసర వద్ద ఒక టోల్ గేటుంది. చాలా హెచ్చు స్థాయిలో టోల్‌గేటు రుసుం వసూలు చేస్తూ వున్నారు. హైదరాబాదు–విజయవాడ రోడ్డు ఆ రోజుల్లో నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చెందివుండ లేదు. విజయవాడ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ఈ టోల్ పాడుకున్న సంస్థ వారి ప్రమేయం లేకుండానే ప్రభుత్వ ఖర్చుతో అభివృద్ధి చేయబడింది. ఈ స్థితిలో తుమ్మలపాలెం వద్ద మరొక టోల్ గేటు నిర్మించి తిరువూరు వైపు వెళ్ళే వాహనాల నుంచి, ట్రక్ టెర్మినల్‌కు వెళ్ళే వాహనాల నుంచి టోల్ వసూలు చేయడానికి ఆ సంస్థ ప్రయత్నం ప్రారంభించి, టోల్‌గేటు నిర్మాణం ప్రారంభించింది.



ఇది చాలా అన్యాయమని, ఎంత మాత్రం సమర్ధనీయం కాదని నేను భావించాను. కీసరకు 60 కిలోమీటర్ల లోపలే ఈ టోల్‌గేటు నెలకొల్పే స్థలం ఉన్నదని, విజయవాడ నుండి ఇబ్రహీంపట్నం వరకు ప్రభుత్వ వ్యయంతోనే రహదారి అభివృద్ధి చేయబడి ఉన్నందున ఇక్కడ మరొక టోల్ గేట్ నిర్మాణం సక్రమం కాదని నాటి ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీ గారికి, ఉపరితల రవాణా శాఖా మంత్రి భువనేష్ కందూరి గారికి విజ్ఞప్తి చేయటమే కాక సి.ఎమ్. చంద్రబాబు గారు ఢిల్లీ వెళ్ళినపుడు ఆయనతో పాటు వెళ్ళి కంధూరి గారికి సి.ఎమ్.గారితో కూడా చెప్పించాను. పర్యవసానంగా ఈ టోల్ గేట్ నిర్మాణం ఆగిపోయింది. ఆరోడ్డు మీద ప్రయాణం చేసినప్పుడల్లా ఈ ఉదంతం గుర్తుకొస్తూ ఉంటుంది. ఇప్పటికీ మొండి కాంక్రీట్ పిల్లర్లు సాక్షీ భూతంగా నిలిచి ఉన్నాయి.

## పులిగడ్డ వారధికి ఔట్ ఫాల్ షెట్టర్లు పెడితే ఉపయోగం:

పులిగడ్డ వద్ద కృష్ణానదికి గుంటూరుజిల్లాను కలుపుతూ వంతెన నిర్మాణం మంజూరయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో ఆ నిర్మించబోయే వంతెనకు ఔట్ ఫాల్ షట్టర్లు ఏర్పాటుచేస్తే సముద్రం నుంచి పులిగడ్డ మీదుగా శ్రీకాకుళం, తోట్లవల్లూరు మొదలైన ప్రాంతాలకు కృష్ణానదిలోకి ఉప్పునీరు రావడంగానీ, భూగర్భజలాల్లోకి ఉప్పునీరు చొచ్చుకు రావడం గానీ ఆగిపోతుందని ఆయనకు చెప్పడమేగాక, బహిరంగ సభలో కూడా చెప్పాను. చాలా మంచి సూచన, తప్పకుండా

చేయిద్దామన్నారు. కానీ తీరా 2004 ఎన్నికలు సమీపిస్తుండడంతో ఔట్‌ఫాల్ షట్టర్ల ఏర్పాటు లేకుండానే పులిగడ్డ–పెనుమూడి వంతెన నిర్మాణం ప్రారంభమయ్యింది. నవయుగ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ చింతా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో వంతెన నిర్మాణం చక్కగా జరిగింది. ఆ కంపెనీ గతంలో జి.ఎం.సి. బాలయోగిగారు స్పీకర్‌గా ఉండగా యానాం–ఎదుర్లంక వంతెన నిర్మాణం చేసింది. ఈ వారథి రేపల్లె ప్రాంతం వారు కృష్ణా జిల్లాలోకి రావడానికి ఎంతో ఉపయోగంగా ఉంది.

**పార్లమెంట్ భవనంలో ఆచార్య ఎన్.జి. రంగా గారి విగ్రహం:**

నేను 10వ లోక్‌సభ సభ్యునిగా ఉండగా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకునిగా జనరల్ పర్పస్ కమిటీలో సభ్యునిగా వున్నాను. అప్పుడు పార్లమెంటు భవనంలో ఎన్.జి. రంగా గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించగా స్పీకర్ శివరాజ్‌పాటిల్ ఆమోదించారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి తెలియపర్చగా రాష్ట్ర ప్రభుత్వం రంగా గారి కాంస్య విగ్రహాన్ని తయారు చేయించింది. జి.యం.సి. బాలయోగి గారు స్పీకరుగా వుండగా 1998 జూలై 28న ఉప రాష్ట్రపతి కృష్ణకాంత్ గారు ఆవిష్కరించడం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. కేంద్ర కమ్యునికేషన్ శాఖా మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ గారికి ఆచార్య ఎన్.జి. రంగా శత జయంతి సందర్భంగా రంగా స్మారక పోస్టల్ స్టాంపు ముద్రించాలని కోరగా ఆమోదించినట్లు 14–9–2001న తెలిపారు. ఎన్.జి రంగా గారి గురించి పుస్తకమును కూడా ప్రచురించాలని నాటి స్పీకర్ బాలయోగి గారిని కోరాను.



**మైలవరంలో జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టు:**

మైలవరం ప్రాంత కక్షిదారులకు అందుబాటులో ఉండేందుకు మైలవరంలో జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టును మంజూరు చేయించాను. బస్టాండ్ సమీపంలో ఖాళీగా ఉంటూ ఉన్న పాత వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయించటానికి ఉత్తర్వులను ఇప్పించినా తదుపరి కాలంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధుల అలసత్వం కారణంగా ఈ నాటికీ ఈ కోర్టుకు శాశ్వత భవన సముదాయము ఏర్పడక పోవటం విచారకరం.

**జిల్లాస్థాయి సమీక్ష సమావేశాలకు విధిగా హాజరు :**

సింహాద్రి సత్యనారాయణ, అంబటి బ్రాహ్మణయ్య గార్లతో స్నేహంతో దివి తాలూకాతోను సన్నిహితమైన సంబంధాలేర్పడ్డాయి. కృష్ణా జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి ప్రజలు వారికి సమస్యలెదురైనప్పుడు నన్ను కలవడం, వారు చెప్పింది సావధానంగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత వరకు వారు నాదృష్టికి తెచ్చిన ప్రజాసమస్యల పరిష్కారానికి సహకారాన్ని అందిస్తూవుండేవాణ్ణి. జిల్లాపరిషత్ సమావేశాలు, జిల్లా అభివృద్ధి

సమీక్షా మండలి సమావేశాలు, జిల్లా ఇరిగేషన్ బోర్డు మీటింగులు, మొదలైన సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతువుండేవాణ్ని. 1978 నుంచి ఆ విధంగానే ఆయా సమావేశాలకు హాజరవుతుండడం అలవాటయింది. ఎందుకంటే జిల్లాలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, అవి జరగకపోవడానికి, జాప్యానికి కారణాలు, అవి అమలు చేయబడుతూవున్న తీరుతెన్నులు వంటి అంశాలపై చక్కని అవగాహన ఏర్పడుతుంది. అధికారుల్ని నిలదీసి ఆయా మంజూరైన పనులు ఎందుకు అమలు కావడంలేదని అడగడానికి అవకాశాలు అభిస్తాయి. నేను మంత్రిగా ఉండగా వివిధ జిల్లా స్థాయి సమావేశాల్లో కొందరు సభ్యులు, ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు వితండవాదనలు చేసినా ఓర్పుగా వాటికి అధికారులతో సమాధానాలినిప్పిస్తూ సమావేశాలు అర్థవంతంగా, హుందాగా జరగడానికి నావంతు కృషి చేస్తూవుండేవాణ్ని.

## రౌడీలకు, కబ్జాదారులకు సింహస్వప్నం ఎన్. సురేంద్రబాబు :



విజయవాడ నగర పోలీసు కమీషనర్ బదిలీ సందర్భంలో నాటి హోంమంత్రి టి. దేవేందర్‌గౌడ్ ఎవరిని వేయమంటారు అని నన్ను అడుగగా హైదరాబాద్ సిటీలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని విని ఉండటం వల్ల నేను ఎన్. సురేంద్రబాబును విజయవాడ సిటీ పోలీస్ కమీషనర్‌గా వేయమని కోరాను. అత్యంత సమర్థవంతంగా శాంతి భద్రతలను సురేంద్రబాబు కాపాడారు. ఆయన ఉన్నంత కాలం ఇద్దరు విజయవాడ ప్రముఖులు నగరంలో లేకుండా తప్పుకొన్నారు.

## సౌమ్యుడు, మృదుభాషి నడకుదుటి నరసింహారావు :

మత్స్యశాఖ మంత్రి నడకుదుటి నరసింహారావు (పెదబాబు) మరియు నేను అన్యోన్యంగా ఉండేవారం. ఒకే జిల్లాకు చెందిన మా మధ్య ఏనాడు భేదాభిప్రాయాలు రాలేదు. మత్స్యకారుల కుటుంబమునకు చెందిన నరసింహారావు జిల్లాలో మత్స్య రంగ అభివృద్ధికి పాటుపడ్డారు.

## సమర్థురాలు విజయవాడ నగర మేయర్ పంచుమర్తి అనూరాధ :



నేను మంత్రిగా ఉండగా విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికలు జరిగాయి. మంచి మెజారిటీలతో, మెజారిటీ తెలుగుదేశం కార్పొరేటర్లు ఎన్నికయ్యారు. పంచుమర్తి అనూరాధ మొట్టమొదటి మహిళా మేయర్‌గా ఎన్నికై పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం జరిగింది. ముందునుండి నాకు సన్నిహితుడైన కోనేరు శ్రీధర్ వి.జి.టి. వుడా సభ్యునిగా, కార్పొరేటర్‌గా ఇప్పుడు మేయర్‌గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరు అవినీతి మరక అంటని వ్యక్తులు కావడం నాకు సంతోషం కలిగిస్తూ వుంటుంది.

నా పరిశీలనలోకి వచ్చిన ప్రజా సమస్యలను నా వద్ద పర్సనల్ సెక్రటరీగా పనిచేసిన కనకమేడల సుభాష్‌చంద్రబోస్ మరియు పి.ఏ.గా చేసిన కోనేరు వెంకట సురేష్‌లు వదలిపెట్టకుండా ఫాలోఅప్ చేయడంవలన ఎన్నెన్నో సమస్యలను పరిష్కరించగలిగాము.



# సామాజిక సేవ

**కలవపాముల గ్రామంలో వెల్లంకి కుటుంబయ్య స్మారక భవనం:**

**మ**నకున్నంతలో మనం పుట్టి పెరిగిన గ్రామానికిగానీ, సమాజానికిగానీ ఎంతో కొంతమేరకు మన తోడ్పాటును అందించాలనే భావన నాలో ముందునుంచీ కలిగింది. 1970లో ఉయ్యూరులో నేను ఇల్లు నిర్మించిన తర్వాత నేను చిన్నప్పటినుంచి పెరిగిన మాతామహుని గ్రామం కలవపాములలో 'శ్రీ వెల్లంకి కుటుంబయ్య స్మారక భవనం' పేరుతో పశువుల ఆస్పత్రి, పాలకేంద్రం, యువకమండలిలకు ఉపయోగపడేవిధంగా భవన సముదాయాన్ని 1971లో కట్టించాము. 1971 జూలై 31న పశువుల ఆస్పత్రిని నాటి జిల్లా పరిషత్ చైర్మన్ పిన్నమనేని కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించగా ప్రజానాయకుడు కాకాని వెంకటరత్నంగారు ప్రారంభించారు.



**గండిగుంటలో వద్దే శోభనాద్రి హాల్:**

బెంగుళూరులో ఇంజనీరింగ్ చదువు పూర్తయినతర్వాత వ్యవసాయం చేస్తూవుండగా గండిగుంట గ్రామంలో గణపతి సచ్చిదానందస్వామిగారి ఆధ్వర్యంలో దత్త దేవాలయ నిర్మాణానికి కొద్ది సహకారాన్ని నా భార్య అందించింది. కళ్యాణమందిరం క్రింది అంతస్తు ఫ్లోరింగ్‌లో సగభాగానికి సహకారాన్ని అందించాను. ఉయ్యూరులోని సోమేశ్వరస్వామి ఆలయంలో ఫ్లోరింగ్‌ను నా అర్ధాంగి బసవరాజ్యం వేయించింది.

గండిగుంటలోని దత్తాశ్రమ ప్రాంగణంలో కార్యక్రమాలు ట్రస్ట్ సభ్యులు నాదెండ్ల సుబ్బారావు, అక్కినేని రామమోహనరావు మున్నగువారు చాలా చక్కగా నిర్వహిస్తూండడాన్ని గమనించిన నా అర్ధాంగి బసవరాజ్యం "పైన అంతస్తుకూడా వేస్తే పై అంతస్తులో పెళ్లి, కింది అంతస్తులో భోజనాలకు అనుకూలంగా ఉంటుందిగదా! మనం ఎన్నాళ్లు ఉంటామో తెలియదు, పై అంతస్తులో కళ్యాణమంటపం నిర్మాణానికి మన సహకారాన్నిస్తే బాగుంటుందిగదా" అని అనగా నేను కూడా సరేనన్నాను. తర్వాత గణపతి సచ్చిదానందస్వామిజీ ఆశ్రమానికి

వచ్చినప్పుడు పై అంతస్తు నిర్మాణానికి మా తాతగారు వడ్డే శోభనాద్రిగారి పేరున మేము పది లక్షల రూపాయల సహకారాన్ని ఇవ్వగలమని స్వామీజీకి తెలిపాను. నా మిత్రుడు వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్ అయిదు లక్షల రూపాయలు, మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు మరికొందరు లక్ష రూపాయల వంతున సహకారాన్నందించారు. ట్రస్టీలు నాదెండ్ల సుబ్బారావు, అక్కినేని రామమోహన్ రావు మున్నగు వారి పర్యవేక్షణలో పై అంతస్తు నిర్మాణం పూర్తయి, జనవరి 16, 2009 తేదీన స్వామీజీ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అమెరికాలో ఉండే స్వామీజీ భక్తులు పటేల్‌గారు కూడా హాజరయ్యారు.



ప్రారంభోత్సవ సభలో స్వామీజీ ఈ హాలుకు ఏ.సి. కూడా ఉంటే బాగుంటుందని అనగా హరీస్ ఎమ్. పటేల్‌గారు వెంటనే ఎ.సి. చేయించడానికి తన వంతుగా ఏడు లక్షల రూపాయల సహకారాన్ని ప్రకటించారు. వెలగపూడి వీర ప్రకాశ్ రావు, మోతుకూరు వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ రామకోటేశ్వరరావు, వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్,లతో సహా పలువురు సహాకారం అందించారు. ఎ.సి. కళ్యాణమంటపానికి 'వడ్డే శోభనాద్రి హాలు' అని స్వామీజీ నామకరణం చేశారు. అప్పటినుంచి ఉయ్యూరు ప్రాంత పౌరులకు వివాహాది శుభకార్యాలకు ఈ హాలు ఎంతో ఉపయోగపడుతూవుంది.

## ఉయ్యూరులో వడ్డే శోభనాద్రి-యు.జి.సి. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం:

విజయవాడ ఎం.పి.గా ఉన్న సమయంలో ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో వీణ ఆకారంలో ఆడిటోరియంను నిర్మింపజేయాలనే కోరిక నెరవేరకపోయినప్పటికీ ఆ భావన నా మనసులో కొనసాగుతూనే వచ్చింది. ఉయ్యూరు ఎ.జి., ఎస్.జి. సిద్ధార్థ కాలేజీలో ఇండోర్ స్టేడియం నిర్మించడానికి ప్రతిపాదనను ఒకదాన్ని రూపొందించి యు.జి.సి.కి పంపివున్నారు. అప్పుడు నేను వారితో మా పితామహులు వడ్డే శోభనాద్రిగారి పేరున ఇండోర్ స్టేడియం నిర్మాణానికి పదిలక్షల రూపాయల విరాళాన్ని ఇవ్వగలనని తెలియజేశాను. వారు ఈ విషయాన్ని అకాడమీ పెద్దలు నల్లూరి వెంకటేశ్వర్లు, పాలడుగు లక్ష్మణరావు, యార్లగడ రాజగోపాలరావు ప్రభృతులకు తెలియపరచగా, "చాలా సంతోషం! చాలా మంచి వ్యక్తి, గొప్ప వ్యక్తి శోభనాద్రిగారు" అని ఆమోదం తెలిపారు. హైదరాబాదులో ఆర్కిటెక్ట్ ధనుంజయ్‌తో ఈ స్టేడియం రూపకల్పనకు సంబంధించిన చర్చల



సందర్భంగా బెంగుళూరులోని చౌడయ్య మెమోరియల్ హాలు సంగీత కచేరీలకు, నాటకాలకు, సభలకు ఉద్దేశించినది. మన ఉయ్యూరులో నిర్మిస్తున్నది స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం కాబట్టి బ్యాట్ ఆకారాన్నిస్తే బాగుంటుందని ఆయన అనగా ఆ సూచన బాగుందని భావించి ఆ ఆకారంలోనే డిజైన్ చేసి నిర్మించడం జరిగింది.

జగ్గయ్యపేట సమీపంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సురేష్‌బాబుగారి ఆధ్వర్యంలోని పారమౌంట్ బిల్డింగ్ సొల్యూషన్స్‌వారు నిర్మాణాన్ని చేపట్టి పూర్తిచేశారు. ఈ ఇండోర్ స్టేడియం ఎప్పుడైనా కళాశాల వార్షికోత్సవాల సందర్భంలో గానీ, ఎవరైనా ప్రముఖ విద్యావేత్త ఎక్కువమంది విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించడానికి అనుకూలంగా ఉండడానికి రీసౌండ్ రాకుండా లోపల గోడలకు, పైన శబ్దాన్ని గ్రహించే వాల్ క్లాడింగ్ చేయించాం. ఫలితంగా రీసౌండ్ చాలావరకు తగ్గి సభలు, సమావేశాలు జరపడానికి ఉపయుక్తంగా తయారయ్యింది. 24 ఏప్రిల్ 2004న కేంద్ర మానవ వనరుల సహాయమంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి శంకుస్థాపన చేశారు. 2012 డిసెంబరు 30న కేంద్ర వాణిజ్యశాఖ సహాయమంత్రి శ్రీమతి పురంధరేశ్వరి ప్రారంభించవలసి ఉన్నప్పటికీ కారణాంతరాలవల్ల ఆమె రాలేకపోయినందువల్ల 'శ్రీ వడ్డే శోభనాద్రి – యు.జి.సి. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం'ను మచిలీపట్నం పార్లమెంటుసభ్యుడు కొనకళ్ళ నారాయణరావుగారు ప్రారంభించారు. ఈ స్టేడియానికి కొనకళ్ల నారాయణరావుగారు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి నిధులనుంచి అయిదు లక్షల రూపాయల సహకారాన్ని అందించారు. రాజ్యసభ సభ్యుడు శ్రీ జె.డి.శీలం, ఐ.ఎ.యస్. తన పార్లమెంటు నిధులనుండి మూడులక్షల రూపాయలు అందించారు.


ఉయ్యూరులో యాదవుల కోదండరామ సాయి దేవాలయంలో షిర్డీ సాయి పాలరాతి విగ్రహాన్ని నా భార్య బసవ రాజ్యం రాజస్థాన్ నుండి తెప్పించి అందించింది. అక్కడే వినాయకుని విగ్రహానికి భారీ వ్యయంతో వెండి అలంకరణ వస్తువులను చేయించింది. గురజాడలో అంకమ్మతల్లి విగ్రహానికి వెండి కిరీటము చేయించింది.

**ఉయ్యూరులో లయన్స్ డయాలిసిస్ సెంటర్‌కు భూదానం:**

లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ తరపున ఉయ్యూరులో డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి రూ.60 లక్షలు విలువ చేసే స్థలాన్ని రెండేళ్ళ క్రితమే ఇవవ్వడానికి అంగీకరించినా ఇప్పటికీ లయన్స్ సంస్థ వారు ఆ కార్యక్రమాన్ని ప్రారంభించకపోవటం నాకు చాలా విచారాన్ని కలిగిస్తూ ఉంటుంది.



★★★



# విదేశీ పర్యటనలు

**ఇండోనేషియా పర్యటన:**

ఎనిమిదవ లోక్‌సభలో సభ్యునిగా ఉండగా నాటి లోక్‌సభ స్పీకర్ బలరామ్ జక్కర్‌గారి నాయకత్వంలో ఇండోనేషియా పర్యటనకు వెళ్లాం. ఇండోనేషియాలో ఇప్పటికీ ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినప్పుడు రామాయణం, మహాభారతంలోని కొన్ని భాగాలను ప్రదర్శిస్తూ వుండడం ఆశ్చర్యాన్ని కలిగించింది. బోరోబదుర్ అనే ప్రదేశంలో చాలా పెద్ద బౌద్ధ స్తూపం ఉంది. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆలయాలున్నాయి.

ఆ టూర్‌లోనే సింగపూర్‌ను కూడా సందర్శించాం. సింగపూర్ చిన్న ద్వీపం. పరిశుభ్రతకు, ప్రజల్లో నెలకొనివున్న క్రమశిక్షణకు సింగపూర్ ప్రసిద్ధిచెందింది. ఆ దేశ అభివృద్ధిలో అధ్యక్షుడు లీ కాన్ యూ గణనీయమైన పాత్రను నిర్వర్తించారు.

**పలుదేశాల పర్యటన:**

8వ లోక్‌సభలో సభ్యునిగా ఉండగానే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకవర్గ సభ్యుడిగా అన్నగారు ఎన్.టి. రామారావుగారు నన్ను నియమించారు. నాతోపాటు పార్లమెంటు సభ్యులుగా ఉన్న మద్దూరు సుబ్బారెడ్డిగారు, శాసనసభ్యుడిగా ఉన్న డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, అల్లు భానుమతి, శాస్త్రవేత్త మొవ్వా రామారావు, రైతు నాయకుడు మల్లెల పద్మనాభరావులను బోర్డు సభ్యులుగా నియమించారు. బోర్డు సభ్యులం మా స్వంత ఖర్చులతో కొన్ని దేశాల్లో వ్యవసాయ రంగం ప్రగతి, రైతుల స్థితి గతులు తెలుసుకుందామని భావించాం. నార్త్ వెస్ట్ అనే అమెరికన్ విమానయాన సంస్థతో మల్లెల పద్మనాభరావుగారు సంప్రదించి, పర్యటన ఏర్పాట్లు చేశారు. 69 రోజుల పాటు 8 దేశాల్లో పర్యటనకు మాకైన ఖర్చు తలకు కేవలం విమాన ఛార్జీల నిమిత్తం రూ. 25,500 మాత్రమే.

ఫిలిప్పీన్స్ దేశంలో అంతర్జాతీయ వరి పరిశోధనాసంస్థకు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ గారు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. మా బోర్డు సభ్యుల్ని ఆ సంస్థను సందర్శించమని వారు ఆహ్వానించారు. వారు వారి సతీమణి ఎంతో ఆదరాభిమానాలను చూపించారు. ప్రపంచ ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త అయినప్పటికీ స్వామినాథన్ గారు ఏమాత్రం గర్వంగానీ, అతిశయంగానీ లేని వ్యక్తి. మనీలాలోఉండగా అక్కడ ఫిష్ కేజ్ కల్చర్ సందర్శించాము.

నైలాన్ వలను నీటిలో గెడలతో కట్టి చేపలను పెంచడం చూశాము. ఇదే విధానాన్ని కొల్లేరు సరస్సులో అమలుపరిస్తే ఎంతో ఉపయోగం ఉంటుంది. కొల్లేరు సరస్సులో వేలకు వేలు ఎకరాలలో ఎత్తుగా మట్టికట్టలతో చెరువులు నిర్మించడం వలన కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల నుండి భారీగా చేరే వరద నీరు ఉప్పుటేరు ద్వారా త్వరగా సముద్రంలోకి వెళ్ళడానికి ఆటంకము కలుగుతూ వుంది. కేజ్ కల్చర్‌ను అనుసరిస్తే మట్టి కట్టలు తొలగించవచ్చు.

హాంకాంగ్‌లో ఎఫ్.ఎ.ఓ. రీజనల్ ఆఫీస్‌ను, నేషనల్ ఇన్‌లాండ్ ఫిషరీస్ ఇన్స్టిట్యూట్‌ను, రైస్ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించాము. ప్రసిద్ధి చెందిన ఎమరాల్డ్ బుద్ధ క్షేత్రాన్ని చూశాము.

అమెరికాలో న్యూయార్క్, వాషింగ్‌టన్ డి.సి., కాన్సస్ యూనివర్శిటీ, లాస్ ఎంజిల్స్ యూనివర్సల్ స్టుడియో, కాలిఫోర్నియాలో పండ్ల తోటలను, డిస్నిలాండ్‌ను, డెట్రాయిట్, సెయింట్ లూయీస్, నయాగరా జలపాతం మున్నగు వాటిని సందర్శించాము. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో రూరల్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్‌ను సందర్శించాము. టోక్యోలో ఎగ్రికల్చరల్ యూనివర్శిటీకి వెళ్ళాం. అక్కడ వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్న యంత్ర పరికరాలను చూశాం. బ్యాంకాక్‌లో వ్యయసాయ యూనివర్శిటీ మరియు వాణిజ్య సరళిలో పూలను ఉత్పత్తి చేస్తున్న కేంద్రాన్ని సందర్శించాం.

10వ లోక్‌సభకు ఎన్నికైన తర్వాత రాజ్యసభ సభ్యుడు సత్యపాల్ మిట్టల్ నాయకత్వంలో పార్లమెంటు సభ్యుల బృందం చైనాను సందర్శించాం. చైనాలో జనాభా నియంత్రణ కార్యక్రమాలను, ఆర్థిక ప్రగతిని పరిశీలించడానికి వెళ్ళాం. కుటుంబానికి ఒక్క బిడ్డ విధానం అక్కడ ఉంది. బీజింగ్‌లో తియానన్‌మెన్ స్క్వేర్, ఫర్‌బిడెన్ సిటీ (ఎర్రకోట), చైనా గ్రేట్ వాల్, గిలిన్‌లో పర్యాటకంగా ప్రసిద్ధి చెందిన గుహలను చూశాం.

ఇంగ్లాండులోని బర్మింగ్‌హాంలో ఉగాది వేడుకల సందర్భంగా యూరోపియన్ తెలుగు అసోసియేషన్ (ఈటా) ఆహ్వానంపై 2003లో ఇంగ్లాండు వెళ్లాను. నాతోపాటు కళారంగంపట్ల విశేషమైన ఆసక్తి కలిగిన రమణమూర్తి, నటులు ఉదయ్‌కిరణ్, రాజేంద్రప్రసాద్ ప్రభృతులుకూడా పాల్గొన్నారు. ఆ సందర్భంలో లండన్‌లో డాక్టర్ సోమేశ్వరరావు గారి ఇంటివద్ద ఆతిథ్యం తీసుకుని అనంతరం బర్మింగ్‌హాం వెళ్లాను. బర్మింగ్‌హాంలో డాక్టర్ చాపరాల బాబూరావుగారి ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి.

### ప్రపంచ వ్యవసాయ సదస్సు-2003 :

2003 మే 18 నుంచి 20వ తేదీవరకు అమెరికాలోని సెయింట్ లూయీస్‌లో జరిగిన 'వరల్డ్ అగ్రికల్చరల్ ఫోరమ్' సమావేశానికి హాజరయ్యాను. 'ద మోస్ట్ క్రిటికల్ బ్యారియర్స్ టు అడ్వాన్సింగ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్స్ గ్లోబల్లీ' (ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ప్రగతికి కీలకమైన అవరోధాలు) అనే అంశంపైన జరిగిన ఆ సమావేశంలో భారతదేశంలో

సాధించబడిన వ్యవసాయ ప్రగతి, భూసారం, సాగునీటి వనరులు, ప్రపంచ విస్తీర్ణంలో కేవలం 2.3 శాతం భూవిస్తీర్ణం కలిగివుండి భారతదేశం ప్రపంచ జనాభాలో 16 శాతం మందికి ఆహారభద్రతను సమకూర్చవలసిన ఆవశ్యకత ఉందని, వర్షాభావ పరిస్థితుల్ని తట్టుకోవడానికి ఉప్పునీటిలో కూడా పంట పండించడానికి అవసరమైన రకాల విత్తనాల్ని బయోటెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందించవలసిన అవసరం ఉందని చెప్పాను. ప్రపంచ వాణిజ్య సంస్థ విధి విధానాలు వర్ధమాన దేశాల ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నాయని, డబ్ల్యూ.టి.ఓ. నియమాల్ని ధనికదేశాలు అమలుచేసిప్పటికీ ఆ దేశాల్లో వ్యవసాయరంగానికి సబ్సిడీలు హెచ్చుస్థాయిలో కొనసాగుతూనే ఉంటాయని, దిగుమతి సుంకాలు హెచ్చుస్థాయిలోనే విధించబడుతూనే ఉంటాయని, ఎగుమతి సబ్సిడీలను పూర్తిగా ఉపసంహరించాలని, వర్ధమాన దేశాలనుంచి అభివృద్ధి చెందిన దేశాల్లోకి ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై కఠినమైన నాణ్యతా ప్రమాణాల్ని విధిస్తున్నారని, ఇది న్యాయం కాదని చెప్పాను. కనుక అభివృద్ధి చెందిన దేశాల్లో బ్లూ బాక్స్ సబ్సిడీలను ఉపసంహరించాలని డిమాండ్ చేశాను. వ్యవసాయ శాస్త్రవేత్త ఆల్‌దాస్ జానయ్య నాతో వచ్చారు.

వాషింగ్‌టన్ డి.సి.లో ఇంటర్‌నేషనల్ ఫుడ్‌పాలసీ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఇఫ్రీ) లో జరిగిన సమావేశంలో పాల్గొన్నాను.అందులో పనిచేస్తున్న సురేష్‌బాబు చాలా చక్కటి సహకారాన్ని అందించారు. అప్పట్లో ఇఫ్రీ డైరెక్టర్ జనరల్‌గా వున్న అశోక్ గులాటీ దరిమిలా మన దేశంలో వ్యవసాయ ధరల కమిషన్ ఛైర్మన్‌గా చేసారు.

తిరుగు ప్రయాణంలో నెదర్లాండ్స్‌లోని వ్యాంగింగిన్ యూనివర్శిటీని మే 27-29 తేదీలలో సందర్శించాను. వైస్ ఛాన్సలర్ బి.యఫ్. వ్యానాంగ్ వి.ఆర్.ను కలిశాను. సాగునీటిని సమర్థవంతంగా మొక్కలకు అందజేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని మన వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా బాపట్ల మున్నగు ప్రాంతాల్లో పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఇక్కడ కూడా శాస్త్రవేత్తలతో డబ్ల్యూ.టి.ఓ,జన్యు మార్పిడి ఆహార పంటలు అంశాలపైన చర్చించడం జరిగింది. అక్కడ శాస్త్రవేత్తలు జన్యుమార్పిడి ఆహార పంటలపట్ల వైముఖ్యతను వ్యక్తం చేశారు. నెదర్లాండ్స్‌లో పుష్పములను పెద్ద ఎత్తున పండిస్తూ ఉంటారు. సముద్ర మట్టము కన్నా కొంత భూభాగం పల్లంగా ఉండుట వలన విండ్‌మిల్స్‌తో నీటిని పంప్ చేస్తూ ఉంటారు.

అక్కడనుంచి జర్మనీలోని బెర్లిన్ నగరం వెళ్ళాను. బెర్లిన్ గోడ ఆనవాళ్లను చూశాను. బెర్లిన్ యూనివర్శిటీని సందర్శించాను. ప్రముఖ కమ్యూనిష్టు సిద్ధాంతకారుడు ఎంగెల్స్ ఆ యూనివర్శిటీలో పనిచేశారు. ఆయన కాంస్య విగ్రహం సందర్శకుల్ని ఆకర్షిస్తూవుంటుంది.

2002 సెప్టెంబర్ 15న చైనాలోని బీజింగ్‌లో జరిగిన అంతర్జాతీయ వరి కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనవలసినదిగా ఆహ్వానించారు. వెళ్ళబోతూ ఉండగా కొద్ది సమయం ముందు అకస్మాత్తుగా తీవ్రమైన నడుంనొప్పి వచ్చి ప్రయాణం ఆపుకోవలసి వచ్చింది.

## డబ్ల్యు.టి.ఓ.లో చైనా – భారత్ సహకారం:

2003 నవంబర్ 26నుంచి 28వరకు షెంగ్జెన్‌లో డబ్ల్యు.టి.ఓ. పరిధిలో చైనా–భారత్ ఆర్థిక సహకారం, అభివృద్ధి' అనే అంశంపై జరిగిన సమావేశంలో స్వాగతోపన్యాసం చేశాను. చైనా డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ వారి సంయుక్త భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహించబడింది. ధనిక దేశాల్లో చాలా అత్యధిక స్థాయిలో వారి దేశాలనుంచి ఎగుమతులకు సబ్సిడీలు అందిస్తూ, ఇండియా, చైనాలాంటి వర్ధమాన దేశాలు ఎగుమతుల సబ్సిడీలు ఇవ్వరాదని ఆంక్షలు విధించడం ఎంతమాత్రమూ సమంజసంకాదని, ధనిక దేశాలు గ్రీన్‌బాక్స్, బ్లూబాక్స్ పేరిట చాలా హెచ్చు స్థాయిలో సబ్సిడీలు కొనసాగిస్తూండడంవల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఆ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తక్కువస్థాయిలో ఉండి వర్ధమాన దేశాలనుంచి ఎగుమతులకు అవరోధంగా పరిణమించి రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని, దీని విషయంలో సమిష్టిగా పోరాడాలని పేర్కొన్నాను. చైనా జనాభా పెరుగుదలను జయప్రదంగా అరికట్టగలిగిందని అభినందించాను.

## డబ్ల్యు.టి.వో.పైన పారిస్‌లో అంతర్జాతీయ సదస్సు

2005 అక్టోబర్‌లో పారిస్‌లో 'ప్రపంచ వాణిజ్యసంస్థ నేపథ్యంలో లబ్ధిదారులు అనుసరించాల్సిన వ్యూహాలు, నిర్వహణ విధివిధానాలు' అనే విషయంపై జరిగిన చర్చలో పాల్గొన్నాను. నేను, హైదరాబాద్‌కు చెందిన కె.ఎస్.గోపాల్ పాల్గొన్నాం. 2005 డిసెంబర్‌లో జరగనున్న ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్యదేశాల మంత్రుల సమావేశంలో లేవనెత్త వలసిన అంశాల గురించి, భారత రైతుల ఆలోచనల్ని ఈ సమావేశంలో ప్రస్తావించాను. వర్ధమాన దేశాల్లోని రైతుల ప్రయోజనాలకు భంగకరంగాను, వారు పండిస్తూ వున్న వ్యవసాయోత్పత్తుల ధరల్ని పరోక్షంగా దెబ్బతీస్తూ వున్న, ధనిక దేశాల్లో వ్యవసాయ రంగానికి ఇస్తున్న బ్లూబాక్స్ సబ్సిడీలను సంపూర్ణంగా ఉపసంహరించాలి, లేదా యాంబర్‌బాక్స్‌లో కలపాలని పేర్కొన్నాను.

ఎగుమతి సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేయాలని, అమెరికా దేశంలో డీకపుల్డ్ ఇన్‌కమ్ సపోర్ట్, పంట వేయకుండా వదలివేసిన భూములకు ఇచ్చే మొత్తాన్ని యాంబర్‌బాక్స్ సబ్సిడీల్లో కలపాలని, ప్రత్యేకంగా పంటలకు ఇచ్చే సబ్సిడీని ఎరువులు, ఋణపరపతి, సాగునీరు మున్నగు అంశాలపై ఇచ్చే సబ్సిడీలతో కలపాలని, ధనిక దేశాల్లో దిగుమతి సుంకాల స్థాయిని తగ్గించాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో దిగుమతులపైన 'కోడెక్స్ ఆలిమెంటారిస్' నిర్ణయించిన నాణ్యతాప్రమాణాలకన్నా ఇంకా కఠినంగా నిర్ణయిస్తూండడంవల్ల వర్ధమాన దేశాలనుంచి ఎగుమతులకు ఆటంకం కలుగుతూందని, ధనిక దేశాలకు ఉన్న మాదిరిగానే వర్ధమాన దేశాలకు కూడా 'స్పెషల్ అండ్ డిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్'కు అవకాశం ఉండాలని, కేవలం 36 దేశాలకు మాత్రమే ఉన్న 'స్పెషల్ సేఫ్‌గార్డ్ క్లాజ్'కు గల అవకాశాలు, సభ్యదేశాలన్నింటికీ వీలుండాలని, వర్ధమాన దేశాల్లో అత్యధిక శాతం ప్రజానీకం వ్యవసాయమే జీవనాధారంగా

ఉంటూ, అందులోనూ అత్యధికశాతం సన్నకారు, చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు అయినందువల్ల వారికి ఆహార భద్రత, గ్రామీణ ఉపాధి అవకాశాల్ని పరిరక్షించడానికి 'లైవ్‌లీహుడ్ సెక్యూరిటీ బాక్స్'ను ఏర్పరచాలని సూచించాను. లేబర్ స్టాండర్డ్స్‌ను ఐ.ఎల్.ఓ.లో చర్చించాలి తప్ప డబ్ల్యూ.టి.ఓ.లో లేవనెత్తడానికి వీలులేదని సవివరంగా ప్రసంగించాను.

**కొన్ని కీలక సమావేశాలు:**

దోహా రౌండ్ డబ్ల్యూ.టి.ఓ. చర్చల్లో 'భారత వైఖరి, యూరోపియన్ యూనియన్ –భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' అనే అంశాలపైన స్పష్టతను కల్గించడానికి, విధానపరమైన చర్చకు న్యూఢిల్లీలోని నెదర్లాండ్స్ ఎంబసీవారు, రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఫర్ డెవలప్‌మెంట్ కంట్రీస్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్.ఐ.ఎస్.) 2010 ఫిబ్రవరి 16న న్యూఢిల్లీలోని ఇండియా హేబిటాట్ సెంటర్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నాను.

విజయవాడలో అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ వారు "ప్రపంచవాణిజ్య సంస్థ–వ్యవసాయము అనుబంధ విభాగాలపై ప్రభావము" అను అంశంపై నిర్వహించిన సెమినార్‌లో నేను, డాక్టర్ శివాజీ, వ్యవసాయ కమిషనర్ అజయ్ కల్లాం, ఎర్రంరాజు, జిల్లా కలెక్టర్ మీనా, మండవ జానకిరామయ్య పాల్గొన్నాము. డబ్ల్యూ.టి.ఓ. నిబంధనల వలన వ్యవసాయం, డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీ మున్నగు రంగాలపైన భవిష్యత్తులో సంభవించగల పరిణామాలు, అధిగమించటానికి అనుసరించవలసిన వ్యూహాల గురించి వివరించాను.

★ ★ ★



# సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

మొట్టమొదటిసారి 1972 సార్వత్రిక ఎన్నికల్లో ఉయ్యూరు శాసనసభ నియోజక వర్గంనుంచి మిత్రపక్షాలు బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన నాటినుంచి 2004 సార్వత్రిక ఎన్నికల్లో మైలవరం శాసనసభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశంఅభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయేవరకు మొత్తం 10 పర్యాయాల్లో అయిదు పర్యాయాలు పార్లమెంటుకు, 5 పర్యాయాలు శాసనసభకు పోటీచేయడం జరిగింది. ఒక్క 1999 నుంచి 2004 వరకు మాత్రమే అధికారిక పదవిలో ఉన్నాను. అంతకుముందు కాలమంతా దాదాపు ప్రతిపక్ష పాత్రే. నా రాజకీయ ప్రస్థానంలో నాకడుగడుగునా సహకరించి, ప్రోత్సహించిన వారెందరో వున్నారు. వారిని స్మరించుకుని, వారికి కృతజ్ఞతలు తెలియజెప్పడం నా కనీసధర్మంగా భావిస్తూ, కొన్ని పేర్లను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. స్థలాభావం కారణంగాగానీ, మరే కారణం వల్లగానీ కొన్ని పేర్లు ఉదహరించలేకపోతున్నందుకు క్షంతవ్యుణ్ని.

**న్యూఢిల్లీ:** అట్లూరి కోటేశ్వరరావు, అలపాటి వెంకటేశ్వరరావు, ఈశ్వర ప్రసాద్.

**ముంబాయి:** బోంబే ఆఫ్‌సెట్ ప్రెస్ కొమ్మూరు సత్యనారాయణ.

**చెన్నై:** డాక్టర్ వి.ఎల్.దత్, అట్లూరి మల్లేష్ రావు, అనుమోలు రామకృష్ణ, ఎ.ఎస్.ఆర్.చౌదరి, ఆనంద్, కోనేరు ప్రసాద్.

**బెంగుళూరు:** పొట్లూరి రాజమోహన రావు, తుమ్మూరు సత్యనారాయణరెడ్డి, గాద్రేజ్, భరత్ టాండన్, వెల్లంకి సుబ్రహ్మణ్యం.

**తిరుపతి:** గల్లా రామచంద్ర నాయుడు

**తణుకు:** ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్, బోళ్ల బులిరామయ్య.

**హైదరాబాద్:** వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్, పాతూరి రామారావు, రావెళ్ల జగన్మోహనరావు, కట్టా వెంకటేశ్వర్లు, వెలగపూడి శివరామకృష్ణా రావు, కిలారు మాధవరావు, ఈశ్వర్ చంద్, సి.కె. రావు, కొడాలి కేశవరావు, సి.వి.రావు, పరుచూరి హనుమంతరావు, దాసరి జయరమేష్, బొప్పన గంగాధర చౌదరి, పిన్నమనేని లక్ష్మణరావు, డి. రామానాయుడు, కె.పి. కిషోర్, వెల్లంకి వెంకటేశ్వరరావు, చల్లా రాజేంద్రప్రసాద్, నాదెళ్ల వెంకట సుబ్బారావు, కొడాలి మల్లికార్జునరావు, అజేంద్ర, అజయ్, కె.ఎన్.రావు, వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సుజిత్‌రెడ్డి, కామినేని సూర్యనారాయణ, సిరిపురపు కుటుంబరావు, జాస్తి రవిచంద్ర, విజయ్, వి.సి.

జనార్దనరావు, పి. బాబుల్‌రెడ్డి, నవభారత్ పున్నయ్య, దేవినేని సీతారామయ్య, పిన్నమనేని తిరుమలరావు, యార్లగడ్డ రాజశేఖర్, బ్రహ్మారెడ్డి, జి.రామరాజు, బిల్డర్ రాజశేఖర్, జాస్తి రవిచంద్ర, యలమంచిలి మనోహర్, జె.ఎస్. కృష్ణమూర్తి, సుంకర అప్పారావు, డాక్టర్ చలసాని రాధాకృష్ణ, కిలారు ప్రసాద్, కోటపాటి మురహరిరావు, వై.యోగేశ్వర రావు, మండవ ప్రభాకర్, పరుచూరి విద్యాసాగర్, యమ్.వి.సుబ్బయ్య, వై. రవికుమార్, చింతా విశ్వేశ్వరరావు, ఆర్.టి. రవి, దేసు అశోక్‌కుమార్, లెఫ్టినెంట్ జనరల్ ఎ.ఎస్. రావు, కాకతీయ పి.ఆర్.లక్ష్మణరావు, పల్లెంపాటి వెంకటేశ్వర్లు, అడుసుమిల్లి కృష్ణమూర్తి, టి.ఎల్. ప్రసాద్, మాగంటి రమణారావు, కొడాలి రాజారావు, కొడాలి గాంధీరాజు, బొల్లినేని కృష్ణయ్య, కిన్నెర స్టీల్స్ రామారావు, గుళ్లపల్లి రామకృష్ణ, విఠల్ చరణ్ దాస్, స్వామినాథన్, పిన్నమనేని రాఘవేంద్ర రావు, కోనేరు వెంకటక్రిష్ణ, కె.వి. సురేష్, అడుసుమిల్లి సీతారామారావు, భీమయ్య ప్రభృతులు.

**ఏలూరు:** వి.వి. గోపాలకృష్ణ, అవిర్నేని సోమేశ్వరరావు, కొమ్మన రత్నాకరరావు, కాసరనేని గోపాలకృష్ణయ్య, మాగంటి భూపతిరావు, డాక్టర్ ఎం.ఎన్.బి. సీతారామస్వామి, యనమదల రామదాసు.

**ఒంగోలు:** ఆళ్ళ వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటసుబ్బయ్య, చుండూరు రంగారావు, ఎన్.వి. సుబ్బయ్యచౌదరి, దశరథరామయ్య, కొండల్రాయుడు, చుంచు శేషయ్య ప్రభృతులు.

**గుంటూరు:** డాక్టర్ వై.శివాజీ, బొమ్మిడాల కృష్ణమూర్తి, పావులూరి కృష్ణకుమార్, మాదల సుధాకర్, రమేష్‌బాబు, జంపాల కృష్ణారావు, గుళ్లపల్లి రామారాయుడు, వడ్డే శివరామప్రసాద్, జాగర్లమూడి నరేంద్ర, జి. అరుణాచలం, యు. వెంకట్రావు ప్రభృతులు.

**విశాఖపట్టణం:** వి. తపోవర్ధన్, సుదర్శనస్వామి, కంభంపాటి హరిబాబు, వల్సరాజ్, అన్నే బాలాజీ, రాధాకృష్ణ, ఎ.వి.ఎల్. నరసింహారావు ప్రభృతులు

**భీమవరం:** యు.కె. విశ్వనాథరాజు

**మండపేట:** పాలచర్ల శ్రీనివాస్

**తొర్రేడు:** కాట్రగడ్డ సత్యనారాయణ

**విజయవాడ:** ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ అకాడమీ, ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య, పాలడుగు లక్ష్మణరావు, మొక్కపాటి లక్ష్మీనారాయణ, ధనేకుల రవీంద్రనాథ్ టాగూర్, కట్నేని కృష్ణమూర్తి, బొమ్మారెడ్డి సీతారెడ్డి, వల్లభనేని వెంకట్రామయ్య, కాజ వెంకటేశ్వరరావు, వల్లభనేని వెంకటాద్రి, తుమ్మల రంగారావు, మలినేని రాజయ్య, గారపాటి వెంకటేశ్వరరావు, అచ్చయ్య, పాండు, యలమంచిలి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ ఓంకార్, ఎం. ఆంథోనీరాజు, చిగురుపాటి బాలనాగేశ్వరరావు, పర్వతనేని మాధవరావు, వల్లూరిపల్లి కేశవరావు, వల్లూరిపల్లి ప్రభుకిషోర్, సూరెడ్డి వెంకటేశ్వరరావు (ఎర్రబాబు), చలసాని అజాద్‌కుమార్, జి.ఎస్.రాజు, మేజర్

సూర్యదేవర సురేష్ బాబు, కడియాల వెంకటేశ్వరరావు, సి.ఎస్.ఎస్.రావు, మెకానిక్ ఆంజనేయులు, నందమూరి సుభాష్‌చంద్రబోస్, ఉప్పలపాటి సూర్యనారాయణబాబు, పుట్టగుంట సత్యనారాయణ, చిగురుపాటి చౌదరి, పోలవరపు మోహన్, నరసింహారావు, జి.ఎస్.ఎన్. బెనర్జీ, గుళ్లపల్లి మాధవరావు, తుమ్మల వెంకటకృష్ణారావు, తుమ్మల శ్రీకృష్ణమూర్తి, ముత్తవరపు వెంకటేశ్వరరావు, ముత్తవరపు మురళీకృష్ణ, కాట్రగడ్డ నరసయ్య, నార్ల వినయ్, జాస్తి రవి, త్రిపురనేని వెంకటేశ్వరరావు, పర్వతనేని ప్రభాస్, కాళేశ్వరి కృష్ణారావు, చలసాని రవి, ఫైనాన్సియర్ సుంకర సత్యనారాయణ, పర్వతనేని సుభాస్‌చంద్రబోస్, పర్వతనేని కోటేశ్వరరావు, జాలాది రాఘవేంద్రరావు, చెరుకూరి రామారావు, అజీజ్, మలినేని నారాయణప్రసాద్, వై. రాధాకృష్ణ, ఐలా రాజేంద్రప్రసాద్, డాక్టర్ కాట్రగడ్డ నందకుమార్, కోనేరు మధుసూదనరావు, నల్లూరు వెంకటరత్నం, రామినేని నాగేంద్రబాబు, డాక్టర్ వై.వి.రావు, డాక్టర్ లక్ష్మీ సలీమ్, డాక్టర్ సి.పి. రావు, డాక్టర్ కొడాలి రామకృష్ణ, డాక్టర్ సూరపనేని వేణుగోపాలరావు, డాక్టర్ కిలారు బుచ్చిబాబు, డాక్టర్ కొల్లి ప్రసాద్‌రావు, వై.వి. రావు (స్వాతంత్ర్య సమరయోధుడు), పొట్లూరి సాయిబాబు, పాలడుగు వీరభద్రరావు, కొల్లి రామమోహనరావు, మేడికొండ మురళి, యలమంచిలి ఈశ్వరరావు, పొట్లూరి రాఘవేంద్రరావు, కొడాలి బాబూరావు, యలమంచిలి గౌరంగబాబు, బొప్పన రాఘవేంద్రరావు, పోలీసు మోహనరావు, కేశినేని నాని, యార్లగడ్డ పాపారావు, చిగురుపాటి మృత్యుంజయరావు, వెలగపూడి శంకరబాబు, చిగురుపాటి వరప్రసాద్, ఎన్. తులసీప్రసాద్, ఇ.ఎస్.ఎస్.ప్రసాద్, డాక్టర్ కొడాలి వెంకటసుబ్బారావు, అక్కినేని బలరాం, పి.వి. చలపతిరావు, కానూరి జగదీష్‌ప్రసాద్, కానూరి వెంకటరత్నం, మలినేని రంగాప్రసాద్, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ఫ్రూట్‌స్టాల్ అజాద్, కోగంటి సారథి, కోగంటి సాంబశివరావు, పెద్దు బలరాం, టి.టి. ప్రకాశరావు, కృష్ణమూర్తి, కోడూరు నాగేశ్వరరావు, కడియాల బాబు, పి.ఆర్.సిమెంట్స్ కె.ఎస్.ఎన్ ప్రసాద్, రవి, పొట్లూరి సాయిబాబు, మాగంటి అవధాన్లు, డి.టి.సి. బాలకృష్ణనాయుడు, ఆర్.టి.ఓ. వెంకటేశ్వర్లు, ఎమ్.వి.ఐ. పెరుమాళ్ళు చనుమోలు రామారావు, చనుమోలు నరసింహారావు, వి.వి. కృష్ణారావు, శ్రీమతి కోటేశ్వరమ్మ, ఎస్.గణేష్, వాసిరెడ్డి భూపాల్‌ప్రసాద్, భోగినేని రవి, తమ్మా వినోద్‌రెడ్డి, ఆర్. ధర్మారావు, కిలారు విద్యాసాగరవర్మ, నిమ్మగడ్డ నాగేశ్వరరావు, దండమూడి స్టాలిన్‌బాబు, ఆలీఖాన్, రామినేని సాంబశివరావు, యలమంచిలి పాపారావు, బలుసు నాగేశ్వరరావు, లింగం శివరామకృష్ణ, నాదెళ్ళ మాధవరావు, పోతిన ప్రకాశరావు, వీరమాచినేని గోపాలరావు, యార్లగడ్డ రవికిరణ్, శ్రీనివాస హేచరీస్ డాక్టర్ సోమిరెడ్డి, పర్వతనేని ప్రసాదరావు, సుంకర వెంకట బసవారావు, వేములూరి వెంకటరత్నం, పోసాని భాస్కరరావు, చుక్కపల్లి కుశలవ, మండవ జానకిరామయ్య, ముసునూరి శివాజీ, రావెళ్ళ సుబ్బయ్య, స్వాతి బలరాం, చలసాని వెంకటనారాయణరావు, లింగం వీరరాఘవరావు, ఆర్.వి.చౌదరి, పెరవలి చంద్రం, చుక్కపల్లి పిచ్చయ్య, ముక్కామల రామచంద్రరావు, చాగర్లమూడి వెంకటేశ్వరరావు, గొర్నేని జగన్మోహనరావు, వడ్డే కిశోర్,

సుంకర శివరామకృష్ణ, పిన్నమనేని రామకృష్ణబాబు, ఆలూరి బుచ్చయ్యచౌదరి, గుమ్మడి వెంకటేశ్వరరావు, బిల్డర్ యమ్.ఆర్.కె. చౌదరి, తిరుమల రోడ్‌వేస్ ప్రసాద్, పరిమి హనుమంతరావు, లక్కిరెడ్డి బాలిరెడ్డి, మల్లెల పద్మనాభరావు, మాదల కాశీవిశ్వేశ్వరరావు, డి. కృష్ణప్రసాద్, మండవ రత్తయ్య చలసాని రవిబాబు, ఒ.కె. భీమారావు, గద్దం సుబ్బారావు, కనకమేడల వెంకటేశ్వరరావు, సిహెచ్. శంకర్ మున్నగువారు.

సిటీబస్ ఓనర్స్ అసోసియేషన్, ఆర్.టి.సి. అండర్‌టేకింగ్ బస్ ఓనర్స్ అసోసియేషన్, విజయవాడ ఫైనాన్సియర్స్ అసోసియేషన్, విజయవాడ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మెంబర్స్ అసోసియేషన్, బిల్డర్స్ అసోసియేషన్, కోల్ డీలర్స్ అసోసియేషన్, క్రషర్ ఓనర్స్ అసోసియేషన్, మ్యాంగో మర్చంట్స్ అసోసియేషన్, ఫ్రూట్ మర్చంట్స్ అసోసియేషన్, ఫిల్మ్ చాంబర్, ఆర్.టి.సి. కాలనీ రెసిడెంట్స్, బ్యాంక్ కాలనీ రెసిడెంట్స్, రైస్ మిల్లర్ అసోసియేషన్స్.

## కృష్ణా జిల్లా గ్రామీణ ప్రాంతం

యార్లగడ్డ రామశేషగిరిరావు, దండమూడి శేషగిరి, చింతమనేని కమలాకర్ మున్నగు పెనుమత్స గ్రామస్తులు. అలూరి సాంబశివరావు, అన్నె శివరామకృష్ణ, రామకోటయ్య, తుమ్మల రామలింగయ్య, మలినేని నాగేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య మున్నగు ముదునూరు గ్రామస్తులు. ఉప్పలపాటి చిట్టియ్య, ఉప్పలపాటి శోభనాద్రీశ్వరావు మున్నగు పామర్రు గ్రామస్తులు. గొంది వెంకట్రాయుడు, రావి రాజారావు, యనమదల సుబ్బారావు, వల్లభుని కోటయ్య మున్నగు మద్దూరు గ్రామస్తులు. ముసునూరి సాంబశివరావు, పెద్దు వెంకటనారాయణ మున్నగు కాసరనేనివారి పాలెం గ్రామస్తులు. కాకర్ల సత్యనారాయణ, మన్నే భాస్కరరావు మున్నగు చోడవరం గ్రామస్తులు. యర్రా శేషగిరిరావు, బుచ్చిబాబు, అంకయ్య మున్నగు పోలవరం గ్రామస్తులు. ఎన్.టి. వెంకటేశ్వరరావు మున్నగు తాతకుంట్ల వాస్తవ్యులు.

వల్లభనేని వెంకట్రావు, మాదల వెంకటేశ్వరరావు, మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, వల్లభనేని వెంకట్రామ్, వల్లభనేని కృష్ణదాస్, అన్నే ప్రసాద్, నాదెళ్ళ రామమోహనరావు, దండమూడి సుబ్బారావు అట్లూరి కుటుంబరావు, మోటూరి వెంకటేశ్వర రావు, చిన్నారి మున్నగు గండిగుంట వాస్తవ్యులు. పాలడుగు సుబ్బారావు, పాలడుగు సాంబశివరావు, పాలడుగు రామకృష్ణ బాబు, పాలడుగు శివ రామకృష్ణ, అక్కినేని రాంమోహనరావు, మున్నగు చిన ఓగిరాల గ్రామస్తులు. బొమ్మారెడ్డి నాగేశ్వరరెడ్డి, భీమవరపు పిచ్చిరెడ్డి, మాదల వెంకటరామయ్య, ఎర్రబ్బాయి, వేమారెడ్డి, రాధాకృష్ణ రెడ్డి మున్నగు పెదఓగిరాల గ్రామస్తులు.

అరవపల్లి విష్ణు, కిలారు వెంకటరత్నం, కిలారు విశ్వేశ్వరరావు, కిలారు విష్ణు, మారుపూడి ధనకోటేశ్వరరావు, కిలారు అనీల్ మున్నగు పెనమలూరు గ్రామస్తులు. వడ్డే అన్నపూర్ణమ్మ, వెల్లంకి కుటుంబ భాస్కరరావు, యలమంచి నరసింహారావు, వెల్లంకి సురేంద్ర, వెల్లంకి సీతారామదాస్, రాజా మున్నగు కలవపాముల వాస్తవ్యులు. సూరపనేని కృష్ణారావు, రాధాకృష్ణ, పెద్దు పిచ్చేశ్వరరావు, కనకమేడ సత్యనారాయణ మున్నగు పెనమకూరు వాస్తవ్యులు.

డా. పిన్నమనేని చంద్రమోహన్, డా. పండా ద్విజేంద్రబాబు, బొప్పన శ్రీహరి, అన్నే బాబురావు, నర్ర రామకోటయ్య, వడ్డే వెంకట్రామయ్య, కోనేరు భానుప్రసాద్, జంపాన పూర్ణ, బుడే, కాలేజీ లెక్చర్ల బృందం మున్నగు ఉయ్యూరు వాస్తవ్యులు యార్లగడ్డ నాగేశ్వరారవు, సుంకర చలపతిరావు, నాదెండ్ల రంగారావు, మైనేని సాయిబాబు, యార్లగడ్డ దత్తుడు మున్నగు వీరంకిలాకు వాస్తవ్యులు.

**గన్నవరం ప్రాంతం:**

గోగినేని రంగబాబు, క్రిష్ణబాబు, అమలోద్భవి పెదబాబు, కడియాల రాఘవరావు, మూల్పూరి బాలకృష్ణారావు, జాస్తి విజయభూషణ కుమార్, వీరపనేని శ్రీరామమూర్తి, మొవ్వ హనుమంతరావు, గుండపనేని ఉమావరప్రసాద్, కాసరనేని సుబ్బారావు, అక్కినేని శ్రీకృష్ణ ప్రభృతులు

**గుడివాడ ప్రాంతం:**

పిన్నమనేని భూపతిరాయుడు, యార్లగడ్డ వెంకటేశ్వరప్రసాద్, రావి వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, టి.కె. మూర్తి, పుట్టగుంట సుబ్బరావు మున్నగువారు.



1984 పార్లమెంటు ఎన్నికల నుండి 2004 ఎన్నికల వరకు ఎన్నికలలో నాకు ఎంతో చేదోడు వాదోడుగా సహకరించిన కిలారు విద్యాసాగర్ వర్మకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకోవాల్సి ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో చాలా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు మా ఇంటికి వస్తూండే సందర్భాలలో విసుగు చెందకుండా వారికి కనీస మర్యాదలను ఏర్పాటు చేయించటంలో ఎంతగానో సహకరించిన నా సహచరి బసవరాజ్యం మరియు కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిది. నర్రా వెంకటరత్నం (టీచర్) గారు ప్రతి ఎన్నికలలోనూ నాతో ఉంటూ చాలా పేపర్ వర్క్ చేస్తూ సహకారం ఇచ్చారు. కనకమేడల వెంకట క్రిష్ణారావు, కె.వి. సురేష్, వి. గోపాలకృష్ణ ప్రసాద్ దండమూడి శేషగిరి, కానుమిల్లి రాజశేఖర్, గుళ్ళపల్లి రామకృష్ణ మరియు వి.వి.ఏ. ప్రసాద్ కూడా ఎంతో సహకారం ఇస్తూ ఉండేవారు. స్థలాభావం వలన అందరి పేర్లు ఉదహరించ లేకపోయినా ఎంతో పట్టుదలతో శారీరక, ఆర్థిక వ్యయప్రయాసలకు లోనై నా విజయమే తమ గెలుపుగా భావించి కృషి చేసిన ప్రతి ఒక్క నాయకునికి, తెలుగుదేశం కార్యకర్తలకు, మిత్ర పక్షాల వారికి, బంధువులు, శ్రేయోభిలాషులు మరియు ప్రజాస్వామ్య ప్రియులందరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యావాదలు తెలియజేస్తున్నాను.

★★★




# శాసన సభ ప్రసంగాలు

## ఆంధ్ర రైతు ఆవేదన

1. దగాపడిన ఆంధ్ర రైతు
2. బీదరికపు స్థాయిలో 40శాతం మంది
3. బడ్జెట్‌పై చర్చ
4. పరిస్థితి అధ్వాన్నమయింది
5. పంచాయతీ బిల్లుపై చర్చ
6. గవర్నరు ప్రసంగంపై చర్చ
7. ఎమర్జన్సీ అత్యాచారాలపై చర్చ
8. శాంతి భద్రతలపై చర్చ
9. 1979 మే తుఫానుమీద చర్చ
10. హరిజన విద్యార్థి వసతిగృహాల స్థితిపై చర్చ
11. సీతానగరం చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం నడిపించాలి
12. 50 శాతం మందికి వ్యవసాయమే అధారం

★★★



# ఎనిమిదవ లోక్‌సభలో ప్రసంగాలు

## "ప్రజల ఎదురు తెన్నులు - పాలకుల తీరు తెన్నులు"

ఎ. వ్యవసాయ రంగం

1. ఎందుకీ జవహర్ రోజ్ గార్ యోజన?
2. స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్‌చే పొగాకు కొనుగోలు చేయించండి
3. అవమానకరమైన దారిద్ర్యాన్ని జయించుదాం
4. వ్యవసాయ ఉత్పత్తుల పట్ల నూతన దృక్పథం కావాలి
5. పొగాకు రైతుపై పగ బూనకండి
6. జన వనరులే జాతికి శ్రీరామరక్ష
7. రైతన్నల కన్నీటి వరదలు
8. రైతన్నల కన్నీటి వరదలు - 2
9. కొండల్లో, కోనల్లో సంపద సృష్టిద్దాం
10. రైతన్నల ఆగ్రహానికి గురికావద్దు
11. వ్యవసాయ పరిశ్రమలను గ్రామీణ సహకార రంగానికి కేటాయించండి

బి) పారిశ్రామిక రంగం

12. ప్రభుత్వ పారిశ్రామిక ప్రాధాన్యతలు మార్చుకోవాలి
13. చేనేత పనివారిని రక్షించండి
14. చెంబూరు ఫ్యాక్టరీపై భోపాల్ విషవాయువు వూదకండి
15. ఆరోగ్యానికే కాదు దేశానికే అలక్ష్యం చేయకండి
16. విద్యుత్ రంగాన్ని అలక్ష్యం చేయకండి
17. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాతిపదికను మార్చాలి

సి) ఆంతరంగిక వ్యవహారాలు

18. ప్రత్యేక రక్షణదళం శాశ్వతం కాగూడదు
19. పంజాబ్ ఒప్పందం అభినందనీయం

20. దేశ సమగ్రతకు భంగం వాటిల్లనివ్వకండి
21. ఆయుధ గిడ్డంగిలో అసలేం జరిగింది?
22. శ్రీలంకలో తమిళులను రక్షించుకోవాలి
23. ఉగ్రవాదాన్ని నిర్మూలిందాం
24. మత సంస్థలను నిషేధించండి

**డి) సామాజిక సమస్యలు**

25. నిరుద్యోగ శాపమోచనం ఎప్పుడు కలుగుతుంది?
26. జనాభా పెరుగుదలను పరిమితం చేయాలి
27. రిజర్వేషన్ల పేరిట సమాజంలో వివక్షత సృష్టించవద్దు
28. వినియోగదారులను రక్షించండి

**ఇ) అవినీతి భాగోతాలు**

29. దేశ రక్షణను అవినీతికి ఆహుతి చేయవద్దు
30. కంటి తుడుపు కమీషను కాదు – కనికట్టు కమీషన్ ఇది
31. అస్థిరత్వం పేరుతో 'బోఫర్సు'పై నుండి ప్రజల దృష్టిని మళ్ళించే కుటిలయత్నం
32. వాటర్ గేట్‌ను మించిన బోఫర్సు
33. రాష్ట్రాలకు కేంద్రం బంధనాలు
34. ఏకపక్షంగా రాష్ట్ర అధికారాలు కబళిస్తారా?

**ఎఫ్)కేంద్ర రాష్ట్ర సంబంధాలు**

35. ఓడిపోతామన్న భయంతో ఎన్నికలు వాయిదా వేస్తున్నారు
36. రైల్వేలలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం

**జి) వివిధ విషయాలు**

37. లక్ష్యశుద్ధి లోపించిన 20 సూత్రాల కార్యక్రమము
38. అధ్వాన్న స్థితిలో జాతీయ రహదార్లు
39. తలదాచుకోవడానికి తలకో యిల్లు
40. ఆదాయపు పన్ను విధానాన్ని సవరించండి
41. ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించండి
42. వ్యయంపై మరింత పన్ను
43. బొగ్గుగనుల జాతీయంలోని లక్ష్యాలను నెరవేర్చండి
44. మత కల్లోలాలను నివారించండి

45. గిరిజన ప్రాంతాలను త్వరగా అభివృద్ధి చేయండి
46. 1988 డిసెంబర్ విధ్వంసకాండ బాధితుల ప్రసక్తిలేని రాష్ట్రపతి ప్రసంగం
47. ప్రాంతీయ పార్టీల నిషేధమా?
48. అమలు చేయని పంజాబ్ ఒప్పందం
49. అసంఘటిత కార్మికుల ప్రయోజనాలు పరిరక్షించండి
50. చౌకధరల దుకాణాలు
51. బచావత్ అవార్డును అమలు చేయండి

**హెచ్) వ్యవసాయ రంగం - 2**

52. ప్రత్తి రైతులను ఆదుకోండి
53. అడవుల పరిరక్షణ చట్టానికి సమగ్రమైన సవరణలు తీసుకురండి
54. పొగాకు రైతులకు సరైన ప్రాతినిధ్యం
55. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు స్థాపించండి

★★★




# పదవ లోక్‌సభలో ప్రసంగాలు

## "రైతు వాణి"

ఎ. వ్యవసాయ రంగం

1. డంకెల్ బారి నుండి మన రైతుల ప్రయోజనాలు పరిరక్షించుకొందాం
2. వ్యవసాయ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకొనిపోదాం
3. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి
4. వ్యవసాయ రంగంలో ఎందుకు విఫలమవుతున్నాము?
5. వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాలి
6. ప్రపంచవాణిజ్య సంస్థకు భావితరాలను బలిచేయవద్దు
7. రైతులపట్ల ప్రభుత్వానికి సానుభూతిలేదు
8. భూ పరిమితి చట్టాలను ప్రభుత్వం నిజాయితీతో అమలుచేయాలి
9. ఎరువులపై రాయితీలు కొనసాగించాలి
10. జాతీయ వ్యవసాయ విధానాన్ని సరిగ్గా రూపొందించండి
11. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నివ్వాలి
12. ప్రత్తి రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టావా?
13. రైతులను క్రుంగదీస్తున్న మద్దతు ధరలు
14. పొగాకు రైతులను ఆదుకోవాలి
15. వ్యవసాయానికి పెద్దపీట వేయాలి
16. మనకు సరియైన వ్యవసాయ విధానం లేదు
17. నూతన ఆర్థిక విధానములో వ్యవసాయాన్ని ఏం చేయబోతున్నాం?
18. ఎరువుల ఫ్యాక్టరీలకు 12% లాభం!
    విద్యుత్ కంపేనీలకి 16% లాభం! రైతుకు కనీస లాభం అక్కర్లేదా?
19. గ్రామీణ పేదరికాన్ని పారద్రోలటమెలా?
20. ఈ ప్రభుత్వం ఎవరికోసం? ఎందుకోసం?
21. కరువుకు శాశ్వత పరిష్కారం ఏది?

22. చెరుకు రైతుల ప్రయోజనాలను కాపాడండి

23. పులిచింతల ప్రాజెక్టు కట్టాలి

24. కరువు పరిస్థితులలో రైతును ఆదుకోవాలి

25. వరదలవల్ల వచ్చే నష్టాలను ఎలా నివారించాలి?

**బి) సామాజిక రంగం**

26. సామాజిక అసమానతలను తగ్గించాలి

27. ఖనిజ సంపదను సద్వినియోగ పరుచుకొందాం

28. చిన్నతరహా పరిశ్రమలను దెబ్బతీయవద్దు, మహాత్ముని మరిచిపోవద్దు

29. స్థానిక సంస్థలను బలోపేతం చేద్దాం

30. సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

31. పారిశుధ్య కార్మికుల అభ్యున్నతికి కృషిచేద్దాం

32. విజయవాడ విమానాశ్రయం అభివృద్ధి పరచండి

33. నిరుద్యోగులకు ఉపాధికల్పన జరగాలి

34. గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయవద్దు

35. నిలువనీడ లేనివారిని పట్టించుకోరా?

36. జాతీయ గృహవిధానానికి ఆమోదం తెలపాలి

37. పేదలపై పెనుభారం పెరుగుతోంది

38. ఒకరు లేక ఇద్దరు చాలు

39. తల్లి బిడ్డల సంరక్షణ అతి ప్రధానం

**సి) ప్రభుత్వ విధానాలు – చట్టాలు**

40. వినిమయదారుల పరిరక్షణకు సరైన చర్యలు తీసుకోవాలి

41. వినియోగదారుల చట్టాల విషయంలో ప్రజల్ని చైతన్య పరచాలి

42. ఎగుమతి – దిగుమతి విధానం సవరించాలి

43. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ ఆర్డినెన్సు

45. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించవద్దు.

46. ఎన్నికల సంస్కరణల అవశ్యకత

47. పేదలకు అందుబాటులో మందుల ధరలు వుండాలి

48. వ్యన్య ప్రాణుల సంరక్షణ చట్టంలో మార్పులు చేయాలి

49. పాస్‌పోర్టు జారీలో జాప్యం కూడదు

50. రైల్వేల పనితీరు నిరుత్సాహం కలిగిస్తోంది

51. విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా తీర్చి దిద్దుకోవాలి

52. ఎన్.జి. రంగా, ఎన్.టి. రామారావు, మొరార్జీ దేశాయి గార్లకు నివాళలు

**డి) శాంతి భద్రతలు**

53. బలహీన వర్గాలపై దురాగతాలను అరికట్టాలి

54. మా నమ్మకాన్ని వమ్ము చేయవద్దు

55. జమ్మూ కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు ఏర్పడాలి

56. నిరంకుశ టాడా చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాను

57. తీవ్రవాదుల ఆగడాలు అరికట్టాలి

58. చట్టానికి ఎవరూ అతీతులుకాదు

59. ప్రముఖులకు రక్షణ కల్పించాలి

**ఇ) మతసామరస్యం**

60. ఉమ్మడి పౌరస్మృతి ఇప్పుడే సాధ్యం కాదు

61. బాబ్రీ మసీదు వివాదాన్ని పరిష్కరిద్దాం

62. మత సామరస్యం ప్రమాదంలో పడింది

63. మతాల మధ్య చిచ్చుపెట్ట వద్దు

**ఎఫ్) కుంభకోణాలు**

64. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేవారిని ఏం చేస్తారు?

65. న్యాయ మూర్తులే అక్రమాలకు పాల్పడితే ఎంచేయాలి?

66. బోఫోర్సు దర్యాప్తును ప్రక్క దోవ పట్టించవద్దు

67. నల్లధనాన్ని అరికట్టే ఉద్దేశం ప్రభుత్వానికి వుందా?

68. కుంభకోణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి

69. బ్యాంకింగ్ రంగం అవినీతికి ఆలవాలమయ్యింది

70. అవినీతి పరులకు ప్రభుత్వమే పెద్ద రక్షణ కవచం

71. బ్యాంకులలో జరిగే కుంభకోణాలను నివారించాలి

72. కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకు తింటున్నారు

★ ★ ★



# మలి పలుకులు

మైలవరం నియోజకవర్గంలో అసంఖ్యాకంగా అభివృద్ధి కార్యక్రమాలను, ప్రత్యేకంగా తారకరామా ఎత్తిపోతల పథకం ప్రారంభం, ఇబ్రహీంపట్నం మెగా మంచినీటి ప్రాజెక్ట్ అమలు, ట్రక్ టెర్మినల్, కంభంపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల, 440/132 కె.వి.సబ్ స్టేషన్, రంగాపురంలో వెలుగు పాఠశాల, పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో సహా పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలను అమలు చేయించినప్పటికీ 2004 ఎన్నికలలో సంభవించిన ఓటమి మొట్టమొదటిసారి నాకు ఆవేదన కలిగించినది. చంద్రబాబు నాయుడు గారు శాసన సభ అభ్యర్థుల 5వ జాబితాలో నా పేరు ప్రకటించటం మరింత ఎక్కువగా నన్ను బాధించింది. అదే విషయాన్ని ఆయనకి చెప్పి వ్యవసాయ మంత్రిగా కొంత కాలం రైతాంగానికి సేవలు అందించే అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసి క్రియాశీలక రాజకీయాల నుండి నిష్క్రమించాను.

అప్పటి నుండి న్యూ ఢిల్లీలో, హైదరాబాద్‌లో, విజయవాడలో లేక రాష్ట్రంలో ఇతర ప్రదేశాలలో రైతాంగ సమస్యలపైన ఏర్పాటు చేయబడిన సమావేశాలలో పాల్గొంటూ వచ్చాను. “2004 సీడ్ అమెండ్‌మెంట్ బిల్లు”ను పార్లమెంట్‌లో ఆమోదింప చేయాలని కేంద్ర మంత్రి శరద్ పవార్ వద్దకు 2 పర్యాయములు అఖిల పక్ష బృందంతో కలిసి వెళ్ళాను. హైదరాబాద్‌లో బి.టి.వంగ విత్తనాలను వాణిజ్య పరంగా విడుదల చేయరాదని రైతు స్వరాజ్య వేదిక నిర్వహించిన భారీ సమావేశంలో పాల్గొన్నాను. డా. జి.వి.రామాంజనేయులు, కిరణ కుమార్ విస్సా, కురుగంటి కవిత, రవి మున్నగువారు చాలా నిర్మాణాత్మకంగా ఈ సంస్థను నిర్వహిస్తూ తెలంగాణ ప్రాంతంలో రైతాంగానికి అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. న్యూ ఢిల్లీలో రెండు పర్యాయములు పెద్దిరెడ్డి చెంగల్‌రెడ్డి నిర్వహించిన అఖిల భారత రైతు సమావేశాలలో పాల్గొన్నాను.

అమరావతి రాజధాని పేరుతో చాలా అధిక పరిమాణములో భూములను తీసుకొనవలసిన అవసరం లేదని, ప్రత్యేకంగా సంవత్సరం పొడవునా 3 పంటలు పండే జరీబు భూములను కాంక్రీట్ జంగిల్‌గా మార్చటం తగదని, ప్రత్యేకంగా కృష్ణానది

కరకట్టను ఆనుకొని ఉన్న వేల ఎకరాల భూములను సింగపూర్ సంస్థలకు కట్టబెట్టడం సరికాదని ప్రభుత్వానికి తెలియపరచడమే కాకుండా "అమరావతి స్విస్ ఛాలెంజ్", "అమరావతి ప్రజా రాజధాని అయ్యేదెలా?" అనే పుస్తకాలను ప్రచురించాను. విజయవాడలోని "స్వరాజ్య మైదానం"ను చైనా కంపెనీకి కట్టబెట్టబోవడం తగదని ఎ.పి. హైకోర్టులో 'పిల్' దాఖలు చేశాను.

రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో 2 దశాబ్దాల తర్వాత గానీ అవసరం కాబోనటువంటి ప్రాజెక్ట్‌లు/పథకాల కొరకు ఇప్పుడే రైతుల నుండి వేలకు వేల ఎకరాలు గుంజుకోవటం సరికాదని ప్రభుత్వానికి లేఖలు రాసాను. పత్రికలకు వ్యాసాలు పంపడంతో పాటు పలు పర్యాయాలు బాధిత రైతులతో, వివిధ రైతు సంఘాల నాయకులతో కలిసి సమావేశాలలో పాల్గొన్నాను. మచిలీపట్నం పోర్టు కొరకు భూసేకరణ, అనంతపురం–అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే, అమరావతి అవుటర్, ఇన్నర్ రింగ్ రోడ్లు మున్నగు పథకాల పేరుతో జరగుతున్న భూ దోపిడీల పైన వేలాది కరపత్రాలు ప్రచురించి పంపిణీ చేయించాను. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్న దశలో ఇప్పటికే దీర్ఘకాలం నుండి నిర్మాణంలో వున్న ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి, వాటి ఫలితాలను రైతులకు అందించకుండానే ఇప్పట్లో అవసరం లేని గోదావరి–పెన్నా అనుసంధానం, కృష్ణా నదిపైన పలు బ్యారేజీలు, ఐకానిక్ బ్రిడ్జీలు మున్నగు పథకాలపైన వందలు, వేలాది కోట్ల రూపాయల ఖర్చు చేయటం తగదని పత్రికల ద్వారా తెలియపర్చాను.



ఎమ్.ఎస్. స్వామి నాథన్ కమీషన్ సిఫార్సు చేసిన విధంగా "రైతులకయ్యే పంటల సమగ్ర సాగు వ్యయానికి 50 శాతం కలిపి అదనంగా నిర్ణయించడం రైతులకు హక్కుగా" కలుగ చేసే బిల్లును మరియు పలు కారణాల వలన "పంట రుణాలను తీర్చలేక పోతూ ఉన్న రైతాంగానికి ఒక్క పర్యాయం రుణవిముక్తి కల్పించాలన్న" బిల్లుల సాధనకై దేశవ్యాప్తంగా 170 రైతు సంఘాల వారు చేపట్టిన "కిసాన్ ముక్తి యాత్ర" ఆధ్వర్యములో ఢిల్లిలో "కిసాన్ సంసద్" సదస్సును జయప్రదం చేయడం కోసం మన రాష్ట్ర రైతాంగాన్ని సమీకరించడానికి విజయవాడ సిద్దార్థ ఆడిటోరియంలో భారీ ఎత్తున రాష్ట్రంలో అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ సభను నిర్వహించాము. జస్టిస్ గోపాల గౌడ్, యోగేంద్ర యాదవ్‌లతో సహా పలువురు రైతు సంఘాల నాయకుల ఉత్తేజ పూరిత ప్రసంగాలతో సభ విజయవంతమయింది. ఢిల్లీలో పార్లమెంట్ స్ట్రీట్‌లో దాదాపు లక్ష మంది రైతులతో నిర్వహించబడిన "కిసాన్ సంసద్"లో ప్రసంగించే అవకాశం లభించింది.



21–22 జూన్ 2018న పూణేలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆధ్వర్యంలో జరిగిన 'వ్యవసాయ రంగంపైన జాతీయ సదస్సు'లో పాల్గొని వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలను సూచించాను.



ప్రముఖ చలనచిత్ర దర్శక నిర్మాత, నటుడు ఆర్.నారాయణమూర్తి గారి "అన్నదాత సుఖీభవ" చిత్రానికి ఆంక్షలు విధించడం తగదని సోదర రైతు సంఘ నాయకులతో కలసి విజ్ఞప్తి చేయగా సెన్సార్ బోర్డు తన అభ్యంతరాలను ఉపసంహరించకోవడం ముదావహం. దేశవ్యాప్తంగా నిత్యం పంటల సాగు ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న కష్ట, నష్టాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించి స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలుచేయవలసిన ఆవశ్యకతను సూచిస్తూ, ఎన్ని కష్టాలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలకు ఒడిగట్టవద్దని చక్కని సందేశాన్ని ఇస్తూ ఆర్.నారాయణ మూర్తి గారు ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా చిత్రీకరించారు.

ఇటీవల వేలాది మంది మహారాష్ట్ర రైతులు వారి భూసమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించి నాసిక్ నుండి ముంబాయికి సుదీర్ఘ పాదయాత్ర జరిపారు. అదేవిధంగా ఢిల్లీలో వేలాదిమంది ఉత్తరాది రైతులు ఎంతో పట్టుదలతో, సాహసోపేతంగా పోలీసుల లాఠీలను వాటర్ క్యానన్‌ల ధాటిని ఎదుర్కొని కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిన విషయం తెలిసినదే. అయితే దురదృష్టవశాత్తు అటువంటి స్ఫూర్తి, ఐక్యత, పట్టుదల మన తెలుగు రైతులలో లోపించడం చాలా బాధాకరం. ఇందువలననే మన ప్రభుత్వాలు 2013 భూసేకరణ చట్టంలో కీలక అంశాలకు మినహాయింపును ఇచ్చి రైతులకు, పేదలకు ద్రోహం చేయటానికి పూనుకున్నాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత, ప్రజల కొరకు పని చేసేదిగా ప్రజల యొక్క ప్రభుత్వం ఉండాలి కానీ వర్తమాన పరిస్థితులలో కేంద్ర స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ రైతులు, శ్రామికులు, సామాన్య ప్రజల ప్రయోజనాల కన్నా విదేశీ, స్వదేశీ పెట్టుబడి దారులు, పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలకే పెద్దపీట వేయబడుతూఉంది. అభివృది ముసుగులో అంతులేని అవినీతి కొనసాగుతూ ఉంది.నూతన సాంకేతిక సమాచార వ్యవస్థల ద్వారా ఆసక్తి ఉన్నవారు చాలా లోతుగా, వివరంగా మంచీ చెడులను పరిశీలించగల అవకాశాలున్నా, ప్రపంచీకరణ పుణ్యమా అని తానూ తన కుటుంబ ప్రయోజనాలే తప్ప తోటివారి గురించి గానీ, సమాజం గురించి గానీ ఆలోచన చేయని పరిస్థితులు కన్పిస్తున్నాయి. మూగ ప్రజలు – చెవిటి ప్రభుత్వం వలన ప్రజాస్వామ్యం విజయవంతం కాదనేది స్పష్టం. ప్రజలు, ముఖ్యంగా మేధావులు, విజ్ఞాన వంతులు, పాలకులు చేస్తూన్న పొరపాట్లను ప్రశ్నించలేక పోతే భారత రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన సంక్షేమం, ప్రగతి ఫలాలు కేవలం కొద్ది వేల మంది ధనవంతులు కుబేరులవడానికి మాత్రమే దోహదపడుతుంది తప్ప సామాన్యుల బ్రతుకు, రైతుల పరిస్థితి "గొర్రె తోక బెత్తెడు" చందంగానే ఉండబోతున్నదని నా ఆవేదన.

ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకుడికి ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా వుండాలనేది నా ఆలోచన. నేను 8వ లోక్‌సభలో టి.డి.పి. పార్టీ ఛీఫ్‌విప్‌గా వుండగా సి.మాధవరెడ్డి పార్లమెంటరీ పార్టీ నాయకుడు. టి.డి.పి. పార్లమెంటరీ

ఆఫీసులో అనేక పర్యాయములు టైపిస్టుతో ప్రజా విజ్ఞప్తులపైన నా కవరింగ్ లెటర్‌లను టైపు చేయించుతూ వుండగా "శోభనాద్రీశ్వరరావుగారూ మీరు ఎప్పుడూ ఏం టైపు చేయిస్తూ వుంటారు?" అని అడిగితే ప్రజలిచ్చిన వివిధ సమస్యలపై సంబంధిత అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వుంటానని సమాధానం చెప్పాను. వారప్పుడు అది ఎమ్.పి.లమైన మనకెందుకీ శ్రమ. అక్కడ ఎమ్.ఎల్.ఎ.లు స్థానిక సంస్థల నాయకులు చేస్తారు కదా అన్నారు. నేను నియోజక వర్గంలో తిరుగుతున్నప్పుడు ప్రజలు వారి సమస్యలను నేను పరిష్కరించటానికి ప్రయత్నిస్తానని, నమ్మకంతో విన్నవించుకున్నప్పుడు ప్రజా ప్రతినిధిగా నేను ప్రతిస్పందించడం నా బాధ్యత అని వారితో చెప్పాను. అలా స్పందించి వారి పనులు చేయబట్టే వారి హృదయాలలో స్థానం సంపాదించాననే సంతృప్తి నాకు మిగిలింది.

ఒక వైపు ప్రజా ప్రతినిధిగా, ప్రజా సేవకునిగా కొనసాగుతూనే మరోవైపు రచనా వ్యాపకంలో వుండుటవల్ల నా కుటుంబంపట్ల నేను నిర్వర్తించవలసిన బాధ్యతలను కొంత విస్మరించినప్పటికీ, నా వల్ల మా కుటుంబం ఆర్థికంగా కొంత నష్టపోతూ వున్నప్పటికీ, ఏనాడూ నన్ను నిరుత్సాహపరచకుండా అన్ని విధాల నన్ను ప్రోత్సహిస్తూ రేయింబవళ్లూ నాకు సహాయ సహకారాలను అందిస్తూనే వున్న నా సతీమణి శ్రీమతి బసవరాజ్యం, నా కుమార్తె శ్రీమతి వెంకటలక్ష్మీ అన్నపూర్ణ, నా కుమారుడు చిరంజీవి వెంకట అంకినీడు ప్రసాద్ మరియు ఇతర కుటుంబ సభ్యులందరి పాత్రను నేను ఎన్నటికీ మరువలేను.


ఐదు దశాబ్దాల నా సుదీర్ఘ ప్రజా జీవనంలో నా అనుభవాలను వివిధ హోదాలలో నేను సమాజానికి అందించిన వివిధ సేవలను, అందుకు నాకు సహకరించి, ప్రోత్సహించిన అధికారులను, అనధికారులను, ఎల్లకాలం నాకు తమ అమూల్య సహకారాన్ని అందించిన అభిమానులను గుర్తుంచుకొని నేను వ్రాసిన ఈ చిరు పుస్తకం నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.


అయితే ఈ చిన్న పుస్తకంలో వివరించినట్లు నా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో పలు విధాల సహకరించిన బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు పాలన చేసిన ప్రభుత్వాలలోని ముఖ్య మంత్రుల స్థాయి నుండి వివిధ స్థాయిలలో తమ ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో నేను చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృది కార్యక్రమాల అమలుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.


అందరూ నానుండి ఆశించిన సేవలను అందించడానికి నా శాయశక్తులా కృషి చేసాను. వారితో గడిపిన క్షణాలు, సంఘటనలు, అమలుచేయించిన పనులు మొదలైనవన్నీ నా మస్తిష్కంలో చెరగని జ్ఞాపకాలుగా మిగిలివున్నాయని, నాకు అంతు లేని తృప్తిని కల్గించాయని వినయపూర్వకముగా తెలియచేసుకొంటున్నాను.


★★★


# ప్రచురించిన పుస్తకములు




































































www.vaddesobhanadri.com వెబ్‌సైట్‌లో ఈ పుస్తకములు చూడవచ్చును

# కృతజ్ఞతాంజలి



